



# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 05-11-2025 పేజీలు: 20


## పెద్దిపాలెంలో

➪ పేదల బియ్యన్ని బుక్కేస్తున్న మాఫీయాలు..! ➪ టన్నుల కొలది పిడిఎస్ రైస్ అక్రమ రవాణ! ➪ చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు ➪ పక్క దారి పడుతున్న రేషన్ బియ్యం ➪ విశాఖ లో నడిబొడ్డున పెరిగిన పిడిఎస్ రైస్ మాఫియా ఆగడాలు ➪ డీలర్ల నుంచి టన్నుల కొద్ది బియ్యం మాయం ➪ పేదల కడుపు కొడుతున్న వైనం ➪ అధికారులకు నెలవారి షరా మామూళ్లు ➪ అదే తరహాలో పోలీసులు కు వాటాలు..!! ➪ ఫిర్యాదులు వచ్చిన తూతూ మంత్రంగా చర్యలు ➪ శివారు ప్రాంతాల రైస్ మిల్లర్ లోనే మాఫీయా గ్యాంగ్ల తిష్ట

# పీడీఎస్ రైస్ మాఫియా..!!




2వ పేజీలో

## అనందపురంలో మహా ఘోరం..!!

● ఒక లక్ష 89 వేల కేజీల గోవుల మాంసం గుర్తింపు..! ● కోల్డ్ స్టోరేజ్ లో భారీగా గోమాంసం నిల్వలు ● ప్యాకెట్ల రూపంలో భద్రపరిచిన మాంసం ● రెండున్నర నెలల కిందటే విజిలెన్స్ పక్క సమాచారం తో దాడులు ● హైదరాబాదు ల్యాబ్ కు మాంసం పాకెట్ల తరలింపు




2 లో

● ఆవు,ఎద్దు, గేదే మాంసంగా నిర్ధారణ!
● నేడు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు
● స్టోరేజ్ నిర్వాహకులపై చట్టపర చర్యలకు సిద్ధమవుతున్న అధికారులు

## నగరంలో భూప్రకంపనలు..!

● భయాందోళనతో ప్రజలు పరుగులు
● జి.మాడుగుల సమీప 10 కి.మీ లోతులో భూకంప కేంద్రం గా గుర్తింపు..



6 లో

## కనకమహాలక్ష్మి అమ్మవారి

### మార్గశిర ఉత్సవ ఏర్పాట్లు



● ఉత్సవ పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్
● ఉత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష

2 లో

## శ్రీకాకుళం నుండి చర్లపల్లికి

## కొత్త రైలు ఏర్పాటు చెయ్యాలి




- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

6వ పేజీలో

# పెద్దిపాలెం లో పిడిఎస్ రైస్ మాఫియా..!!




(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

విశాఖలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ప్రభుత్వం మారినా అక్రమార్జనకు అలవాటుపడిన అధికారుల తీరు మారలేదు. దీంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. రెవెన్యూ, పౌరసర ఫరాల శాఖ కనుసన్నల్లోనే చౌక బియ్యం పక్క దారి పడుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.రేషన్ బియ్యంతో దొరికిన అక్రమ వ్యాపారులపై విజిలెన్స్, పౌర సరఫరాల అధికారులు ఎన్ని కేసులు పెడుతున్నా బెదరడంలేదు. జిల్లా వ్యాప్తంగా బియ్యం అక్రమ రవాణా సాగుతున్నా అధికారులు అన్నీ తెలిసి కళ్లు మూసుకుని కూర్చుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత

కొత్త నిర్ణయం తీసుకున్నారు.ప్రజలు ఇక పై రేషన్ డిపోలలోనే బియ్యం తీసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ ఏడాది జూన్ ఒకటవో తేదీ నుంచి ఇది అమల్లోకి వచ్చింది ఆ తరువాత నుండి షరా మామూలేగానే అక్రమ వ్యాపారం సాగుతోంది.పరిధిలో ఉన్న అన్ని శాఖల కు వాటాలు వెళ్లడం తో పిడిఎస్ మాఫియా పై నిఘా పెట్టకుండా మౌనం గా ఉండిపోతున్నారనే విమర్శలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి.

**పేదోడి బియ్యం మాఫియాకు దత్తం..!**

ప్రభుత్వం రేషన్ బియ్యం కిలో రూ.43.40కు కొనుగోలు చేసి రేషన్ కార్డుదారులకు ఉచితంగా అందిస్తోంది.ఆ బియ్యాన్ని కిలో రూ.15 నుంచి రూ.16ల వరకు అక్రమ వ్యాపారులకు విక్రయిస్తున్నారు. కొందరైతే వినియోగదారుల వద్ద నుంచి బియ్యా న్ని కొనుగోలు చేస్తున్నారు. అనంతరం బియ్యాన్ని ద్విచక్ర వాహనాల్లో రహస్య ప్రాంతాలకు తరలి స్తారు.రాత్రి వేళల్లో దాచిన గొడౌన్‌ల నుంచి బియ్యాన్ని భారీ వాహనాలపై నల్లబజారు,రైస్ మిల్లులకు తరలించేస్తున్నారు. విశాఖలోని పలు గ్రామాల్లో సుమారు 40 శాతం రేషన్ బియ్యం మాఫియా చేతుల్లోకి చేరి పోతుంది. చాలా గ్రామాల్లో అడ్డూ అదుపూ లేకుండా రేషన్ బియ్యం పక్కదారి పడు తుంది.

రైస్ మిల్లర్లకు అక్రమ వ్యాపారులు కిలో రూ.30 నుంచి రూ.32ల పైనే విక్రయిస్తున్నట్టు సమాచారం.మిల్లర్లు ఈ బియ్యాన్ని మరోసారి మరపట్టించి,పాలిష్ చేసి వాటినే బ్రాండెడ్ బియ్యంగా బహిరంగ మార్కెట్లో కిలో రూ.40 నుంచి రూ.50ల వరకు విక్రయించుకుంటున్నారు.పెద్దిపాలెం లో ఈ దందా పబ్లిక్ గా తెర తీయడం తో ఇప్పుడు ఆరోపణలు వచ్చిపడుతున్నాయి.

**అర్ధరాత్రి అక్రమ వ్యాపారం..**

పలువురు రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ కోట్ల రూపాయలు ఆర్జించారనే పుకార్లు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని,తద్వారా వారి నుంచి చౌకబియ్యం కొనుగోలు చేసి తాము ఏర్పాటు చేసుకున్న రహస్య గొడౌన్లకు తరలిస్తున్నారు. కొనుగోలు తతంగం పూర్తయ్యాక వ్యాపారులతో రహస్య సంబంధాలు కొనసాగించే అధికారులకు సమాచారం చేరవేస్తారు. అప్పుడు వారు చెప్పిన రోజున, చెప్పిన సమయంలో టాటా ఏస్‌లు, ఆటోలు, లారీలు, మినీవాహనాలపై ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే విధానంలో సాగుతోంది. పలు దుకాణాల వద్ద రేషన్ బియ్యం క్రయవిక్రయాలు బహిరంగంగానే సాగుతున్నాయి.

జూన్ ఒకటి నుంచి ఈ అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుంది. రేషన్ బియ్యం అక్రమ రవాణా గురించి ప్రభుత్వ అధికారులు, ఇతర శాఖ అధికారులకు తెలిసినా ఏ మాత్రం చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. బియ్యం మాఫియా నుంచి దండిగా మామూళ్ళు అందడం వల్లే వారు చూసీ చూడ నట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేక పోలేదు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధి కారుల వరకు ముడుపులు చేరడంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**లాభసాటి వ్యాపారం..!**

రేషన్ బియ్యం రీసైక్లింగ్ పలువురు అక్రమార్కులకు లాభసాటి వ్యాపారంగా మారింది. దీంతో పలువు రు మిల్లర్లు తమ అక్రమ దందా బాగోతం బయటపడకుండా చాలా తెలివిగా వ్యవహరిస్తున్నారు. రేషన్ దుకాణాల నుంచి దొడ్డిదారిన వచ్చిన బియ్యాన్ని ఆగమేఘాలపై ప్రభుత్వ సంచుల్లోకి (ఎఫ్‌సీఐ సంచుల్లోకి) మార్చేయడంతో పాటు రికార్డులను తారుమారు చేస్తున్నారు. లబ్ధిదారుల నుంచి సేకరించిన బియ్యాన్ని తిరిగి సీఎంఆర్ కింద ప్రభుత్వానికే అమ్ముతూ కోట్లు సంపాదిస్తున్నారు. ఒకప్పుడు జిల్లాలో 30శాతం జరిగిన రీసైక్లింగ్ దందా నేడు రెట్టింపులోకి చేరడమే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నది. అయితే బియ్యం అక్రమ తరలింపును అడ్డుకోవాల్సిన రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, పోలీసుశాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే అక్రమార్కులకు కలిసివస్తోంది.

**రేషన్ దుకాణాలు నుండే పిడిఎఫ్ మాయ..!!**

జిల్లాలో ప్రధానంగా దందా రెండు రకాలుగా జరుగుతున్నది. ఒకటి లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని ఇంటింటికీ తిరిగి కొంతమంది సేకరిస్తుండగా, రెండోది రేషన్ దుకాణాల నుంచే పక్కదారి పట్టించడం. ఇందులో రేషన్ డీలర్లు లబ్ధిదారుల వేలిముద్రలు తీసుకొని, వారికి బియ్యం బదులు డబ్బులు ఇస్తూ, బియ్యాన్ని అక్రమార్కులకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల అధికారులు పలు రేషన్ దుకాణాల్లో జరిపిన తనిఖీల్లో కేటాయించిన బియ్యం నిల్వలు, పంపిణీకి మధ్య భారీ వ్యత్యాసాలు ఉండడమే నిదర్శనంగా నిలుస్తున్నది. ఈ క్రమంలో డీలర్లకు నోటీసులు కూడా జారీ చేశారు.అయినప్పటికీ రేషన్ డీలర్ల తీరు మారడం లేదు. పెద్ద ఎత్తున బియ్యం నల్ల బజారుకు తరలించడంలో వీరి ప్రమేయం ఎక్కువగా ఉంది. సంబంధిత అధికారులకు తెలిసిన చూసి చూడనట్లు ఉంటున్నారు.అధికారులకు కూడా డీలర్ల నుంచి పెద్ద ఎత్తున ముడుపులు చేరడంతో అధికారులు తమ కళ్ళముందే అక్రమాలు జరుగుతున్న ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.

**గుట్టు చప్పుడుగా ఇతర రాష్ట్రాలకు..**

గుట్టుచప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాలకు రేషన్ బియ్యం తరలుతున్నది. ఈ దందా అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. లబ్ధిదారుల నుంచి తక్కువ రేట్‌కే రావడం, మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా నడుస్తున్నది.ఇతర రాష్ట్రాలకు రైస్ గుట్టుచప్పుడు కాకుండా తరలింపు రెచ్చిపోతున్న అక్రమార్కులురోడ్డు, రైల్వే మార్గాల ద్వారా ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారు పలు రైస్‌మిల్లుల్లోనూ రీసైక్లింగ్ వ్యాపారం డీలర్ల సహకారంతో నేరుగా రేషన్ షాప్‌ల నుంచే డంపింగ్ దాడులు చేస్తున్నా కట్టడి చేయలేకపోతున్న యంత్రాంగం శాఖల మధ్య సమన్వయలోపమే కారణంగా కనిపిస్తుంది.

**జనసేన మంత్రి ఆదేశాలు బేఖాతర్..!**

ప్రభుత్వ బియ్యాన్ని మిల్లు ద్వారా సన్న బియ్యం కింద తయారు చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు.శివారు ప్రాంతాల్లో ఉన్న మిలల్లో ఈ దందా విచ్చలవిడిగా జరుగుతుంది.ప్రవేట్ వాహనాలు నుండి తరలిపోతున్న ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తూ కూర్చుంటుంది.చిన్న చిన్న దుకాణాల పై దాడులు చేసి చేతులు దులుపేసుకుంటున్నారు.నెలవారీ మామూలు ఉండడంతో రైస్ మిల్లర్ వైపు కనీసం అధికారులు తొంగి చూడడం లేదు.ప్రస్తుతం విశాఖలో భారీగా ఈ రైస్ మాఫీయా దందా పెరిగింది.చాలామంది పేదల పేర్ల మీద వీరే మాఫీ చేసి ఆ బియ్యం బుక్కేస్తున్నారు.ఎదో వంక తో చదువు రాని పేదవారికి మాయ చేసి వాళ్ళతో బయోమెట్రిక్ వేయించి వాళ్ళ కడుపులు కొడుతున్నారు.వందల టన్నుల కొలది పిడిఎస్ రైస్ మాయ మవుతున్న అధికారులు చర్యలు తీసుకోకుండా నిద్ర పోతున్నారు.జిల్లా కలెక్టర్ ఒక్కసారైనా రేషన్ దుకాణాలపై దాడులు చేయలేదనే విమర్శలు ఉన్నాయి. కనీసం ఆకస్మిక తనిఖీలు చేపట్టిన దాఖలాలు లేవని పలువురు అంటున్నారు.

# అనందపురం లో మహా ఘోరం..!!

**అనందపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ఎటువంటి అనుమతులు లేకుండా గోమాంసాన్ని అక్రమంగా తరలించి కోల్డ్ స్టోరేజీలో నిల్వ చేసిన నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.విశాఖ జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా పెట్టారు.పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు.తమ దృష్టిలోకి వస్తే ఎవరిని వదిలిపెట్టడం లేదు. ఈ కార్యకలాపాలతో సంబంధం ఉన్న అంతటివారినైనా శిక్షించేందుకు సిద్ధమవుతున్నారు.కేసులు నమోదు చేసి అరెస్టు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.ఆనందపురం పరిధిలోని శొంట్యం లో గల కోల్డ్ స్టోరేజీలో ప్యాకెట్ల రూపంలో గో మాంసాన్ని అక్రమంగా నిల్వ చేశారు. వెటర్నరీ డాక్టర్ అనుపల్లి అప్పారావు ఫిర్యాదు మేరకు అక్టోబర్ 3న శ్రీ మిత్ర మెరైన్ ఏజెన్సీ కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులపై వెటర్నరీ డాక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్, అనందపురం పోలీసులు రంగంలోకి దిగి కోల్డ్ స్టోరేజ్ లో తనిఖీలు చేపట్టారు.అక్కడ సుమారు 189 టన్నుల మాంసం ప్యాకెట్లను గుర్తించారు. ఆ స్టోరేజ్ ను అధికారులు సీజ్ చేశారు.ఈ స్టోరేజ్లో ఏ మాంసం నిలవ ఉంచారు అనే విషయం తెలుసుకునేందుకు ఆ ప్యాకెట్లను హైదరాబాద్ ల్యాబ్ తరలించారు.అయితే నెల రోజుల తర్వాత ల్యాబ్ రిపోర్ట్ రావడంతో. కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచిన మాంసం ఆవులు, ఎద్దులు, ఒక గేదె మాంసం ఉన్నట్లు రిపోర్టులో ఎట్టకేలకు నిర్ధారణయింది.దీంతో పోలీసులు రంగంలోకి దిగి పూర్తిస్థాయిలో కేసులు నమోదు చేసి స్టోరేజ్ నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సన్నద్ధమవుతున్నారు.

**ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు ?**

ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకే ఇంత భారీగా గోమాంసాన్ని నిల్వ చేసినట్లు తెలుస్తుంది.విజిలెన్స్ విచారణలో వేమవరం నుండి ఈ మాంసం హైదరాబాద్కు తరలించడం జరిగింది.అక్కడి నుంచి ఆ మాంసాన్ని విశాఖకు తరలించారు.రెండున్నర నెలల క్రితమే ఈ మాంసం స్టోరేజ్లో నిలవ చేయడం జరిగింది.ఇక్కడ నుంచి గోమాంసాన్ని ఇతర దేశాలకు పంపించేందుకు నిర్వాహకులు కుట్రపన్నారు.హైదరాబాద్ లాబ్ రిపోర్టు తర్వాత పూర్తిస్థాయిలో రంగంలో దిగిన అధికారులు లోతుగా విచారణ చేపడుతున్నారు.ఇక్కడ నుంచి ఇదివరకు ఏ ఏ దేశాలకు మాంసాన్ని ఎగుమతి చేశారా అన్నదానిపై లోతుగా విచారణ చేస్తున్నారు.

**నేరాన్ని అంగీకరించిన మేనేజర్ గఫూర్ ?**

విచారణలో స్టోరేజ్ ఇన్చార్జిగా ఉన్న గఫూర్ తన నేరాన్ని అంగీకరించాడు.తెలంగాణలోని మిస్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి సేకరించిన సుమారు 189 మెట్రిక్ టన్నుల మాంసాన్ని ఎగుమతి కోసం ఇక్కడ కోల్డ్ స్టోరేజ్లో నిల్వ చేసినట్లు అంగీకరించాడు.అక్కడినుంచి ఇంకా పూర్తిస్థాయిలో అధికారులు వివరాలు రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఎటువంటి అనుమతి లేకుండా..!**

గోవధ అలాగే గో మాంసం ఎగుమతిని నిషేధించే చట్టాలను ఉల్లంఘించి నిర్వహకులు వ్యవహరించిన తీరుపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని గట్టిగా చెప్పారు.గో మాంసం నిల్వ, ఉద్దేశించిన ఎగుమతి చట్ట విరుద్ధమని విచారణలో తేలిందన్నారు.ఈ కార్యకలాపాన్ని చట్టబద్ధం చేయడానికి సంబంధిత అధికారుల నుండి చెల్లుబాటు అయ్యే అధికార ధ్రువీకరణ పత్రాలు సమర్పించలేదని తెలియజేశారు.ఈ వ్యవహారం వెనకాల ఇంకా ఎంతమంది ఉన్నారు. అనే దానిపై లోతుగా విచారణ చేస్తున్నారు.

# కనకమహాలక్ష్మి అమ్మవారి

## మార్గశిర ఉత్సవ ఏర్పాట్లు




**విశాఖపట్నం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 21 నుంచి నెల రోజులపాటు జరగనున్న మార్గశిర మాస ఉత్సవ ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ప్రతి ఏడాది కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినాన ఉత్సవ రాట వేసినప్పటినుంచి ఉత్సవ పనులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగా ఇప్పటికే దేవస్థానంలో ఉత్సవ రాట వేసి నేపథ్యంలో ఆలయ అధికారులు ఉత్సవ పనులను వేగవంతం చేశారు. ఉత్సవ పనుల కు టెండర్లు పిలిచి ఖరారు చేయడం, ఆహ్వాన పత్రికలు పోస్టర్లు ముద్రణ వంటి అంశాల్లో అధికారులు బిజీగా మారారు. మరోవైపు ఉత్సవాలు వైభవంగా నిర్వహించడానికి వివిధ శాఖల సహాయ సహకారాలు తీసుకోవడం జరుగుతుంది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ మంగళవారం నిర్వహించారు. సమన్వయంతో పనిచేసే ఉత్సవాలను విజయవంతం చేయాలని వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే భక్తులు తాకిడికి అనుగుణంగా చేస్తున్న ఏర్పాటులు, భక్తులకు సౌకర్యాలు పై ఆలయ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఉత్సవ పోస్టర్ ను ఆయన విడుదల చేశారు.

## భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**విశాఖ సిటీ, నవంబర్ 04, మేజర్‌న్యూస్:** ఈ నెల 14, 15 తేదీల్లో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. జేసీ కె. మయూర్ అశోక్ తో కలిసి వేదిక వద్దకు వెళ్లి అక్కడ పరిస్థితులను సమీక్షించారు. ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏర్పాట్లను ఆడిగి తెలుసుకున్నారు. వేదిక కు సంబంధించి మార్పుచేర్పులు పై అయన సూచనలు చేశారు. గ్రౌండ్ లెవెలింగ్, జంగిల్ క్లియరెన్స్, మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు, పార్కింగ్ వసతి, ప్రవేశ ద్వారాలు, సుందరీకరణ, డ్రెయిన్ల నిర్వహణ తదితర ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీసీపీలు మేరీ ప్రశాంతి, లతామాధురి ఇతర అధికారులతో కలిసి ప్రాథమిక ఏర్పాట్లపై సమీక్ష జరిపారు ప్రతిష్టాత్మకమైన ఈ ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు నిర్వహణకు అధికారులంతా సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఆయా శాఖల పరిధిలో జరిగిన పనులు, తీసుకున్న చర్యలు, చేసిన ఏర్పాట్లపై ఆరా తీశారు. సీఐఐ అధికారులతో కలిసి జిల్లా అధికారులు సంబంధిత ఏర్పాట్లు పక్కాగా చేయాలని, సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలని హితవు పలికారు. 09 తేదీలోగా పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. స్పాట్ రిజిస్ట్రేషన్ కు అవకాశం లేదని, దానికి తగ్గట్లు సీఐఐ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు, గవర్నర్, ఉప రాష్ట్రపతి కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యే అవకాశం ఉందని, అన్ని రకాల భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ప్రధాన కార్యక్రమం, అనుబంధ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు చెప్పారు. లైజన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అతిథుల రాక, కార్యక్రమంలో పాల్గొనుట తదితర అంశాల్లో జాగ్రత్త వహించాలని చెప్పారు. ప్రధాన కార్యక్రమం వద్దకు ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు ఎలా వస్తారు.. ఆ రూట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులకు సూచనలు చేశారు. గాలా డిన్నర్ వద్ద సంబంధిత ఏర్పాట్లను చూసుకోవాలని, అన్ని రకాల సంస్కృతులను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. దేశ, విదేశాల నుంచి ప్రముఖులు విచ్చేస్తున్న క్రమంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాల్సి ఉందని, దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం, సీఐఐ నుంచి సహకారం కావాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. అన్ని ప్రధాన కూడళ్లు, వేదికల వద్ద సీసీటీవీ కెమెరాలు పెట్టాలని, డ్రోన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద అధికార ప్రతినిధులు, సీఐఐ ప్రతినిధులు ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఫోటోతో కూడిన ఐడీ కార్డును ధరించాలని సూచించారు. వీఐపీలకు, వెహికల్స్ అందించే పాసులపై క్యూఆర్ కోడ్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భోజనాల వద్ద ఎలాంటి తోపులాటలు, అసౌకర్యానికి తావులేకుండా పక్కా చర్యలు చేపట్టాలన్నారు. రియల్ టైం మానటరింగ్ కు అనుగుణంగా డ్యాష్ బోర్డుతో కూడిన రూం కావాలని, అన్ని సీసీటీవీ కెమెరాలను ఆన్లైన్ స్ట్రీమింగ్ కు అనుసంధానం చేయాల్సిన అవసరముందని సీపీ పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చే అతిథులు, ఇతర అధికారుల వివరాలను 10వ తేదీ లోగా అందజేయాలని సీఐఐ ప్రతినిధులను కోరారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి నేడు విశాఖ పర్యటన

**విశాఖ సిటీ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు డా.డోలా బాల వీరాంజనేయ స్వామి మంగళవారం రాత్రి 8.00 గంటలకు విమాన మార్గం ద్వారా విశాఖ చేరుకుని సర్క్యూట్ హౌస్‌లో రాత్రి బస చేస్తారు. బుధవారం ఉదయం 9.45 గంటలకు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరుగనున్న పార్ట్నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తారు. 11.00 గంటలకు కింగ్ జార్జ్ ఆసుపత్రిలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ఏపీ స్టడీ సర్కిల్‌లో జరుగనున్న కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 3.45 గంటలకు వెంకోజిపాలెంలోని మెడికోవర్ హాస్పిటల్‌ను సందర్శిస్తారు. సాయంత్రం తాడేపల్లికి తిరుగు ప్రయానిస్తారు.

## కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

### - వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు



**ఆరిలోవ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, విశాఖ తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ జీవీఎంసీ,10 వ వార్డు 76వ బూతు కన్వీనర్ గురువులు, సురేష్, ప్రకాష్‌తో కలసి 10వ వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో ఆదర్శనగర్ కొండవాలు ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి సంతకాలు సేకరణ మంగళవారం నిర్వహించారు. కోటి సంతకాల కు వార్డు ప్రజలు అందరూ సహకరిస్తున్నారని అధ్యక్షులు పతివాడ కనకరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రావుఫ్, కనకళ కృష్ణ పాల్గున్నారు.

## పావన మూర్తి సంస్మరణ సభ



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ మాజీ ప్రొఫెసర్ సి పావన మూర్తి సంస్మరణ సభ పొలిటికల్ సైన్స్ విభాగంలో విభాగాధిపతి ప్రొఫెసర్ పేటేటి ప్రేమానందం ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ముందుగా పావన మూర్తి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ నరసింహారావు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ గొప్ప విలువలు కలిగిన వ్యక్తిని కోల్పోయిందని, వారి దళిత వర్గాల వారికి, వారికి బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతగానో సేవ చేశారని, విశాఖకు మణిహారమైన అంబేద్కర్ భవన్ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించాలని గుర్తు చేశారు. అంతే కాకుండా ఇల్లు లేని పేద దళితులకు ఆరిలోవలో, మధురవాడలో, సీతమ్మ దార లో ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించారని తెలిపారు. తర్వాత మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఏ ప్రసాద్ రావు తన ఉపన్యాసంలో పావన మూర్తి విశిష్ట సేవలను శ్లాంగించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ కార్యదర్శి జె.వి ప్రభాకర్ రావు మాట్లాడుతూ దళిత సమాజం గొప్ప అంబేద్కర్ వాదిని కోల్పోయిందని, ఉత్తరాంధ్రలో అంబేద్కర్ సిద్ధాంతాలను వాడవాడలా ప్రకటించిన మహామహుడు పావన మూర్తి అని తెలియజేశారు తర్వాత పావన మూర్తి కుమార్తె ప్రొఫెసర్ సి ప్రజ్ఞ మాట్లాడుతూ తన తండ్రి గారు దళిత హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారని, అంబేద్కర్ భావజాలాన్ని రాష్ట్రమంతటా వ్యాప్తి చేశారని, ఆ మహనీయుని అడుగుజాడల్లో మనమందరము నడవాలని విద్యార్థులకు సూచించారు. సభఅనంతరం విభాగము తరపున సంస్కరణ సందేశ పత్రమును విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రేమానందం పావన మూర్తి కుమార్తెకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. సత్యనారాయణ, ఇతర అధ్యాపకులు,స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 4 మేజర్‌న్యూస్:** పదవ వింటర్ సబ్ జూనియర్, జూనియర్ విద్యార్థులకు ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్షిప్ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్వహించారు. ఈపోటీల్లో కోచ్ లు చిన్నిబాబు, భార్గవ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందిన స్విమ్మింగ్లు క్రీడాకారులు వలు పతకాలు సాదించారు. ఈ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. మనస్వి గ్రూప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. సమన్విత, మణ్విత, అభిజ్ఞ, రుహాన్, సంస్థిత, మేక్ష, రిషఇక, స్వహిత్, తదితరులు వివిధ విభాగాల్లో ప్రతిభ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కోచ్ చిన్నిబాబు తెలిపారు.

## ఏ యూ అంతర్ కళాశాలల బెస్ట్ ఫిజిక్ ఛాంపియన్ షిప్ పోటీలు



**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో ఏ యూ అంతర్ కళాశాలల బెస్ట్ ఫిజిక్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బుల్లయ్య కళాశాల బెస్ట్ ఫిజిక్ జట్టు ఓవరాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది అలాగే బిఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న వి .జగదీష్ మిస్టర్ ఆంధ్ర యూనివర్సిటీ టైటిల్ ని కూడా సాధించారు. పోటీల అనంతరం కళాశాల కార్యదర్శి డాక్టర్ జి.మధు కుమార్ ఆంధ్ర యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్. సెక్రటరీ ప్రొఫెసర్ ఎన్.విజయ మోహన్, ఆంధ్ర యూనివర్సిటీ వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ ఏ.పల్లవి విజేతలకు పతకాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎస్.కె చక్రవర్తి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై. శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.ఆర్.ఎస్ లక్ష్మణ రెడ్డి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ డాక్టర్ ఆర్ వి ఎల్ ఎన్ రత్నాకర్, బెస్ట్ ఫిజిక్ కోచ్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ ధర్మ శాస్తా సేవా పీఠం తృతీయ వార్షికోత్సవం



**పద్మనాభం, నవంబర్ 04, మేజర్‌న్యూస్:** మండలం మద్ది గ్రామంలో గల శ్రీ ధర్మ శాస్తా సేవా పీఠం తృతీయ వార్షికోత్సవం మంగళవారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని స్వామివారికి రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం,విశేష పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ లక్ష్మీ గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్ది పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప,భవానీ, శివ మాలధారులు ధరించిన స్వాములు అయ్యప్ప స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం శ్రీ ధర్మ శాస్తా సేవా ప్రకారం ఆవరణలో భక్తులకు భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు, మండల వైసీపీ యూత్ అధ్యక్షులు బుగత సత్యనారాయణ,అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చిన - జనవిజ్ఞాన వేదిక



**మధురవాడ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో మహా విశాఖ 6 వార్డు పరిధి పీఎంపాలెంలో గల సృజన స్కూల్లో మంగళవారం చెకుముఖి సైన్స్ సంబరాలులో భాగంగా జోనల్ స్థాయిలో పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 16 పాఠశాలల నుండి 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ అధ్యక్షులు కృష్ణారావు మాట్లాడుతూ గత 36 ఏళ్ళుగా పిల్లలకు శాస్త్రీయ విజ్ఞానం పెంపొందిస్తున్నామని, మూఢనమ్మకాలు, మూఢాచారాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ విజ్ఞానం పట్ల మరింత అవగాహన కల్పించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ పరీక్షల్లో 8,9,10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారని దీనిలో ప్రతిభ కనబరిచిన 5 టీములను (ప్రభుత్వ పాఠశాలనుండి 2, ప్రైవేట్ పాఠశాలనుండి 3) ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్, జిల్లా సభ్యులు అప్పల రెడ్డి, నరసింహమూర్తి, కొండలరావు, లక్ష్మణరావు, మోహనరావు, సృజన స్కూల్ కరస్పాండెంట్ షరీఫ్, ప్రసాద్, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## డివిజన్ స్థాయిలో పరుగుల రాణి పూర్ణ



**భోగాపురం, నవంబర్ 4: మేజర్ న్యూస్ :** పరుగు పందెం అనగానే టక్కున గుర్తుచేది పి.టి.ఉష. ఆమె ప్రేరణతో మండల డివిజన్ స్థాయిల్లో జరిగిన క్రీడా పోటీల్లో పూర్ణ సాధించిన ప్రతిభ అమోఘం. భోగాపురం ఏపీ మోడల్ స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎన్.పూర్ణ ఇటీవల విజయనగరం డివిజన్ స్థాయి రన్నింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. 100, 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచి ఈ నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ పార్వతి తెలిపారు. విద్యార్థినికి తర్ఫీదు ఇచ్చిన రామకృష్ణకు అభినందనలు తెలిపారు.

# ప్రపంచ ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్టు

**– జనవరిలో ట్రైల్ రన్ – విమానాశ్రయం నిర్మాణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**





**భోగాపురం, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రమాణాలతో భోగాపురం విమానాశ్రయం శరవేగంగా నిర్మాణం అవుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం విమానాశ్రయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులు ఇదే స్పీడుతో కొనసాగితే డిసెంబరు జనవరి నాటికి ట్రైల్ రన్ విమానాన్ని సిద్ధం చేస్తామన్నారు. 91.7 పర్సెంట్ పనులు పూర్తవడం ప్రగతికి అద్దం పడుతుందన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా ఎయిర్పోర్ట్ పూర్తి చేసేందుకు కృత నిశ్చయంతో పనిచేస్తున్నామని, ఉత్తరాంధ్రలో భోగాపురం ఎయిర్ పోర్ట్ ఒక కేంద్ర బిందువుగా మారనుందన్నారు. భూములిచ్చిన వారికి ఉపాధి అవకాశాలు సృష్టించడమే తమ లక్ష్యం గా ఉన్నామన్నారు. లోకల్ టాలెంట్ కి తగ్గ ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామన్నారు.

ఏవియేషన్ యూనివర్సిటీ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ నెలలో విశాఖలో జరగబోయే పారిశ్రామిక సదస్సులో ఏవియేషన్ కి సంబంధించిన కంపెనీలను ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. భోగాపురం ప్రాంతంలో స్కిల్ యూనివర్సిటీలు నిర్మిస్తామన్నారు. ఈ ఎయిర్పోర్ట్ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ ని ఆహ్వానిస్తున్నామని, ఉత్తరాంధ్ర సంస్కృతిని ఎయిర్పోర్ట్ లో ప్రతిబింబిస్తున్నామన్నారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు వేసిన పునాది నేడు పూర్తయ్యే స్థాయికి చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, జిఎంఆర్ సంస్థ ప్రతినిధులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రెండు లారీలు ఢీ..

**– తప్పిన పెను ప్రమాదం**



**రామభద్రపురం, నవంబరు 4 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు వద్ద రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్కు స్వల్ప గాయాలు కావడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఒడిషా నుంచి వస్తున్న ఆయిల్ ట్యాంకర్ను సాలూరు వెళుతున్న లారీ ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో కొద్ది సమయం ట్రాఫిక్కు అంతరాయం కలిగింది.

## ఎస్సీ బాలురు వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిడి అన్నపూర్ణమ్మ



**బొబ్బిలి, నవంబర్ 04, మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణం లోని ఎస్సి బాలుర కళాశాల హాస్టల్ ను డిడి అన్నపూర్ణమ్మ మంగళవారం తనిఖీ చేశారు. ఈ మేరకు వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం, మరుగుదొడ్లు దుర్వాసన రావడంతో సంబంధించిన అధికారులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసారు.

# బిజెపి బలోపేతానికి కృషి

**– మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్**



**నెల్లిమర్ల, నవంబరు 4, మేజర్ న్యూస్ :** బిజెపి బలోపేతానికి కృషి చేస్తున్నామని, పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తోందని బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ అన్నారు. నెల్లిమర్ల పార్టీ కార్యాలయంలో పార్టీ పరిశీలకులు, సీనియర్ నాయకులు ఇప్పిలి నీలకంఠం అధ్యక్షతన మంగళ వారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి పదోవార్డు టిడిపి కౌన్సిలర్ బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. కౌన్సిలర్ నరవ రామలక్ష్మితో పాటు, ఆరో వార్డుకు చెందిన పతివాడ లక్ష్మణరావు, రూరల్ మండలం కొండగుంపాం గ్రామానికి చెందిన పతివాడ వెంకట్రావుకి బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్, నియోజకవర్గ నాయకులు బూర్లె శ్రీధర్, పరిశీలకులు నీలకంఠం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సర్వసభ్య సమావేశంలో మండలంలో బూత్‌ల సంఖ్య, శక్తి కేంద్రాల సంఖ్యపై చర్చించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని సభ్యులు తీర్మా నించారు. స్థానిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వం భాగస్వామ్యంతో మండలంలో జెడ్పీటీసీ, ఐదు సర్పంచి, ఐదు ఎంపీటీసీ స్థానాలు పోటీ చేయడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో మండల కార్య దర్శి ఆల్తి నల్లి బాబు, నాయకులు దోమ కామేశ్వరి, బూసరి గౌరీ శంకర్, చందక రమణమూర్తి, కృష్ణారావు, దోమ నాగార్జున పాల్గొన్నారు.

## పెదమానాపురంలో పారిశుద్ధ్య పనులు



**దత్తిరాజేరావు (మేజర్ న్యూస్) :** మండలంలో పెదమానాపురంలో తాత్కాలిక సర్పంచ్ గొటివాడ సుందరమ్మ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కాలువల్లో పేరుకుపోయిన చెత్త,చెదారం, పూడికలు, తీయిడంతో పాటు అలాగే పిచ్చి మొక్కలు తొలగిం చడం చేపట్టారు. కాలువలో చెత్తాచెదారం వేయరా దని, ఇంటి ఆవరణ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని గ్రామస్తులకు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా పారిశుధ్య డ్రైవ్ వారం రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని కార్యదర్శి తెలిపారు. పారిశుధ్య నిర్వహణ చర్యల్లో అవగాహన కల్పించిన వారిలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గాడి, అప్పలనాయుడు, స్థానిక నాయకులు రామసత్యం, వినోద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అందరూ వ్యతిరేకించాలి

**– కె.వి.సూర్యనారాయణ రాజు**



**గుర్ల, నవంబర్4, మేజర్ న్యూస్ :** వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శికెవి సూర్యనారాయణ రాజు కోరారు. మంగళ వారం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ మండలంలో పల్లిగండ్రేడు, తెట్టంగి తదితర గ్రామాలలో నిర్వహించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆయా గ్రామాల్లో ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పులి రాజు మాట్లాడుతూ ఈరాష్ట్రంలోన పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను అందించాలనే సదుద్దేశంతో తమ వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 17కళాశా లాలను స్థాపించారని వివరించారు. అయితే తాజా కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసి వైద్య విద్యను పేదలకు దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు మాట్లా డుతూ పేద విద్యార్థులకు నష్టం కలిగించే ఈ ప్రైవేటీకరణ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకిం చాలని, కూటమి ప్రభుత్వ పెద్దలకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు.ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు శీర అప్పలనాయుడు, బెల్లాన బంగారు నాయుడు, జమ్ము స్వామి నాయడు, కెంగువ మధుసూదనరావు, బొల్ల మణి, శ్రీను,కృష్ణ ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల మధ్య పోటీతోనే ప్రతిభ



**చీపురుపల్లి నవంబర్ 4 మేజర్ న్యూస్ :** విద్యార్థుల మధ్య పోటీ ఉంటేనే ప్రతిభను గుర్తించవచ్చని మండల విద్యా శాఖ అధికారులు ఎం బూసి నాయుడు, విజయ్ కుమార్‌లు అన్నారు,. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాల యంలో 13 పాఠశాలల విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక, విద్యాశాఖ సంయుక్తంగా చెకు ముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 42 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రభుత్వ పాఠశాల నుండి కర్లాం జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు, ప్రైవేటు పాఠశాల నుండి సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరుకానున్నారని ఈ సందర్భంగా నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వి మోహన్ రావు, బి.అప్పలస్వామి, జీ.రమణ, ఎన్‌సీసీ అధికారి మామిడి శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు కంది గోపి పాల్గొన్నారు.




# కోటి సంతకాల సేకరణలో అందరి భాగస్వామ్యం

**– డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య**



**నరసన్నపేట, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ సూచనలుతో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యం లో జలుమూరు మండలం చల్లపేట జంక్షన్ లో కోటి సంతకాల సేకరణ మంగళవారం నిర్వహించారు . ఈ సంతకాల సేకరణ లో భాగంగా రైతులు , వర్తకులు , విద్యార్థులు , యువకులు, మహిళలు, ఆటో డ్రైవర్లు వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన వారు స్వచ్ఛందంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు . ఎంపీపీ వాన గోపి , జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు బగ్గు రామక్రిష్ణ, జిల్లా బూత్ కమిటీ అధ్యక్షులు దామ మన్మధరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు ధర్మాన జగన్ మోహన్,నియోజకవర్గ వాలంటీర్ సెల్ అధ్యక్షులు కరణం గణపతి,మండల అధ్యక్షులు కనుసు సీతారాం మండల యూత్ అధ్యక్షులు జుత్తు నేతాజీ మండల బీసీ సెల్ అధ్యక్షులు పొన్నాడ విజయ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు తర్ర మాధవి,మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు బోర సింహాచలం, మండల బూత్ కమిటీ అధ్యక్షులు పైడి విటల్ రా వు, మండల ఉప అధ్యక్షులు పాగోటి రాజప్పలనాయుడు,మాజీ అధ్యక్షులు బుక్కా లక్ష్మణరావు, ఎంఎంటిసి మెండ కృష్ణారావు, సర్పంచ్ బలగ అర్జున్ , మండల యూత్ సభ్యులు తమ్మిన రమణ , వాన గోవింద,సీపాన వేణు, దివ్వవలస త్రినాథ తదితరులు పాల్గొన్నారు.



## సముద్ర సందర్శకులూ జాగ్రత్త..!

**– సిఐ,ఎం. శ్రీనివాసరావు**

**నరసన్నపేట, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం సందర్భముగా సముద్ర స్నానాలకు, బీచ్ లకు వచ్చేవారు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం రాజారాంపురం సముద్ర తీర ప్రాంతాన్ని పోలాకి ఎస్సై రంజిత్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి పిక్నిక్ లకు సముద్రస్నానాలకు వచ్చేటటువంటి ప్రజలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆపద సమయంలో అండగా నిలవాలని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. సందర్శకులు పోలీసు వారి సూచనలను తప్పకుండా పాటించి, ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. పోలీసులు విధుల్లో ఉన్న ప్రదేశంలో, వారి సూచనలను అనుసరించి మాత్రమే సముద్ర స్నానాలకు దిగాలిబీ ఎక్కువ దూరం లోపలకు పోకుండా, అలలకు ఎదురు పోకుండా జాగ్రత వహించాలి. ఇటీవల వచ్చిన తుఫాను ప్రభావం వల్ల సముద్రంలో కొన్ని చోట్ల గుంతలు ఏర్పడి దిగబడే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్న పిల్లలను అన్ని సమయంలో మీ దగ్గర ఉంచుకొని మాత్రమే స్నానాలు చేయచేయించాలి, ఒడ్డుకు తీసుకొచ్చే వరకు జాగ్రత్తగా చూసుకోవాలి. స్నానాల సమయంలో మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలి. సముద్ర తీర ప్రాంతంలో మద్యం సేవించడం, గందరగోళం సృష్టించడం లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలు చేయకూడదు.ఎవరైనా ప్రమాదంలో పడ్డారు అనిపిస్తే వెంటనే సమీపంలో ఉన్న మెరైన్ పోలీస్ సిబ్బంది లేదా లైఫ్ గార్డులకు తెలియజేయాలి.సముద్ర అలలు ఎక్కువగా ఉన్నప్పుడు లేదా వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు స్నానాలకు దిగకూడదు. వృద్ధులు, గర్భిణి స్త్రీలు, చిన్న పిల్లలు సముద్రంలో లోతుగా దిగకూడదు. ఏదైనా అనుమానాస్పద వస్తువు, వ్యక్తి లేదా పరిణామం గమనించిన, వెంటనే మెరైన్ పోలీస్ కంట్రోల్ రూమ్ 1093 కు సమాచారం ఇవ్వాలి. మీ వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లోనే నిలిపి ఉంచాలి. ఫోటో లేదా వీడియో తీసేటప్పుడు సముద్రానికి అత్యంత దగ్గరగా వెళ్లకుండా జాగ్రత్త పడాలి.సముద్ర స్నానానికి వెళ్ళే ముందు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అనారోగ్యంగా ఉంటే స్నానానికి దిగరాదు. వర్షాకాలం లేదా తుఫాను హెచ్చరికలు ఉన్నపుడు వెంటనే బీచ్ ఖాళీ చేయాలి. సముద్ర తీరానికి వచ్చే సందర్శకులు ఎప్పుడూ తమ కుటుంబ సభ్యులు/స్నేహితులతో సమూహంగా కలిసి ఉండాలిబీ దూరంగా ఉండకూడదు.మీ భద్రత కోసం మెరైన్ పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు లేదా హెచ్చరిక రోపులను దాటి వెళ్లకూడదు.బీచ్ వద్ద తప్పిపోయిన వ్యక్తులు లేదా పిల్లలు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. బీచ్ వద్ద అతి శబ్దకరమైన స్పీకర్లు, డీజే మొదలైనవి వినియోగించకూడదు. సాయంత్రం 6 గంటల తర్వాత సముద్ర స్నానాలకు దిగకూడదు.సముద్రంలో ఈత కొట్టడం, బోట్లు లేదా ట్యూబులు వినియోగించడం ప్రమాదకరం.ఏదైనా గాయపడిన వ్యక్తి లేదా అత్యవసర పరిస్థితి అయితే వెంటనే 100 లేదా మెరైన్ పోలీస్ హెల్ప్‌లైన్ 1093 కు కాల్ చేయాలని సూచించారు.

## సీఎం సహాయ నిధి" పేదలకోసమే : ఎమ్మెల్యే గొండు.శంకర్



**శ్రీకాకుళం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** సీఎం సహాయ నిధి, పేదలకోసమేనని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన 39 నిరుపేద కుటుంబాలకు విశాఖ ఏ కాలనీ కార్యాలయంలో సీఎం సహాయ నిధిని చెక్కులను, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు.శంకర్ అందజేసి మాట్లాడుతూ పేదల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ జేయమని, అత్యవసర వైద్య చికిత్స అవసరమై, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, నిరుపేదలకు సాయం అందించటంలో బావితరాల నేత లోకేష్ బాబు, ప్రత్యేక ద్రుష్టి సారిస్తున్నారని, రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్‌తో, ఆరోగ్యవంతులయ్యారని, ఆరోగ్యశ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సేవే, నా జీవిత గమ్యమన్నారు. ఎనిమిది కుటుంబాలకు 28,14,505 వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, నగర, మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా సిరిమానుకు అంకురార్పణ

**శ్రీకాకుళం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** అరసవెల్లి, కాజీపేట గ్రామాలలో ఏప్రిల్ నెలలో జరగనున్న ప్రధాన పండగలకు సంబంధించిన అంకురార్పణ కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పండగల సందర్భంగా నిర్వహించే 'మొరాట్ల'కు నాందిగా, సంప్రదాయం ప్రకారం వృక్షానికి బొట్టు పెట్టి మొరాట్లు వేయటం జరిగింది. అనంతరం గ్రామస్తులందరూ తలపైన 'మొరాట్లను' ధరించి, భక్తి పారవశ్యంతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఆధ్యాత్మిక ఘట్టం గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మన సనాతన ధర్మాన్ని కాపాడే సంప్రదాయమని అన్నారు ఆరు వేల మంది మహిళలు ఘటాలతో వచ్చి అమ్మవారిని దర్శించుకోవడం శుభ సూచకం. పండగకు ఇంకా మూడు నెలల సమయం ఉంది. అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తాం. పండుగను విజయవంతం చేసుకునేందుకు, అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శంకర్ కూడా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## చిరుధాన్యాల ఆహారంతో పోషకాలు



**శ్రీకాకుళం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** చిరుధాన్యాల సాగు, విలువదారిత ఉత్పత్తుల తయారీపై ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో మూడు రోజుల వృత్తి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పోషక విలువలు వాటిని తీసుకోవడం వల్ల మధుమేహ వ్యాధిని గుండె జబ్బుల నుండి కొన్ని రకాల క్యాన్సర్ల భారీ నుండి రక్షిస్తుందని గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ సునీత వివరించారు. రాగులలో రెండు గ్లాసుల్లో పాలు తీసుకోవడంలో క్యాల్షియం ఎంతో ఒక గ్లాసు రాగి జావ తీసుకోవడం వల్ల అంతా క్యాల్షియం లభ్యమవుతుందని, వీటిలో ఖనిజ లవణాలు ఉండడం వలన వీటిని పోషక గనులుగా పేర్కొన్నారు. వీటిని మన రోజువారి ఆహారంలో ఒక భాగంగా తీసుకోవడం మంచిదని ఉట్టుకూరు కెవికె గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. ప్రశాంతి తెలిపారు. ఉట్టుకూరు నుండి చిరుధాన్యాల ప్రాథమిక ప్రాసెసింగ్,సెకండరీ ప్రాసెసింగ్ , వాటి మిషనరీ గురించి ఆన్లైన్లో శిక్షకులకు శిక్షణను అందించారు. బ్రాండింగ్ ప్యాకింగ్ మార్కెటింగ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగి మురుకులు, జొన్న పకోడీ, రాగి పకోడీ, జొన్న రిబ్బన్ పకోడీ,రాగి లడ్డు వంటి ఆహార పదార్థాలను తయారు చేయడం డాక్టర్ సునీత నేర్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ హరి కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, గ్రామీణ మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## రహదారిపైకి మురుగునీరు...



**నరసన్నపేట, నవంబర్ 4, మేజర్ న్యూస్:** నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి బండి వీధి వైపు వెళ్లేందుకు ఉన్న రహదారి మార్గంలో రోడ్డుపైకి డ్రైనేజ్ నీరు చేరి రహదారి అంతా మురుగునీటితో నిండిపోతుంది. దీంతో ప్రయాణికులు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత మూడు నెలల నుండి ఈ సమస్య ఉందని గ్రామపంచాయతీ అధికారులు దీనిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు తెలియజేశారు. అధికారులు స్పందించి రహదారిపైకి మురుగు నీరు రాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు

## కాశీబుగ్గ ఘటన బాధితులకు 'ఎమ్మెల్యే పరామర్శ'



**శ్రీకాకుళం, నవంబర్ 4 మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులకు స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మంగళవారం ఉదయం రాగోలులోని జెమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు బాధితులను ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాధితు కుటుంబ సభ్యులు,వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దేవాలయం కు పంచలోహాల వస్తువులు బహుకరణ

**– ప్రెసిడెంట్ పి ఐ బాలరాజు**

**ఆరిలోవ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13 వార్డులో గల వేర్ని దుర్గ నగర్ లో ఉన్న శ్రీ విఘ్నేశ్వర సీతారామ లక్ష్మణ ఆంజనేయ సాయి సైత దేవాలయంకు మచిలీపట్నంలో పంచలోహాలతో తయారు చేయించిన ఆభరణాలను స్థానిక రామభక్తురాలు తానారి పైడమ్మ ఆర్థిక సాయంతో రామాలయానికి కానుకగా మంగళవారం గ్రామ, ఆలయ ప్రెసిడెంట్ పి ఐ బాలరాజు చేతులమీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ గతంలో కూడా గర్భగుడికి డోర్ కర్టెన్స్ ఇచ్చారని వారికి వారి కుటుంబ సభ్యుల కు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

## పద్మనాభంలో భూప్రకంపనలు

**పద్మనాభం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో వివిధ గ్రామాల్లో మంగళవారం తెల్లవారుజామున పలు ప్రాంతాల్లో భూమికింపించింది. దీని యొక్క ప్రభావం 3.7 గా నమోదయింది. ఈ సమయంలో మెలుకువుగా ఉన్న వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భూకంపం స్వల్పంగా రావడంతో ప్రజలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

## అండర్ 17 అథ్లెటిక్స్ డిస్కస్ త్రో విజేత కుసుమాదేవి



పద్మనాభం,నవంబర్ 4, మేజర్‌న్యూస్: పద్మనాభం మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న కె కుసుమాదేవి అండర్ 17 అథ్లెటిక్స్ డిస్కస్ త్రో విభాగం లో విజేతగా నిలిచినట్లు స్థానిక పాఠశాల ప్రిన్సిపల్ గ్రేస్ లిల్లీ తెలియజేశారు. ఈ అథ్లెటిక్స్ ను సోమవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం పోలీస్ గ్రౌండ్ లో ఉమ్మడి జిల్లా స్థాయి ఆటల పోటీలలో నిర్వహించారు. ఈ అథ్లెటిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎన్నికైనట్లు ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ తెలియజేశారు. డీఈవో ప్రేమ్ కుమార్, ఏపీ సి డాక్టర్ జె చంద్రశేఖర్, జి సి డి ఓ శ్రీమతి దేవి, పి ఈ టి, తోటి విద్యార్థులు కుసుమాదేవి ని అభినందించారు.

## నగరంలో భూప్రకంపనలు..!

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**

విశాఖ పలు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారుజామున స్వల్ప భూప్రకంపనలతో ప్రజలను భయాందోళనకు గురి చేసింది. తెల్లవారుజామున 4.18 గంటలకు స్వల్ప భూ ప్రకంపనలు సృష్టించాయి.

పెద్ద శబ్దంతో భీమిలి బీచ్ రోడ్లో పరిసర ప్రాంతాల్లో భూమి కంపించినట్లు ప్రజలు గుర్తించారు.దీంతో ఇళ్ల నుంచి ప్రజలు బయటకు పరుగులు తీశారు.మాధవధార,ఆరిలోవ,అడవివరం, అక్కయ్యపాలెం, హెచ్బీ కాలనీ,అల్లిపురం,మధురవాడ ఎండాడ, భీమిలి,పెందుర్తి, సింహాచలం లో స్వల్ప భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూడా 4 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. జి.మాడుగుల సమీపంలో 10 కి.మీ లోతులో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు.

## నేడు కేజీహెచ్ లో

### 9 హీమోడయాలిసిస్ పరికరాలు ప్రారంభోత్సవం..

**(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)**



కేజిహెచ్ ఎస్.ఎస్. బ్లాక్‌లోని నెఫ్రాలజీ వార్డ్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన 9 హీమోడయాలిసిస్ నేడు బుధవారం వైద్య పరికరాలు ప్రారంభించనున్నారు. ఈ హీమోడయాలిసిస్ వైద్య పరికరాలు "ఎన్టీపీసీ" సంస్థ వారి సిఎస్ఆర్ నిధులు సహకారంతో (రూ.2 కోట్ల విలువ) ఏర్పాటు చేశారు. వీటి ప్రారంభ కార్యక్రమాన్నికి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మంత్రివర్యులు ముఖ్య అతిధిగా హాజరుకానున్నట్లు కేజీహెచ్ వైద్య అధిపతి శ్రీ వాణి తెలిపారు.ఈ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, శీతంరాజు సుధాకర్, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్, డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్ట్ మరియు ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ గౌరవ అతిథులుగా పాల్గొంటారు.

# పెందుర్తి పలు ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు

- ➢ **పత్రాలు లేని 12 వాహనాలు సీజ్**
- ➢ **బెల్ట్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..**





**పెందుర్తి, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పెందుర్తి సీఐ కె.వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో,మంగళవారం ఉదయం 05:30 గంటల నుండి సుమారు రెండు గంటల పాటు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (జేఎన్ఎన్యూఆర్ఎమ్) కాలనీ, అయ్యప్ప నగర్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ పోలీసు ఆపరేషన్ భాగంగా సరైన పత్రాలు లేని 12 వాహనాలు స్వాధీనం చేసుకుని,తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.అదేవిధంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు గుర్తించి పట్టుకున్నారు.అక్రమ బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్న కూరందాస్ రాజు,ముదిలి శంకర్ నుండి 180 ఎంఎల్ మద్యం సీసాలు – 41 బీర్ సీసాలు – 3 స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసిన అన్ని మద్యం సీసాలను పోలీస్ కస్టడీలో ఉంచి, సంబంధిత నిందితులపై కేసులు నమోదు చేశారు.ఆ సాంఘిక కార్యకలాపాలు ఎవరైనా పలు పడిన చట్ట విరుద్ధంగా పనులు చేసిన ఉపేక్షించేది లేదని సీఐ సతీష్ హెచ్చరించారు

# శ్రీకాకుళం నుండి చర్లపల్లికి కొత్త రైలు ఏర్పాటు చెయ్యాలి

**విశాఖ సిటీ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నుండి నూతన రైళ్లను నడిపించాలని విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు లేవనెత్తారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేర్ డివిజన్ కమిటీ సమావేశం విశాఖపట్నంలోని నోవాటెల్ హెూటల్ లో మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని పార్లమెంట్ సభ్యులు, రైల్వే అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో ఇటీవల చేపట్టిన పనుల పురోగతి, పార్లమెంట్ సభ్యులు ఇదివరకే చెప్పిన సమస్యలు, వాటి ప్రస్తుత స్థితి గురించి సమావేశంలో చర్చించారు. నూతన రైల్వే జోన్ గెజిట్ అంశాన్ని వేగవంతం చెయ్యాలని రామ్మోహన్ నాయుడు అధికారులను అదేశించారు. అమృత్ భారత్ స్టేషన్ లలో అభివృద్ధి పనులు ఆలస్యం పట్ల రామ్మోహన్ నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన వాటిని పూర్తి చెయ్యమని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాలలోగా స్థానిక పార్లమెంట్ సభ్యులతో కలసి రైల్వే అధికారులు అమృత్ భారత్ ప్రతిపాదిత స్టేషన్ లను సందర్శించాలని పురోగతిపై క్షేత్ర స్థాయి పరిశీలన చెయ్యాలని కోరారు. బ్రిటిష్ కాలం నాటి రైల్వే భవనాలు అమృత్ భారత్ పథకం ద్వారా పునరుద్ధరించుకునే అంశాలను పరిశీలించి స్థానిక ఎంపీలను సమన్వయం చేసుకుంటూ వాల్తేర్ డివిజన్ లో పనులు వేగవంతం చెయ్యాలని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. సీనియర్ సిటిజన్లకు, స్పోర్ట్స్ పర్సన్స్ కు టికెట్ ఛార్జీలు తగ్గింపు కోసం ఇప్పటికే అనేక వినతులు అందాయని సమావేశంలో కూడా ఇదే విషయం చర్చకు వచ్చినందున తాను ప్రత్యేక చొరవ తీసుకుని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్లాట్ ఫాంల ఎత్తు పెంచే కార్యక్రమం సక్రమంగా, వేగంగా జరుగుతుందని ఆనందం వ్యక్తం చేసిన రామ్మోహన్ నాయుడు సబ్ వే లు నిర్మాణం కూడా వేగవంతం చెయ్యాలని స్పష్టం చేశారు. సబ్ వే లను నిర్మించే కాంట్రాక్టర్లు స్థానికంగా జవాబుదారిగా ఉండాలని సూచించారు. సబ్ వే ల నిర్మాణం లో నాణ్యతపై పలు ఆరోపణలు వస్తున్నట్టు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. నీటి నిల్వలు ఉండిపోవడం, పై నుండి వాటర్ లీకేజీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిపై దృష్టి సారించాలని కోరారు. ఇంకోవైపు తన పార్లమెంట్ పరిధిలో పలు సమస్యలను సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చేరు. కరోనా అనంతరం ఆగిపోయిన కామేశ్వరి పేట రిక్వెస్ట్ ట్రైన్ స్టాప్ మళ్ళీ పునరుద్ధరించడం వలన ఇరవై ఐదు గ్రామాల ప్రజలకు సేవలు అందించే వారమౌతమని చెప్పారు. గునుపూరు తిరువల్లి రైల్వే లైన్ పనులు కూడా వేగవంతం చెయ్యాలని, టెక్కలిలో ఆర్.ఓ.బి అత్యంత అవసరమని గుర్తు చేసిన రామ్మోహన్ నాయుడు టెక్కలి పట్టణం మధ్యలో ఈ గేటు వల్ల ముప్పై, నలభై నిమిషాల వ్యయం పడుతోందని తెలిపారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్ ను మరింతగా అభివృద్ధి చెయ్యాలని, లోడింగ్, అన్ లోడింగ్ సదుపాయాలను కల్పిస్తే అభివృద్ధికి మరింత వెసులుబాటు ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో పాసింజర్ రైల్వే సర్వీసులలో సరైన సమయానికి స్టేషన్లకు చేరుకోవడం లేదనే సమస్య ప్రధానంగా వేధిస్తోందని దీన్ని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. అలాగే పాసింజర్ రైళ్లలో నిబంధనలకు లోబడి స్టాప్స్ ను పెంచాలని తెలిపారు. శ్రీకాకుళం నుండి చర్లపల్లికి, శ్రీకాకుళం నుండి తిరుపతికి నూతన ట్రైన్ సర్వీసుల అవశ్యకత కూడా ఎంతో ఉందన్నారు. అరకు రైలుకు మరిన్ని కోచ్ లను అనుసంధానం చెయ్యాలని కూడా సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై త్వరలోనే ఏర్పాటు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఇంకోవైపు ఇలాంటి సందర్భాల్లో శబరిమల లాంటి ప్రాంతాలకు అధికంగా ప్రత్యేక రైళ్ళను నడపాలని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల పరిధిలో ఉన్న ఛాలెంజింగ్ డివిజన్ లో అద్భుతమైన పనితీరును రైల్వే అధికారులు కనబరుస్తున్నారని స్పష్టం చేసిన రామ్మోహన్ నాయుడు.. ప్రధాని మోదీ సహకారంతో మరింత వేగంగా రైల్వే వ్యవస్థ దేశంలో అభివృద్ధి చెందుతోందన్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ ను ఐకానిక్ స్టేషన్ గా తీర్చిదిద్దడానికి ఇప్పటికే 492.69కోట్ల కేటాయింపులు అభివృద్ధి కోసం జరిగినట్టు గుర్తు చేశారు. అతి త్వరలో భోగాపురం విమానాశ్రయం ప్రారంభం కానున్న నేపథ్యంలో విజయనగరం రైల్వే స్టేషన్ పై కూడా కనెక్టివిటీ రద్దీ పెరిగే అవకాశం ఉందని, ఆ దిశగా విజయనగరం రైల్వే స్టేషన్ ను అభివృద్ధి పరిచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, పార్లమెంట్ సభ్యులైన సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, గుమ్మ తనూజ రాణి, సప్తగిరి శంకర్ ఉలక, మహేష్ కశ్యప్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ముఖ్యనాయకుల సమావేశం



**మధురవాడ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మధురవాడ జోన్ సిపిఐ కార్యాలయం పక్క రోడ్ నగర పాలెం వెళ్లే రోడ్డు జంక్షన్ వీధి విక్రయదారుల యూనియన్ స్థానిక కమిటీ సమీపాన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం రాంపల్లి సన్యాసమ్మ .కనితి కనకమహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మధురవాడ జోన్ సమావేశాలు జరగాలని వీధి విక్రయదారులకు పిలుపు నిచ్చారు. వీధి విక్రయదారుల చట్టంలో 39 సెక్షన్లు 18 సౌకర్యాలతో కూడి హక్కులు ఉన్న ఒక విలువైన చట్టం జీ.వీ.ఎం.సీ అధికారి యంత్రాంగం అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలని సూచించారు. రాష్ట్ర హైకోర్టులో ఉన్నతమైన ఆదేశాలు ఏవైతే ఉన్నాయో జిల్లా అధికారి యంత్రాంగం కోర్టువారిచ్చిన ఆదేశాలను వీధి విక్రయదారుల అమలు చేయడంలో యంత్రాంగం తప్పుదో పట్టిస్తుంది అన్నారు. ఉన్నతమైన ఆదేశాలని కోర్టు వారిచ్చిన హక్కులు కాపాడు కోవడం అందుకు అధికారుల వారుతో మన యూనియన్ నుంచి జాయింట్ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధురవాడ ప్రాంత యూనియన్ ఆర్గనైజర్ వీ.సత్యనారాయణ జోన్ నాయకులు రాజకీయ రాజగిరి రమణ స్థానిక కమిటీ చిన్నారి.ఎన్ నర్సింగరావు.జి మహాలక్ష్మి లలిత దేవి రమాదేవి. రేవతి .కొండమ్మ. వీ రూపా పెద్ద ఎత్తున వీధి విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు జిల్లాలో పలు విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న

### : రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అనకాపల్లిప్రతినిధి, నవంబర్ 04, మేజర్‌న్యూస్:** నేడు బుధవారం అనకాపల్లి జిల్లాలో రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలు విద్యుత్ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 9 గంటలకు అనకాపల్లిలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఏర్పాటు చేసిన స్థానిక కార్యక్రమంలో పాల్గొని, 10 గంటలకు ఏపీఈపిడీసీఎల్ సర్కిల్ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10.45 గంటలకు చౌడువాడలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తితో కలిసి సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవం చేసి ప్రజా సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.15 గంటలకు కింతలిలో (33/11 కె.వి) సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.



## కార్తీక పౌర్ణిమ సంధర్భంగా దేవాలయాలు, స్నానఘట్టాలలో భద్రతా ఏర్పాట్లుపూర్తి చేయాలి

### : జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, నవంబరు 4, మేజర్‌న్యూస్:** కార్తీక పౌర్ణమి సంధర్భంగా బుధవారం శివాలయాలు, ప్రముఖదేవాలయాలు, స్నానఘట్టాలు, ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తున్న దేవాలయాలలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి రెవిన్యూ, దేవాదాయశాఖ, పోలీసు, వైద్యశాఖ, మండల అభివృద్ది అధికారులతో దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లపై వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సంధర్భంగా బుధవారం జిల్లాలో గల శివాలయాలు, ప్రముఖ దేవాలయాలు, స్నానఘట్టాలు, ప్రయివేటు వ్యక్తులు నిర్వహిస్తున్న దేవాలయాలలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు.రాంబిల్లి మండలం పంచదార్ల, కశింకోటమండలం సత్యనారాయణ స్వామి వార్ల గిరిప్రదక్షణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని, మంచినీరు, ప్రతి మూడుకిలోమీటర్లకు వైద్య శిభిరం ఏర్పాట్లుచేయాలని తెలిపారు. జిల్లా ఎస్.పి. తుహిన్ సిన్హా మాట్లాడుతూ దేవాలయాల వద్ద బందోబస్తు ఏర్పాటుకు దేవాదాయ శాఖ నిర్వహిస్తున్న దేవాలయాలకు సంబంధించిన సమాచారం పోలీసు శాఖకు అందిస్తున్నారని, దానికి తగినట్లుగా పోలీసు సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్న దేవాలయాలకు సంబంధించిన సమాచారం రావడం లేదని తెలిపారు. తహశీల్దారు, ఎంపిడిఒ, పోలీసు అదికారులు ఆయా దేవాలయాల ధర్మకర్తలతో సమావేశం నిర్వహించి భక్తులు రాక, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రతి దేవాలయం వద్ద సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రతి దేవాలయాలని ప్రవేశ, నిష్క్రమ మార్గాలు విడిగా ఉండాలని, నిష్క్రమణ మార్గాలు ఎక్కువగా ఏర్పాటుచేయాలని తెలిపారు. బోజనం, ప్రసాదం కౌంటర్లు తగినన్ని ఏర్పాటు చేయాలని, తగినంతమంది సిబ్బందిని నియమించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి సుబ్బలక్ష్మి, రెవిన్యూ డివిజినల్ అధికారులు, జిల్లా ఎండోమెంటు అధికారి కె.ఎల్. సుధారాణి, గ్రామ వార్డు సచివాలయాల అధికారి మంజులవాణి, తహశీల్దార్లు, మండల అభివృద్ది అదికారులు, పోలీసు అధికారులు హాజరైనారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సర్దార్‌ఏ 150

### – ఏకతా యాత్ర" రన్ ఫర్ యూనిటీ ర్యాలీ ఘనంగా నిర్వహణ



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా "సర్దార్‌ఏ150 – ఏకతా యాత్ర" రన్ ఫర్ యూనిటీ ర్యాలీని అనకాపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శారదా నది బ్రిడ్జి నుండి సూర్యనారాయణ స్వామి మందిరం వరకు సాగిన ఈ ర్యాలీకి ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా తదితర అధికారులు హాజరయ్యారు.వేలాదిమంది విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ సీఎం రమేష్ మాట్లాడుతూ, దేశ ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన మార్గం యువతకు ప్రేరణనిచ్చేదిగా ఉందన్నారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామంలో ఇలాంటి ఐక్యతా యాత్రలు నిర్వహించడం ద్వారా యువతలో దేశభక్తి, ఐక్యతా భావం మరింతగా పెంపొందుతుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు కలిసి దేశ ఐక్యత కోసం పనిచేయడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ర్యాలీలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, కోట్ని బాలాజీ, సురేంద్ర మోహన్ తదితర కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ ప్రాంతంలో ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్

**పరవాడ, నవంబర్ 4 , మేజర్‌న్యూస్:** స్థానిక సర్కిల్ పరిధిలోని లంకెలపాలెం, మరిడి మాంబ దేవాలయం మరియు వెన్నెలపాలెం సినిమా హాల్ జంక్షన్ ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాఫిక్ డ్రైవ్ ను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరవాడ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు, ఎంవిఐ గోపి కృష్ణ, వుమెన్ ఎస్ఐ మహాలక్ష్మి, ఎస్ఐ కృష్ణరావు లు సంయుక్తంగా పాల్గొని హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, మైనర్ల ద్వారా డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, అలాగే వాహనాల్లో అధిక బరువుతో నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా లంకెలపాలెం జంక్షన్, వెన్నెలపాలెం సినిమా హాల్ జంక్షన్, మరియు పరవాడ ప్రధాన రహదారి ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన డ్రైవర్లపై జరిమానాలు విధించారు.ట్రాఫిక్ భద్రత కోసం ప్రజలందరూ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.



## కిల్కారి యాప్ తో గర్భిణీలకు ఆరోగ్య సూచనలు

### : డి ఐ ఓ చంద్రశేఖర్ దేవ్



**దేవరాపల్లి, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే సమావేశం మంగళవారం డాక్టర్ పూజ్య మేఘన ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి చంద్రశేఖర్ దేవ్ పాల్గొని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అలాగే మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ నివారణకు నీటి నిల్వలు తొలగించాలన్నారు.వ్యాక్సినేషన్ సమిష్టిగా నిర్వహించి రికార్డులు అప్డేట్ చేయాలని చెప్పారు.కిల్కారీ యాప్ ద్వారా గర్భిణీలకు ఆరోగ్య సూచనలు అందుతున్నాయని తెలిపారు.పిల్లల ఆరోగ్యం పై శీతాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఆనంద్, పీహెచ్ఎన్ అప్పల నరస, సూపర్వైజర్ పుష్పరాజ్, హెచ్ వి బి లక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్వాక్రా గ్రూప్ సభ్యుల అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



**రావికమతం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో డ్వాక్రా గ్రూపు సభ్యులందరినీ అక్షరాసులుగా తీర్చిదిద్దాలని ఎండిఓ మహేష్ కోరారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఉల్లాస్ పేరుతో డ్వాక్రా గ్రూప్ అక్షరాసులకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణలో ఆయన మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్ సభ్యులందరూ అక్షరాస్యులుగా మారాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనికోసం అక్షరాస్యులైన డ్వాక్రా గ్రూప్ సభ్యులు సేవ భావంతో వాలంటీర్ గా మారి పదిమంది నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఏపీఎం ఈశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికే 180 మంది వాలంటీర్లను గుర్తించమన్నారు వీరు మూడు నెలల వ్యవధిలో మండలంలో గుర్తించిన 1800 మంది నిరక్షరాస్య డ్వాక్రా గ్రూపు సభ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పేదలకు ఆపద్బంధువు

### – స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ సిరి



**రావికమతం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** నిరుపేదలకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం ఆపద్బంధువు లాంటిదని స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సిరి తెలిపారు. ఈ బ్యాంకు ఖాతా దారుడు కోరుకొండ గణేష్ ఇటీవల చనిపోవడంతో నామిని సూరిబాబుకు ఈ పథకం కింద మంజూరైన రెండు లక్షల రూపాయలు బీమా నగదు మంగళవారం బ్యాంకులో అందజేశారు. ఇ సందర్భంగా మాట్లాడుతూ ఏడాదికి కేవలం 436 రూపాయలు ప్రీమియంతో ఈ పథకంలో నమోదు అవ్వాలని కోరారు అకస్మాత్తుగా కుటుంబ యజమాని కోల్పోయిన నేపథ్యంలో ఈ బీమా పథకం సంబంధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటుందని వివరించారు.




## నేడే ఏడుకొండల శ్రీనివాస కళ్యానానికి సర్వం సిద్ధం



సీతంపేట, మేజర్ న్యూస్ : గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో ఏనాడు కనీవినీ ఎరుగున రీతిలో బుధవారం ఏడుకొండల శ్రీనివాస కళ్యానానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు స్థానిక ఎస్ ఐ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే కల్యాణానికి పెద్ద టెంట్లు ఏర్పాటు చేశారు. వర్షం వచ్చినా పూజకు ఎటువంటి అవాంతరం లేకుండా ఏర్పాట్లున్నాయి. పూజకు కావలసిన సరంజామ సిద్ధం చేశారు. ఉదయం 9గంటలు నుండి 10 వరకు హరికథ, 10గంటలనుండి 11వరకు అన్నమాచార్య కీర్తనలు ఉంటాయి.తదనంతరం పూజలు ప్రారంభ మవుతాయి.

## సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక ఆడిటోరియం కల నెరవేరే వేళ

**– ఎస్‌విడి కళాశాలలో నూతన ఆడిటోరియంకు స్థల పరిశీలన : విద్యార్థులకు ఆధునిక వేదిక కల్పన దిశగా అడుగులు**



**పార్వతీపురం, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** ఎస్‌విడి డిగ్రీ కళాశాలలో సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఆధునిక ఆడిటోరియం కల త్వరలో నెరవేరనుంది. నిర్మాణానికి సంబంధించి ఈ రోజు కీలక ముందడుగు పడింది. మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఆడిటోరియం నిర్మాణానికి అనువైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి కాలేజీ ప్రిన్సిపాల్, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు బృందంగా ఏర్పడి క్షుణ్ణంగా పరిశీలించారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన ఆడిటోరియం బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడేలా, అందరు విద్యార్థులు ఒకేసారి కూర్చునే సామర్థ్యంతో ఉండాలని నిర్ణయించారు. స్థల పరిశీలన సందర్భంగా, గ్రౌండ్ ప్లాన్, ఎంట్రన్స్, పార్కింగ్ మరియు భద్రతా అంశాలను బృందం పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, “మా విద్యార్థులకు సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఒక ఆధునిక వేదిక అవసరం ఎంతైనా ఉంది. స్థల పరిశీలన విజయవంతంగా పూర్తయింది. అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణ పనులను వేగవంతం చేస్తామన్నారు. ఈ నూతన ఆడిటోరియం కళాశాలలో విద్యా ప్రమాణాలను, సాంస్కృతిక కార్యకలాపాలను మరింత మెరుగుపరుస్తుందని విద్యార్థులు, అధ్యాపకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత తదితరులు ఉన్నారు.

## పిట్టలమెట్ట పరిసరాల్లో ఏనుగులు సంచారం

– భయాందోళనలో పిట్టలమెట్ట గ్రామస్తులు

– పంట పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్న రైతులు...

– పామాయిల్ తోటల్లో సేదదీరుతున్న కరిరాజులు



**గరుగుబిల్లి, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పిట్టల మెట్ట గ్రామ పరిస రాల్లో మంగళ వారం ఏనుగులు సంచరిస్తు న్నాయి. దీంతో పిట్టల మెట్ట, నాగూరు, ఖడ్గ వలస, సంతోషపురం పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.గడిచిన కొద్ది రోజుల నుంచి కొమరాడ, జియ్యమ్మ వలస ,మండలాల పరిధిలోని ఆయా గ్రామాల పరిసరాల్లో సంచరించిన ఏనుగుల గుంపు మండల పరిధిలోని పిట్టలమెట్ట, నాగూరు గ్రామ పరిస రాల్లోకి ఆది వారం ప్రవేశించాయి. అనంతరం పంట పొలాల్లో సంచరించాయి. అయితే ప్రస్తుతం పిట్టలమెట్ట గ్రామ పరిసరాల్లోని అంబటి రామ కృష్ణ, అంబటి సర్వారాయుడు పామాయిల్ తోటల్లో సంచరిస్తుం డడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో సంచరి స్తున్న ఏనుగులు గుంపు పంటలను పాడు చేస్తుండడంతో రైతులు ఆవేద న వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే ఈ ప్రాంతం నుంచి ఏనుగులను తరలిం చేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంబటి రామకృష్ణ పేర్కొన్నారు.

## జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన పాలకొండ జిల్లా సాధన సమితి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ జిల్లా సాధన సమితి పాలన సౌలభ్యానికి అనుగుణంగా ఉన్న పాలకొండ రెవెన్యూ డివిజన్ జిల్లా చేయాలని కోరుతూ జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ను నిమ్మాడ లో క్యాంప్ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ పాలకొండ ఇన్చార్జి పడాల భూదేవి సమక్షంలో పాలకొండ జిల్లా సాధపాలకొండ ప్రతినిధి బృందం కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఈ మధ్యకాలంలో జరిగిన పోరాటాలను మరియు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన ప్రక్రియలో వినిపిస్తున్న అంశాలను ఆ దృష్టిలో పెట్టగా రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి ఆ విధంగా లేదని ఇప్పటికే శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలో ఉన్న పెద్ద జిల్లాలో ఒకటని అందువల్ల పాలకొండను శ్రీకాకుళంలో కలపడానికి అవకాశం ఉన్న అవకాశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తానని జిల్లా సాధన సమితికి హామీ ఇచ్చారు. బొబ్బిలి నియోజకవర్గం వారు పార్వతిపురం జిల్లాలలో కలపాలని కోరుతున్న నేపథ్యంలో పార్వతీపురం లో ఉన్న పాలకొండ నియోజకవర్గాన్ని శ్రీకాకుళం జిల్లాలో కలపాలని విజ్ఞాపించడం జరిగినది అవకాశం ఉంటే ప్రయత్నిస్తానని మంత్రి తెలిపారు. సాధన సమితి జిల్లా అధ్యక్షులు బుడితి అప్పలనాయుడు సమితి ట్రెజరర్ సభ నానాజీ,తుమ్మ కొండ శంకర్రావు, తుమ్మగుంట శంకరరావు.రుంకు రామకృష్ణ,నందాన సుధాకర్, కడగల రమణ,వెన్నప్పు వెంకట రమణ, పైల అక్కల నాయుడు, 8.జల్లు నారాయణరావు.కిమిడి రామమూర్తిఖండాపు ప్రకాశ్11దువ్వాడ గణేష్ ,గుమ్మడి గోవిందరావు, దుంపల రమేష్,శివ్వాల గణపతి,రుంకు శ్రీను, అల్లిన శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

### ఆర్టీసీ బస్ ఢీకొని విశ్రాంతి ఉపాధ్యాయులకు తీవ్ర గాయాలు



**మక్కువ, నవంబర్ 4, (మేజర్ న్యూస్) :** ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాదంలో విశ్రాంతి ఉపాధ్యాయునికి తీవ్ర గాయాలు అయినాయి. వివరాల్లోకెళ్తే.. మక్కువ నాలుగు రోడ్ల జంక్షన్లో దుగ్గేరు సాలూరు ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో మక్కువ గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు ఆకుల తవిటి నాయుడుకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఆయనకు ఎడమ కాలు నుజ్జునుజ్జయింది. మెరుగైన చికిత్స కోసం విజయనగరం తరలించారు. పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముస్తాబవ్వండి .. మంచిగా చదువుకోండి : ఎంపిడిఓ మిశ్రా



**సీతంపేట నవంబర్ 4 మేజర్ న్యూస్ :** సీతంపేట, ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు) కు మన్యం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఎంపీడీవో బిబి మిశ్రా డెప్యూటీ ఎంపిడిఓ రామకృష్ణ ఆకస్మికంగా సందర్శించారు. పరిసరాలు పరిశుభ్రత ను పాటించాలని, టాయిలెట్స్ పరిశీలించారు ప్రతి దినం టాయిలెట్స్ ఉపయోగించిన తర్వాత, భోజనం ముందు హ్యాండ్ వాష్ చేసుకోవాలని సూచించారు, అనంతరం వంటగదిని, స్టోర్ రూమ్ ను, భోజనశాలను సందర్శించారు. విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, ముస్తాబు కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తలకి నూనె రాసుకుని దువ్వుకొని పౌడర్ రాసుకొని, ఉతికిన బట్టలు వేయాలని, చేతుల కాళ్ళ గోళ్లను కత్తిరించుకోవాలని అందంగా తయారవ్వాలని చెప్పారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి చంద్రరావుబిఎం ఈ ఓ 2సూర్యచంద్ర రావు, వార్డెన్ గాసయ్యఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పల్లె నుండి ఢిల్లీ వరకు
## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అరసాడ విద్యార్థిని ఎంపిక



**బలిజిపేట, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** మండలంలో అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. వినీత జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు స్టాండ్ బై ప్లేయర్ గా ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయులు పి ఈశ్వరరావు వ్యాయామ ఉపాధ్యాయులు పి బాలకృష్ణ తెలియజేశారు ఇటీవల జరిగిన మండల డివిజన్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్ర జట్టుకు ఎంపికైన వినీత శుక్రవారం నుండి సోమవారం వరకు కొవ్వూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపినందుకు జాతీయ స్థాయి పోటీలకు జట్టులో స్థానం సంపాదించినట్లు తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వినీతను అభినందించారు జాతీయ జట్టుకు ఎంపికైన వినీత మాట్లాడుతూ చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా ఏడాది నుండి పాఠశాల సమయానికి ముందు తరువాత పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయులు గణపతి మాస్టారు ప్రస్తుత వ్యాయామం ఉపాధ్యాయులు బాలకృష్ణ మాస్టారు ఆటలో శిక్షణ ఇచ్చారని వారి సూచనలు మేరకు ఆటలో మెలకువలు నేర్చుకొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలియజేసింది విజయానికి దోహదపడిన ఉపాధ్యాయులకు మిత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెర్లాంలో ఘనంగా జన విజ్ఞాన వేదిక సైన్స్ సంబరాలు



**తెర్లాం, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక వారు ఏర్పాటు చేసిన సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ పోటీలలో 8 9 10 తరగతిలో చదువుతున్న విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ పరీక్షకు అన్ని ప్రభుత్వ పాఠశాల నుండి మండల స్థాయిలో జరుగు చెకుముకి టాలెంట్ పరీక్షకు ముగ్గురు వంతున 30 మందిని పరీక్షకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో నందిగాం ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ పాట వాలను ప్రదర్శించి ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారు. అదే విధంగా ద్వితీయ బహుమతి కింద కాగాం ఉన్నత పాఠశాల విద్యార్థులు దక్కించుకున్నారు. వీరందరికీ యుటిఎఫ్ ఏపీటీఎఫ్ వారు గెలుపొందిన విజేతలకు మెమొంటోలు మెరిట్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి టు ఆర్ .పాపారావు మాట్లాడుతూ ఇలాంటి ప్రయోగాలు ద్వారా ప్రజలకు అనేక రకాలుగా మూఢనమ్మకాలను తొలగించేందుకు చేసిన ప్రయత్నం హర్షదాయకమన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి చంద్రమౌళి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ద్వారా మూఢనమ్మకాలను తొలగించే విధంగా విద్యార్థులు పలు ప్రయోగాల ద్వారా వివరించడం జరిగిందన్నారు అలాగే జన విజ్ఞాన వేదిక సభ్యులు చప్ప నాగేశ్వరరావు మాట్లాడుతూ పిల్లల్లో విద్యార్థుల్లో ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించేందుకే

## ప్రథమ స్థానంలో నందిగం పాఠశాల విద్యార్థులు

జనవిజ్ఞాన వేదిక అనేక రకాల ప్రయోగాల ద్వారా ప్రజల కు మూఢనమ్మకాలను పారద్రోలేందుకు జన విజ్ఞాన వేదిక ఒక వేదిక అయిందని ఆయన తన మనసులో మాట వివరించారు.

అదేవిధంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎమ్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో తమ ప్రతిభ ను వెలికి తీసేందుకు జనవిజ్ఞాన వేదిక మండల స్థాయిలో నిర్వహించే ఈ చెకుముకి టాలెంట్ పరీక్షను విజయవంతం చేసేందుకు వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక పైన పలు రకాల సూచనలు సలహాలు అందించారు అలాగే జన విజ్ఞాన వేదిక సభ్యులు చంద్రమౌళి తోపాటు ఏటీఎఫ్ మండల అధ్యక్షులు గర్భపు మునిస్వామి మాట్లాడుతూ సైన్స్ ద్వారా ప్రజలకు అనేక రకాలుగా ఉన్న మూఢనమ్మకాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించే విద్యార్థుల ప్రయోగాలు అందరికీ ఆణిముత్యాలుగా కనిపించాయన్నారు. కార్యక్రమంలో వీరితోపాటు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి చంద్రమౌళి కార్యవర్గ సభ్యులు రామకృష్ణ అరుణకుమార్ రామారావు జన విజ్ఞాన వేదిక సభ్యులు చెప్ప నాగేశ్వరరావు జి చంద్రమౌళి యుటిఎఫ్ మండల అధ్యక్షులు గర్భాపు మునిస్వామి ప్రధాన కార్యదర్శి. బి.శంకర్రావు లు పాల్గొన్నారు.

**విజేతలకు బహుమతులు ప్రధానం :** ప్రథమ స్థానం గెలుపొందిన విజేతలకు నందిగాం పాఠశాల విద్యార్థులు జి.భార్గవ నాయుడు నికిత్ పి.ఉమామహేష్లకు యుటిఎఫ్ సంఘం తరపున మెమొంటోలు పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు అందరికీ ప్లాన్షన్ అందించారు ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంఎస్ మండల విద్యాశాఖ అధికారి 2 ఆర్ పాపారావు చేతుల మీదుగా బహుమతులు అందించారు కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి మునిస్వామి జి శంకర్రావు సిహెచ్ రమణ మాస్టారు జి అప్పలనాయుడు జనవిజ్ఞాన వేదిక సభ్యులు చప్ప నాగేశ్వరరావు జి చంద్రమౌళి ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సైన్స్ పోటీల్లో ఏపీ మోడల్ స్కూల్ అదరహో !

**మెరకముడిదాం, నవంబర్ 4 మేజర్ న్యూస్ :** ప్రతిభకు, బుద్ధి కుశలతకు పట్టం గట్టే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలలో గర్భాం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు విశిష్ట ప్రతిభను కనబరిచారు. చదువు లోనే కాదు ఆటల్లోనూ మేమున్నామని కళలు, క్రీడలు పట్ల తమకున్న ప్రతిభ ను చాటారు. మరోసారి మోడల్ స్కూల్ పేరును అందరికీ తెలిసేట్టట్లుజేశారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో



మండల స్థాయిలో 9 పాఠశాలలు మధ్యన జరిగిన ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలలో గర్భాం ఏపీ మోడల్ స్కూల్ జట్టు విజేతగా నిలిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. మండలంలో 9 ఉన్నత పాఠశాలల, ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థులు 13 జట్లుగా ఏర్పడి ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్ మరియు టి ధర్మశ్రీనులు హాజరయ్యారు. వీరి సమక్షంలోనే పోటీలు నిర్వహించి గర్భాం మోడల్ స్కూల్ జట్టును విజేతగా ప్రకటిం చారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికా రులు చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రథమ స్థానం పొందిన ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయిలో జరుగనున్న చెకు ముకి పోటీల్లో ఈ జట్టు పాల్గొనబోతున్నట్లు జన విజ్ఞాన వేదిక బాధ్యులు రఘునాథరాజు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, జన విజ్ఞాన వేదిక బాధ్యులు రఘునాథరాజు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మండల చిన్న వెంకటప్పలనాయుడు,మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంబంగి.తిరుపతిరావు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు,డి భూపతి, రమణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల ఆధ్యాత్మిక సౌరభం..

## – పతివాడ భవానీ పీఠానికి కోట్ల ఆర్థిక సాయం

**పూసపాటిరేగ, నవంబరు 4, మేజర్ న్యూస్ :** భక్తి భావంతో పాటు ఆధ్యాత్మిక సంపద లక్ష్యంగా కోట్ల తన సొంత సొమ్ముతో ఆర్థిక సహకారాన్ని అందిస్తూ ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలతో పాటు మానవీయకోణంలో పలువురికి హార్దిక భరోసా కల్పిస్తూ జనసేన నాయకుడు కోట్ల అండగా నిలుస్తున్నారు. అందులో భాగంగా తాజాగా పతివాడ భవాని పీఠం నిర్మాణానికి గాను మంగళవారం తన వంతు ఆర్థిక సాయంగా రూ.30 వేలు అందించి జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇప్పటికే పలు హిందూ దేవాలయాల నిర్మాణాలకు గాను తన సొంత సొమ్మును వెచ్చించి లక్షలాది రూపాయలను అందించారు. అతి భారీ మొత్తంలో కీలుగు పేట, తాళ్ల పేట, పూసపాటి రేగ జానకి రామాలయాలకు కోట్ల రఘు ఆర్థిక విరాళాలను అందించారు అదే విధంగా కొప్పెర్ల జాతరోత్సవాలకు భక్తుల సదుపాయాల నిమిత్తం లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహకారం అందించగా, కందివలస సాయిబాబా ఆలయ భోజనాల నిమిత్తం గురు పౌర్ణమి పర్వదినాన ప్రతి ఏట లక్ష రూపాయలు విరాళాన్ని అందజేస్తుండగా, ప్రతి నెల సాయిబాబా గుడి దర్శనానికి వచ్చిన భక్తుల నిమిత్తం అన్నదానం కోసం ఆ నెలలో భక్తుల



భోజనాలకు అయ్యే ఖర్చులను కూడా రఘు భరిస్తూ వస్తున్నారు. వీటితో పాటు తన జన్మ స్థలమైన కొవ్వాడ పంచాయతీకి సంబంధించిన నిరుపేద లకు పెళ్లిళ్ల నిమిత్తం 25000 చొప్పున అందజేస్తూ వస్తుండగా ఎవరైనా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు చనిపోతే వారి దహన ఖర్చులు నిమిత్తం 10,000 ఆర్థిక సాయం చేస్తూ వస్తున్నారు. నీలిమారులు నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడే నిరుపేదలకు కూడా హార్దిక సాయం చేస్తూ రఘు తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు.

# పేదింట మెరిసిన క్రీడా యువ రత్నం

## రాష్ట్ర ఉత్తమ సెట్టర్‌గా నవదీప్ ప్రతిభ

## జాతీయ స్థాయికి ఎంపికైన భోగాపురం విద్యార్థి




**భోగాపురం, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** ఒకవైపు క్రమశిక్షణతో చదువు, మరోవైపు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడా నైపుణ్యం ఆ విద్యార్థి సొంతం. భోగాపురం మండలం శ్రీ కొమ్మూరు అప్పడుదొర కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న నవదీప్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక య్యాడు. అండర్ 17 విభాగంలో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్ర ఉత్తమ సెట్టర్ అవార్డును అందుకున్నాడు. ఈ నెలాఖరున ఉత్తరప్రదేశ్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు వెళ్లనున్న ఈ విద్యార్థి భోగాపురం మండలం రామచంద్రపేట గ్రామం. పేదింటిలో పుట్టి క్రీడా మణిరత్నమైన ఈ విద్యార్థి జాతీయస్థాయిలో అద్భుత ప్రతిభ సాధించి తిరిగి రావాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపక సిబ్బంది ఆకాంక్షించారు.

## సప్తధాన్యాంకుర కషాయం తయారీపై

# రైతులకు అవగాహన




**బాడంగి, నవంబర్ 4 (మేజర్ న్యూస్) :** బాడంగి గ్రామంలో రైతులు కె.అప్పలస్వామి, స్వాతి వారి పొలాల్లో మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్‌టు వై.సత్యనారాయణ ఆధ్వర్యంలోసప్తధాన్యాంకుర కషాయాన్ని రైతులతో కలిసి సామూహికంగా తయారు చేశారు. పెసలు, మినుములు, నువ్వులు, కందులు, బొబ్బర్లు, గోధుమలు, సెనగలు, ఉలవలను నానబెట్టి మొలకలు వచ్చిన తర్వాత రుబ్బి, ఆవు మూత్రం కలిపి కషాయాన్ని సిద్ధం చేశారు. ఇది మొక్కల పెరుగుదల, గింజ నాణ్యత, మెరుపు పెంపునకు ఉపయోగకరమని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో ఐసిఆర్‌పి టీ.రామలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

# కంటి ఆరోగ్యం పట్ల తస్మాత్ జాగ్రత్త



**చీపురుపల్లి నవంబర్ 4 మేజర్ న్యూస్ :** కంటి వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డి.ధర్మరాజు అన్నారు. మంగళవారం మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో సంయుక్తంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం వద్ద నిర్వహించిన మెగా నేత్ర వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేంద్రియాణం నయనం ప్రధానం అనే పెద్దల నానుడికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ కంటిచూపు భద్రతను పాటించాలని, స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నేత్ర పరీక్షలు నిర్వహించగా సుమారు 150 మందికి పరీక్షలు నిర్వహించి 32 మందికి శస్త్ర చికిత్సలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, విజయ నగరంలోని పుష్పగిరి ఆసుపత్రి కంటి వైద్య సిబ్బంది ద్వారా శస్త్ర చికిత్సలు జరిపి అవసరమైన కంటి అద్దాలు కూడా పంపిణీ చేస్తున్నట్టు ఆయన వివరించారు. శస్త్ర చికిత్సలు అవసరం లేని వారికి అవసరమైన కంటి అద్దాలను కూడా వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు పంపిణీ చేయనున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్, మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బివి గోవింద రాజులు, పుష్పగిరి ఆసుపత్రి పిఆర్‌ఓ నాగరాజు వైద్య సిబ్బంది, సంస్థ ప్రతినిధి ప్రసాద్ రావు పాల్గొన్నారు.

## రైతు సంఘం 9వ మహాసభలు విజయవంతం చేయండి



**తెర్లాం నవంబర్ 4 మేజర్ న్యూస్ :** ఈ నెల 9న ఎస్.కోటలో జరుగు తున్న రైతు సంఘ మహాసభలో విజయవంతం చేయాలని జిల్లా రైతు సంఘ అధ్యక్షులు సింగిరెడ్డి గోపాలం కోరారు. మంగళవారం లోచర్ల గ్రామంలో జరుగు రైతు సంఘ మండల సమావేశంలో అందుకు సంబంధించి గోడ పత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు పక్కనపెట్టి రైతాంగాన్ని నిలువెత్తు న ముంచేస్తుందని ఏకరువు పెట్టారు .అలాగే రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వ్యవసాయం గిట్టుబాటు ధర లేదని రైతులు పాల ఉత్పత్తికి సిద్ధమైన అక్కడ కూడా రైతు దగా పడుతున్నాడని ఆయన తమ ఆవేదన వ్యక్తం చేశారు .హెరిటేజ్ విశాఖ లాంటి సంస్థలు రైతు దగ్గర నిలువు దోపిడీ చేస్తున్నాయని లీటర్ నీరు కంటే తక్కువ ధరకు పాలను కొనుగోలు చేస్తుండడం వల్ల దానికైనా ఖర్చు కూడా రైతుకు రావడంలేదని తీవ్రంగా విమర్శించారు. అందుకు ఈనెల 9న ఎస్ కోటలో జరుగు తున్న 9 వ రైతు సంఘ మహాసభలను విజయవంతం చేసేందుకు రైతులు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెర్లాంమండల రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ప్రకటించారు. అధ్యక్షుడిగా పెంకి శంకర్రావు కార్యదర్శి ముఖ్య అనంతరం కోశాధికారి పి ధనంజయ్ ఐదుగురు కమిటీ సభ్యులతో ఎన్నుకున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు రెల్లివలస విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు



**పూసపాటిరేగ, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** రాష్ట్రస్థాయి సబ్ జూని యర్ కబడ్డీ పోటీలకు రెల్లివలస జడ్పీ ఉన్నత పాఠ శాలకు చెందిన బాలికలు అర్హత సాధించినట్లు జడ్పీ ఉన్నత పాఠశాల కు చెందిన ప్రధాన ఉపాధ్యా యులు బలివాడ శంకర్రావు తెలిపారు. పాఠశాలకు చెందిన ఇజ్జురోతు హరిత, హరిణి కబడ్డీ సబ్ జూనియర్ పోటీలలో అర్హత సాధిం చగా, హరిత పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి ఎంపికలకు అర్హత సాధించగా, నెట్ బాల్ పోటీలలో పాఠశాలకు చెందిన కరుబజ్జు ప్రశాంతి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఎంపికైన విద్యార్థినులు ఈనెల ఏడు నుంచి మూడు రోజులపాటు కర్నూలు జిల్లా మంత్రాలయంలో పోటీలకు పాల్గొని రాష్ట్ర స్థాయిలో కూడా విజేతలుగా నిలుస్తారన్న ఆశాభావాన్ని ప్రధానో పాధ్యాయులు శంకర్రావు, ఉపాధ్యాయ సిబ్బంది వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 'చెరుకూరి'



**విజయనగరం టౌన్ , నవంబరు 4, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్య క్షులు పదవి విజయనగరం జిల్లా వాసి చెరుకూరి నాగ రాజు (కుంకాల పండు)ను వరించింది. విజయనగరం జిల్లాలో ప్రముఖ పూజాసామాగ్రి వ్యాపారవేత్తగా, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా చెరుకూరి అందరికి సుపరిచితులు. మంగళవారం స్థానిక మెసానిక్ టెంపుల్ వద్ద జరిగిన అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. అభినందన సభలో చెరుకూరి నాగరాజు మాట్లాడుతూ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వైశ్యులకు అండగా ఉంటానని అన్నారు. పేద, మధ్య తరగతి సభ్యులందరికి మేలు జరిగే విధంగా చూస్తానని అన్నారు. సంఘం బలోపేతం చేయుటకు కృషి చేస్తానన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, కార్యదర్శి జి.రామ్మోహనరావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చెరుకూరి నాగరాజుకు జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆలవెల్లి శేఖర్, డిమ్స్ రాజు, సముద్రాల నాగరాజు, జాయింట్ సెక్రటరీ పూసర్ల సాయి, హనుమాన్ శెట్టి నానాజీ, యువజన సంఘం అధ్యక్షులు ఆరిశెట్టి సంధీప్, కార్యదర్శి రాకేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

# మత సామరస్యంతో మెలగాలి : ఎమ్మార్వో సులోచన రాణి



**మెరకముడిదాం, నవంబర్ 4 మేజర్ న్యూస్ :** మండలంలో గల బైరిపురం గ్రామంలో గర్భాం రెవిన్యూ పరిధిలో ఇరు మతస్థులు మధ్య వచ్చిన సమస్య పై రెవెన్యూ అధికారి ఎ.సులోచన రాణి, సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ లు స్పందించారు. బైరిపురం గ్రామస్తులు ఇచ్చిన పిర్యాదు మేరకు మంగళ వారం ఇరు మతస్థుల మధ్య సంఘీభావం కుదిర్చారు. గర్భాం రెవెన్యూ లో ఉన్న స్థలంలో ఇటీవల గ్రామానికి చెందిన క్రైస్తవ మతస్థులు సమావేశ మందిరాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే ఈ సమావేశ మందిరంలో రాత్రి వేళల్లో అధిక శబ్దంతో మైక్ సెట్లను వేస్తున్నారని దీంతో గ్రామస్థులు, విద్యార్థులు శబ్ద కాలుష్యం తో ఇబ్బంది పడుతున్నట్లు తెలియ జేశారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు చదవలేకపోతున్నారని, రైతులు పొలాల్లో కష్టపడి వచ్చి రాత్రి వేళల్లో ఈ శబ్ద కాలుష్యం వలన నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, అనుమతి లేని స్థలంలో గ్రామ నడిబొడ్డున ఈ సమావేశ మందిరాన్ని నిర్మించి నందున, బైరిపురం మరియు కొత్త వీధి గర్భాం గ్రామస్థులు కొంతమంది మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం రెవిన్యూ అధికారి ఆకుల సులోచన రాణి, బైరిపురం వీఆర్వో మరియు బుధరాయవలస ఎస్సై జె.లోకేష్ కుమార్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న ఇరుపక్షాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తు లంతా మతసామరస్యాన్ని పాటించాలని, అందరూ కలిసిమెలిసి మెలగాలని ఎమ్మార్వో, ఎస్సైలు సూచించారు. బుధరాయవలస ఎస్సై జె. లోకేష్ కుమార్ మాట్లాడుతూ అధిక శబ్దాలతో మైక్ సెట్లను వేయరాదని, మైక్ సెట్‌లు వేసేందుకు అనుమతులు తప్పనిసరి అని అన్నారు.

# ఎన్ఎస్ఎస్ శిబిరంలో చర్మ వ్యాధులపై అవగాహన




**పూసపాటిరేగ, నవంబరు 4, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా శిబిరం (ఎన్ఎస్ఎస్) లో భాగంగా. పేరాపురం పంచాయతీలో పలు సామాజిక కార్యక్రమాలు విద్యార్థులతో కలిసి కొనసాగుతూనే ఉన్నాయి. ఈ శిబిరం నాలుగో రోజైనా మంగళవారం చర్మవ్యాధి రుగ్మతలపై ప్రముఖ శర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ అలమండ సురేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. చర్మ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, చర్మవ్యాధులు సంభవిస్తే ఎటువంటి నివారణ చర్యలు చేపట్టాలన్న దానిపై ప్రజలకు వైద్య నిపుణులు సురేష్ అవగాహన కల్పించారు. వ్యాధి సోకిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద హనుమంతరావు, ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్, పంచాయతీకి చెందిన గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రేగ సర్పంచ్ మరణం పార్టీకి తీరని లోటు ఎంపీపీ శ్రీనివాస్



**లక్కవరపు కోట, నవంబర్ 4 (మేజర్ న్యూస్) :** మండలంలోని రేగ గ్రామం పంచాయతీ ప్రెసిడెంట్‌గా వున్నా రావాడ నీలకంఠం అనా రోగ్యం కారణంగా గత కొంత కాలంగా ఇబ్బంది పడుతూ మంగళ వారం మారణిం చడం జరిగింది. ఈ సందర్భంగా అయన మృతి పట్ల పలువురు వైసీపీ నాయకులు సంతా పం తెలియజేసారు. ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు మంగళవారం రేగ గ్రామం వెళ్లి అయన పార్థివ దేహానికి నివాళులు అర్పించీ కుటుంబం సభ్యులకు ధైర్యం చెప్పారు. వైసీపీ పార్టీ కుటుంబంకీ అండగా ఉంటుంద న్నారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతు మృతుడు నీల కంఠం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో అనంతరం వైసీపీ పార్టీ లో వుంటూ ప్రజలకు సేవ చేయాలని నిరంతరం ప్రయత్నం చేసే వారని సర్పంచ్ గా నాలుగున్నర ఏళ్ళ గ్రామాబి వృద్ధకి కృషి చేసారని అనారోగ్యం రూపంలో అయన మృతి చేదండి దురదృష్టంగా పేర్కొన్నారు అయన లేని లోటు పార్టీ కీ పూడ్చ లేనిది అని ఇటు వైసీపీ పార్టీకి అలాగే అతను సర్పంచ్ గా వున్నా గ్రామానికి తీరని లోటు అని అన్నారు ఎంపీపీతో పాటు రేగ సర్పంచ్ గణేష్ ఇతర గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసిలు పాల్గొన్నారు. నీల కంఠం అంతిమ క్రియలు బుధవారం జరుగుతాయి అని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఘనంగా కొట్యాడ సర్పంచ్ నూతన గృహ ప్రవేశ వేడుక పాల్గొన్న మాజీ మంత్రి బొత్స మాజీ ఎంపీ ఎమ్మెల్యేలు



**లక్కవరపు కోట, నవంబర్ 4 (మేజర్ న్యూస్) :** మండ లంలోని కొట్యాడ గ్రామ సర్పంచ్ కొట్యాడ దేవి వైసీపీ నాయకులు మహేష్ దంపతులు నూతనం గా నిర్మించు కున్న గృహ ప్రవేశ వేడుక మంగళవారం కొట్యాడ గ్రామం లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకల్లో వైసీపీ పార్టీ మాజీ మంత్రి ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ మాజీ విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యన్నారాయణ మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ ముఖ్య నాయకులు నెక్కల నాయుడు బాబు ఇతర మండలాల ఎంపీపీలు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.కోట మండల కేంద్రంలో బీజేపీ నాయకుల ప్రవాస యోజన ప్రచారం



**లక్కవరపుకోట, నవంబర్ 4 (మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఎల్.కోట మండల అధ్యక్షులు కోన మోహన్ రావు అధ్యక్షతన ప్రవాస యోజన ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఎల్ కోట లోఇంటింటా తిరిగి, ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంట స్వదేశీ అనే నినాదం కలిగిన స్టిక్కర్లను ప్రతి ఇంట అంటించి అక్కడ ఉన్న ప్రజలకు స్వదేశీ వస్తువుల పై అవగాహన కల్పించి స్వదేశీ వస్తువులు వాడకం ద్వారా దేశంలో ఆర్థిక అభివృద్ధి ఎలా పెరగు తుందో వివరించారు దేశం లో తయారయ్యే వస్తువులనే కొనాలని ఈ విదంగా మీ దేశ భక్తి ని చాటుతూ దేశభివృద్ధిలో బాగుస్వాముల కావాలి అని నినదించారు. ఎల్.కోటలో మోహన్ రావు సమక్షంలో జరిగిన సమావేశంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలి అని ఎటువంటి ఎన్నికలు వచ్చినా బీజేపీ పార్టీకి కేటాయించిన సీట్లలో గెలుపొందాలని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లెంక చంద్రావు, పార్టీ సీనియర్ నాయకులు జి సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు సిహెచ్. అప్పారావు, మండల కార్యదర్శి ఎస్ కిరణ్, ఎస్ నరసింహారావు, ఎం.శ్రీను, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దొడ్డి సూర్యారావు పాల్గొన్నారు.

## గ్రామాల్లో శానిటేషన్ పక్కాగా నిర్వహించాలి



**బొబ్బిలి, నవంబర్ 04, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో శానిటేషన్‌ను పక్కాగా నిర్వ హించారని జిల్లా పరిషత్ సిఈఓ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బొబ్బిలి మండలంలో గొర్లె సీతారాంపురం గ్రామంలో నిర్వహించిన వాటర్ ట్యాంక్ క్లీనింగ్ క్లోరినేషన్ పరిశీలించారు. అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్ గురించి ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. తడి చెత్త పొడి చెత్త ప్రతిరోజు తీసుకెళు న్నారో లేదో అడిగి ఉన్నారు. అనంతరం చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలిం చారు. వారి వెంట స్థానిక ఎంపీడీవో రవికుమార్, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రీన్ అంబాసిడర్లు ఉన్నారు.

# ప్రజల ఆందోళనను అర్థం చేసుకోండి..

### – మెంటాడ మండలాన్ని ఈ జిల్లాలోనే కొనసాగించండి – జిల్లా అధికారులకి కూటమి నేతలు వినతి



**విజయనగరం టౌన్, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** ఒక నియోజకవర్గంలో ఉన్న మండలాలన్నీ ఒకే రెవెన్యూ డివిజన్ లోనూ, ఒకే జిల్లాలోనూ ఉండాలన్న ప్రభుత్వ నిర్ణయంతో మెంటాడ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతు న్నారని అధికార కూటమి ప్రభుత్వ మండల నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ, మెంటాడ మండలం సాలూరు నియోజకవర్గంలో ఉన్నప్పటికీ రెవెన్యూ డివిజన్ల నిబంధనలతో మన్యం జిల్లా పార్వతీపురంలో వీలనం చేస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు. మెంటాడ మండలాన్ని విజయనగరం జిల్లాలోనే కొనసాగించాలని మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో పాటు ప్రజా సంఘాల నాయకులు మంగళవారం జిల్లా కలెక్టరేట్ గాంధీ విగ్రహం వద్ద నినదించారు. ఈ మేరకు కూటమి నాయకులు జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందచేశారు. అనంతరం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకట రావు మీడియాతో మాట్లాడారు.

పరిపాలనా సౌలభ్యం కోసమని గత వైసీపీ ప్రభుత్వం 2022లో మెంటాడ మండలాన్ని మన్యం జిల్లాలో విలీనం చేయాలని తలంచినప్పటికీ, ప్రజలంతా ఐక్యంగా పోరాడడంతో మెంటాడను విజయనగరం జిల్లాలోనే కొనసాగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. అయితే తమ కూటమి ప్రభుత్వం ఇప్పుడు రెవెన్యూ డివిజన్లు, జిల్లాల మార్పులు పై చర్యలు చేపట్టిన నేపథ్యంలో మెంటాడ మండలం సాలూరు నియోజకవరంలో ఉండడంతో రెవెన్యూ డివిజన్ మార్పుతో పాటు మన్యం జిల్లాలో విలీనం చేయనుందని పత్రికల్లో వార్తా కథనాలు వస్తున్నాయన్నారు.

దీంతో మెంటాడ మండల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, ప్రజల ఆకాంక్షలను గుర్తించి కూటమి నాయకులుగా తామంతా జిల్లా అధికారులకు వినతి పత్రం ఇచ్చామని అన్నారు. ముప్పై కిలోమీటర్ల దగ్గరలో ఉన్న విజయనగరం నుంచి మెంటాడ మండలాన్ని 90 కిలోమీటర్ల దూరాన ఉన్న మన్యం జిల్లాలో కలిపితే తమ ప్రాంత భవిష్యత్ తరాల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని కూటమి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 2022 మాదిరిగానే మండలంలోని అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, యువజన, కర్షక, కార్మిక, ఉద్యోగ సంఘాల నాయకులతో ఐక్య కార్యాచరణతో తమ మండల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చలుమూరి వెంకట రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మెంటాడలో జేఏసీ సమావేశా న్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గెద్ద అన్నవరం, రాయిపల్లి రవి, గొర్లి ముసలి నాయుడు, జనసేన నాయకులు సబ్బవరపు రాజశేఖర్, చింత కాశీ నాయుడు, బీజేపీ నాయకుడు మన్నెపురి అప్పలనాయుడు, ఎంపీటీసీ ఎర్రి నాయుడు, రెడ్డి రాజగోపాల్, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలోనే కొప్పల వెలమలకు ప్రాధాన్యం





### -రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు

**బాడంగి, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో తొలి నుంచి కొప్పుల వెలమలకు గుర్తింపు, ప్రాధాన్యత ఇచ్చిందే తెలుగుదేశం పార్టీ అని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు. ఆయన చర్వని ద్వారా సూర్యప్రతినితో మాట్లాడుతూవిజయవాడ బీసీ భవన్‌లో మంగళవారం ఉదయం రాష్ట్ర మంత్రి ఎస్.సవిత ఆధ్వర్యంలో ఆదరణ-3 అమలుపై కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లతో సమావేశం జరిగిందని. ఈ సమావేశంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి.కుమార్, తాను డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడును, మరియుమిగతా డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఆదరణ-3 అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే మంత్రి దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. కొప్పుల వెలమ విద్యార్థులకు విదేశీ విద్య పథకం అమలు చేయాలని, బీసీ కార్పొరేషన్ రుణాల్లో కొప్పుల వెలమలకు సింహభాగం కేటాయించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో కొప్పుల వెలమల సామాజిక భవనానికి ఆర్థిక సహాయం అందించాలని, ఆదరణ-3 పథకం అమలులో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను భాగస్వామ్యం చేయాలని కోరారు. రాష్ట్రంలో కొప్పుల వెలమలు 72 నియోజకవర్గాల్లో ఉన్నారని, ఆదరణ-3 పథకంతోపాటు ఇతర ప్రభుత్వ పథకాలలో దామాసా ప్రకారం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పై విషయాలన్నింటికి మంత్రి సవిత సానుకూలంగా స్పందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం బీసీలకు తగిన గుర్తింపు ఇవ్వడంతోపాటు వారి సంక్షేమం, అభివృద్ధికి చిత్తశుద్ధిగా పనిచేస్తుందన్నారు. వారి కోసం ఇప్పటికే వందల కోట్లు ఖర్చు చేసిందని గుర్తు చేశారు నాట్లు ఆయన తెలిపారు.

## ఆధ్యాత్మిక చింతనలో బంగార్రాజు ఒక శక్తి : పోలిపల్లి వెళ్లిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు





**భోగాపురం, నవంబర్ 4: మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక చింతనలో బంగార్రాజు ఒక శక్తివంతుడని, ఆయన గురించి వినడమే కాకుండా చూసిన సందర్భాలు చాలా ఉన్నాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. మంగళవారం సాయంత్రం పోలిపల్లి గ్రామాన్ని సందర్శించి ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఇంటికి నేరుగా వెళ్లి ఆయనను అభినందించారు. అభిమానుల కోలాహలం మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేపట్టడం సంతోషించదగ్గ విషయం అన్నారు. అనంతరం గ్రామ దేవత బంగారమ్మతల్లి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. మంత్రి వెంట ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి, బగ్గు రమణమూర్తి, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మిరాకిల్ సాఫ్ట్వేర్ సీఈవో లోకం ప్రసాద్, కర్రోతు రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.




# చెకుముకి పాఠశాల స్థాయిలో టాలెంట్ టెస్ట్

**బొబ్బిలి, నవంబర్ 04: మేజర్ న్యూస్ :** బొబ్బిలి లో స్థానిక ఎస్ఎస్ఎస్ డిగ్రీ కాలేజీ లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం బొబ్బిలి మండలం, టౌన్‌లలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి ఎంపిక అయిన చెకుముకి పాఠశాల స్థాయి విజేతల మండలం స్థాయిలో టాలెంట్ టెస్ట్ ఫోటోలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో 25 టీం లనుండి 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు.మండలస్థాయి పరీక్ష పత్రాన్ని గ్రంథాలయ సంస్థల డైరెక్టర్ రౌతు రామమూర్తి, జన. విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు కె.శివానంద్, ఉపాధ్యక్షులు పి.సత్యంనాయుడు, బొబ్బిలి ప్రధాన కార్యదర్శి శంబంగి శ్రీనివాస్, పిల్లా సత్యన్నారాయణ, శివశంకర, స్వామి నాయుడు,రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రెడ్డి కృష్ణ మూర్తి లు ఆవిష్కరించారు. అనంతరం వక్తలు సైన్స్ ప్రాధాన్యత గురించి,నూతన ఆవిష్కరణలలో విద్యార్థుల పాత్ర గురించి మాట్లాడారు.40 మార్కులతో కూడిన ప్రశ్నాపత్రం విద్యార్థులు రాసారు.మండల స్థాయిలో విజేతలైన టీంలు జిల్లా స్థాయిలో పాల్గొంటాయని నిర్వాహకులు సత్యం నాయుడు తెలిపారు.

## కోళ్లకు కొక్కెర వ్యాధి నిర్మూలనకు టీకాలు



**తెర్లాం, నవంబరు 4, మేజర్ న్యూస్ :** ప్రతీ గురువారం కోళ్లకు కొక్కెర వ్యాధి నిర్మూలనకు vyasfhir నిరోధక టీకాలు వేయడం జరుగు తుందని మండల పశువైద్య అధికారి డాక్టర్ జె. నరేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం కూనాయ వలస గంగన్నపాడు గ్రామాలలో కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అందుకు ప్రతీ గురువారం జరిగే ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్య క్రమంలో వారితో పాటు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలి

### – డివిజనల్ డవలప్మెంట్ ఆఫీసర్ కిరణ్ కుమార్



**రామభద్రపురం, నవంబరు (మేజర్ న్యూస్) :** మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకో వాలని డివిజనల్ డవలప్మెంట్ ఆఫీసర్ ఎం. కిరణకుమార్ ఆదేశించారు. మంగళవారం కొండకెంగువ, ఇట్లామామిడిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల ఈ గ్రామాల్లో అతిసారం సోకిందని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తేవడంతో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల్లో పూడికతీత పనులు పెద్ద ఎత్తున చేపట్టి బ్లీచింగ్ చల్లాలని సూచించారు. ప్రజలు కూడా అపారిశుధ్యం నిర్మూళనలో భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ప్రజలంతా కాచి వడపోసిన నీరు తాగాలని సూచించారు. అలాగే చెత్తనుంచి సంపద ఏ విధంగా సృష్టించాలి అనే దానిపై సచివాలయ ఉద్యోగులకు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం ఎవడబ్ల్యుపిసీ పనితీరును పర్యవేక్షించారు. అలాగే అరికతోట పిహెచ్సి వైద్యాధికారి అపర్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జ్వాలా తోరణం



**రామభద్రపురం, నవంబరు 4 (మేజర్.న్యూస్) :** మండల కేంద్రంలో ఉన్న శ్రీగిరిజా రామ లింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని జ్వాలా తోరణం మహోత్సవం నిర్వహిస్తున్నట్టు సమరసతా సేవా ఫౌండేషన్ కన్వీనర్ బాదంపూడి నాగరామలింగేశ్వరశర్మ తెలిపారు. ఆలయంలో రాత్రి 8 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నా మని, భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా పార్వతీపరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను లోకకళ్యాణార్థం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ శర్మ కూడా పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రించుటలో పాత నేరస్థులపై నిఘానే ప్రధానం

### – విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం క్రైమ్, నవంబరు 4, మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో నవంబరు 4న జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న ప్రోపర్టీ, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, రోడ్డు ప్రమాద కేసులను, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు.

## నేడు తోటపల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల కార్యక్రమం

**- విడుదల చేయనున్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**

**- జిల్లా మత్స్యశాఖ అధికారి సంతోష్ కుమార్ వెల్లడి**



గరుగుబిల్లి, నవంబర్ 4, మేజర్ న్యూస్:తోటపల్లి భారీ నీటిపారుదల శాఖ ప్రాజెక్టులో బుధవారం కురుపాం నియోజక వర్గ శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి చేప పిల్లలను విడుదల చేయనున్నారని పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యశాఖ అధికారి టి.సంతోష్ కుమార్ తెలిపారు. ఈమేరకు మంగళ వారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. తోటపల్లి భారీ నీటిపారుదల శాఖ ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. గుమ్మలక్ష్మీపురం మండలం దుమ్మంగి చేప పిల్లల కేంద్రం నుంచి దాదాపు పది లక్షల చేప పిల్లలను తెప్పించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు చేప పిల్లలను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు విడుదల చేయడం జరుగుతుందని జిల్లా మత్స్య శాఖ అధికారి సంతోష్ కుమార్ తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నారని పేర్కొన్నారు.

## విఆర్ఎస్ ప్రాజెక్టు ద్వారా రబీకి సాగునీరు ఇవ్వబడదు

**ఈనెల 15వ తేదీ నుండి కాల్వల ద్వార నీరు నిలుపుదల**

**స్పష్టం చేసిన ప్రాజెక్టు ఈ ఈ ప్రదీప్**

**ఆయకట్టు రైతులకు స్పష్టత ఇవ్వాలని కోరిన మండల టిడిపి అధ్యక్షులు**

**వరి కోతల సమయంలో కాల్వల ద్వారా వచ్చే వృధా నీటిని కట్టడి చేయాలి**



**మక్కువ, నవంబర్ 4, (మేజర్ న్యూస్) :** మూడు మండలాల రైతుల ఆయకట్టుకు జీవనాధారమైన వెంగళరాయ ప్రాజెక్టు ద్వారా ఈ రబీ సీజనకు సాగునీరు అందించబడదని ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి ఎస్ ప్రదీప్ మక్కువ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాల నాయుడు కు లేఖ ద్వారా స్పష్టం చేశారు. ఆయకట్టు రైతులకు ఈ ఏడాది రబీ సీజనకు సాగునీరు అందిస్తారా..? అందివ్వరా..? అన్న దానిపై స్పష్టత లేకపోవడం తో రైతులు అయోమయానికి గురవుతున్నారని పేర్కొంటూ ప్రాజెక్ట్ ఈఈ కి , మండల పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు ఇటీవల ప్రాజెక్ట్ ఆయకట్టు రైతుల తరపున రాసారు. లేఖ కు స్పందించిన ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిఎస్ ప్రదీప్ మంజూరైన జపాన్ నిధులతో పనులు చేపట్టనున్న నేపథ్యంలో రబీ సీజన్ కు సాగునీరు ఇవ్వబడదని స్పష్టం చేస్తూ లేఖ ద్వారా తెలియపరిచారు. ఈ నేపథ్యంలో ఈనెల 15వ తేదీ నుండి ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు చేపట్టనున్నట్టు, ఇందుకు ఆయకట్టు రైతులు సహకరించాలని తమ లేఖలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది రబీ సీజన్ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు ఇవ్వబడదని స్పష్టం చేయడం జరిగింది.

**కాల్వల ద్వారా వచ్చే వృధా నీటిని కట్టలు చేయాలి.?** ప్రాజెక్టు ద్వారా రబీ సీజనకు సాగునీరు నిలుపుదల చేస్తున్నామని అధికారులు ప్రకటిస్తున్నప్పటికీ, కొన్ని కాలువల ద్వారా రైతులు తమ ఖరీఫ్ పంటలను కోతల కోసి, సమయంలో వరి పంట పొలంలో ఉన్న సమయంలో వృధా నీరు కాల్వల ద్వారా పంట కోతల సమయంలో పొలాలపై పడడంతో పంటలకు తీవ్ర నష్టం ఏర్పడుతుంది. ఈ ఏడాది అటువంటి పరిస్థితి తలేత్తకుండా ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# దేశ రాజధానిలో పార్వతీపురం ప్రతిభను యువత చాటాలి

## - జిల్లాస్థాయి యువజనోత్సవం సదస్సులో శాసన సభ్యులు బోనెల విజయచంద్ర






**పార్వతీపురం, నవంబర్ 4: మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లాను యువత ప్రతిభను భారతదేశ రాజధానిలో నిలబెట్టేలా యువత కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర అన్నారు. మంగళవారం జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజనోత్సవాన్ని శాసన సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్వతీపురం యువత తమ సత్తా చాటి ఢిల్లీకి వెళ్లేందుకు ప్రతిభ కనబరిస్తే వారికి ఢిల్లీ వెళ్ళేందుకు తన సొంత డబ్బులతో ఫ్లైట్ టికెట్స్ తీసి, ఢిల్లీలో ఉన్న రోజులు వసతి కల్పించి, అక్కడ ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని పిలుపునిచ్చారు. యువత వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలుగులోకి తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజయ చంద్ర అన్నారు. క్రీడలతోపాటు యువత విద్యలో కూడా తమ ప్రతిభ కనబరచాలన్నారు. ధనార్జనకు ఎంతో కష్టించి పనిచేసే వారిని ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ప్రోత్సాహంతో అతి తక్కువ సమయంలోనే లక్ష్యాధికారులుగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. జపాన్, యూరప్ దేశాలలో యువత లేక అక్కడ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. 2047 సంవత్సరానికి ప్రపంచపటంలో భారత దేశం, ఆంధ్రప్రదేశ్ యువత అన్ని రంగాల్లో ముందంజలో ఉండేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని, అందులో తెలుగు వారు ఆ ఖ్యాతి నార్జించేందుకు ఆయన ఆలోచన చేస్తున్నారని తెలిపారు. వికసిత్ భారత్ ను సాధించేందుకు దేశ ప్రధాని, ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని, వారి ఆశయ సాధనకు యువత పాటుపడాలని కోరారు. విశాఖపట్నంలో ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని అందులో ముఖ్యంగా గూగుల్ సంస్థ రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు పని కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇతర దేశాల వ్యాపారులను మన ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టేలా చర్చలు జరిపారని చెప్పారు. వీరి ప్రోత్సాహంతో త్వరలో రాష్ట్రంలో నిరుద్యోగాన్ని అంతమొందిస్తారని వివరించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలను ఎమ్మెల్యే తిలకించి అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.వి. శైలజా రాణి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వై.నాగేశ్వరావు, జిల్లా యువజనోత్సవ అధికారి ప్రేమ్ భరత్, అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం ప్రజల హక్కు



నియోజకవర్గంలో దూసుకుపోతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

మాజీ ఎమ్మెల్యే జోగారావు సారథ్యంలో పార్వతీపురం నాలుగు రోడ్ల కోటి సంతకాల సేకరణ

**పార్వతీపురం, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో నియోజకవర్గ కేంద్రంలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్నది. రాష్ట్రంలోని జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటుపరం చేయడాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్



రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు పార్వతీపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో జిల్లా కేంద్రం నాలుగు రోడ్లు కూడలి వద్ద ఓపెన్ స్టాల్ ద్వారా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి పెద్ద సంఖ్యలో ప్రజల మద్దతు కోరుతూ వారి వద్ద నుంచి సంతకాలు సేకరించి ప్రజల నిర్ణయాన్ని రాష్ట్ర గవర్నర్ కి తెలియచేసి ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చేయమని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో వేల సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ మద్దతును తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, విద్యార్థులు, యువత, వర్తక వాణిజ్య, మేధావి, రైతులు, గృహములు వంటి అన్ని వర్గాల ప్రజలు అందరూ కూడా ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు చేసి ప్రభుత్వ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తమ పూర్తి మద్దతును తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మావుడి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు నిమ్మకాయల సుధీర్, వండాన నేతాజీ, సువ్వాడ లావణ్య, ఎడ్ల త్రినాథ, తెలుగు బోదయ్య, పార్టీ ప్రతినిధులు ముగడ జగన్మోహనరావు, గోగు గాయత్రి, షేక్ షఫీ, పాత గౌరీశంకరరావు, దేవుపల్లి నాగరాజు, కోల సుధాకర్, రెడ్డి రవికుమార్, నేరేడుబిల్లి సదానందం, సువ్వాడ శ్రీనివాసరావు, సిరియాల ఉమామహేశ్వరరావు, అలజంగి జితేంద్ర, చింతాడ రాజేష్, పళ్ళెం జనార్ధనరావు, పెందుర్తి బాబూరావు, యాలగాడ లక్ష్మీనారాయణ, ఎచ్చెర్ల భాస్కరరావు, వివిధ వార్డుల నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో అద్దెకు ఫుడ్ స్టాల్స్

**సీతంపేట నవంబర్ 4, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో అద్దె ప్రాతిపదికన ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసుకొని నిర్వహించుటకు గాను నిర్వాహకుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ లోపల ఫుడ్ స్టాల్ ను ఐటిడిఏ సూచించిన డిజైన్ లో నిర్మాణం చేసుకొని ఫుడ్ స్టాల్ నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఫుడ్ స్టాల్ యొక్క నిర్మాణాన్ని నిర్వాహకులే నిర్మించుకోవాలని సూచించారు.

ఒక సంవత్సరం కాలానికి లీజుకి ఇవ్వడం జరుగుతుందని, రూ. 20,000/- లు డిపాజిట్ కట్టవలసి ఉంటుందని తెలిపారు. దాంతోపాటు నెలకు రూ. 5000 లు అద్దెను ఐటిడీఏకు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. కావున ఆసక్తి కలిగిన నిర్వాహకులు పూర్తి వివరాల కొరకు 9493469084, 9701107785 నంబర్లకు సంప్రదించవచ్చని పీవో తెలిపారు.

## హాట్ ఎయిర్ బెలూన్ ద్వారా మన్యం అందాలను తిలకించండి



**సీతంపేట నవంబర్ 4మేజర్ న్యూస్ :** సీతంపేట ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో ఏర్పాటు చేసిన హాట్ ఎయిర్ బెలూన్ ద్వారా విహంగ వీక్షణం చేస్తూ మన్యం అందాలను తిలకించవచ్చని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హాట్ ఎయిర్ బెలూన్ ద్వారా 300 మీటర్ల ఎత్తులోకి వెళ్ళవచ్చని, ఈ బెలూన్ ద్వారా ఒకేసారి నలుగురు వెళ్ళవచ్చని తెలిపారు. ఉదయం 7 నుంచి 12 వరకు మధ్యాహ్నం 1 నుంచి 8 వరకు వాతావరణ పరిస్థితులను బట్టి అందుబాటులో ఉంటుందని తెలిపారు. భద్రత పరంగా అన్ని రకాలుగా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. దీని ధర పెద్దలకు రూ..1000/- 10 సంవత్సరాలలోపు పిల్లలకు రూ. 800/- గా ఉంటుంది. హాట్ ఎయిర్ బెలూన్ ముందుగా బుక్ చేసుకోవాలనుకున్న వారు 63016 66723 నంబర్‌కు సంప్రదించాలని పీవో కోరారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి

– సర్పంచ్ మహేష్‌తో కలిసి భోజన పథకం పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి – ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మెనూ అమలు చేయాలి...ఎంపీడీవో పైడితల్లి



**గరుగుబిల్లి, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదు వుతున్న విద్యార్థులకు ప్రభుత్వ నిర్దేశించిన ప్రకారం భోజనం పెట్టాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం డొక్కా సీతమ్మ మధ్యా హ్న భోజన పథకం అమలును మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీలించారు.అదే విధంగా మంచి నీటి సరఫరాను అధికారులు పరిశీ లించారు.విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందజేయాలని ప్రధానో పాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంటలను గ్రామ పంచాయతీ సర్పంచ్ మహేష్, ఎంపీ డీవో పైడితల్లి, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావులు పరిశీలించి రుచి చూశారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం రోజువారి ప్రకటించిన మేరకు మెనూను అమలు చేయాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకులు మెనూను అమలు చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడలకు ఎంపికైన అభిషేక్‌కు శ్రీ విజయ ఆసుపత్రి నగదు ప్రోత్సాహకం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** జాతీయ క్రీడలకు ఎంపికైన పాలకొండ కు చెందిన యామల అభిషేక్ కు పాలకొండ శ్రీ విజయ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ దుబ పద్మావతి నగదు బహుమతి అందజేశారు. ఇటీవల చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో విజేతగా నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పాలకొండకు చెందిన యామల అభిషేక్ ను ప్రోత్సహిస్తూ, స్థానిక శ్రీ విజయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డి. పద్మావతి పదివేల రూపాయలు నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.మెరుగైన వైద్య సదుపాయాలు లేని పాలకొండ పట్టణంలో, పేద, మధ్య తరగతి వర్గాలకు స్థానికంగా ఉత్తమ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యం తో మల్టీ లెవెల్ ఆసుపత్రి నిర్మాణానికి పద్మావతి శ్రీకారం చుట్టారు. అనతికాలంలోనే ఆసుపత్రి ప్రారంభించి, గత రెండేళ్లుగా, ఆసుపత్రి సేవలను విస్తరించారు. ఈ నేపథ్యంలో స్థానికులతో పాటు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రిని ఆశ్రయిస్తూ ఉండటం , రోగులకు నాన్యమైన వైద్యం అందడమే కాకుండా, ఆర్థికంగా కూడా కొంత వెసులుబాటు కల్పిస్తూండటంతో అతి తక్కువకాలం లోనే "విజయ హాస్పిటల్ "అనేపేరుతో ప్రజలకు అత్యంత చేరువయింది. దీనితో మరో అడుగు ముందుకు వేసిన ఆసుపత్రి యాజమాన్యం పలు సేవా కార్యక్రమాలకు తమ సహకారాన్ని అందిస్తున్నారు. అలాగే చుట్టు, ప్రక్కల గల గ్రామాల్లో మెడికల్ క్యాంపు లు నిర్వహిస్తూండటం , ఉచితంగా మందుల పంపిణీ చేయటం వంటివి కూడా ఈ ఆసుపత్రి తరపున జరుపుతుండటంతో ప్రజలు మరింతగా ఆసుపత్రి పట్ల, యాజమాన్యం అందిస్తున్న సేవలపట్ల తమ ఆసక్తి కనబరుస్తుండటంతో పాటు, యాజమాన్యం పట్ల విశ్వాసం ప్రదర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం విశాఖ జట్టు తరపున రాష్ట్రస్థాయి పోటీలలో బంగారు పతకం సాధించిన అభిషేక్ కు నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఆస్తులు కోట్ల మందికి ఉంటాయి. దాతృత్వం మాత్రం కొందరికే ఉంటుంది.. అటువంటి ఉన్నతమైన భావనతో, తమ ఆసుపత్రి ద్వారా లాభాపేక్ష చూడకుండా సామాన్యులకు సైతం అందుబాటులో వైద్యాన్ని అందిస్తూ, మరోపక్క సేవాగుణాన్ని కూడా చాటుతున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని పలువురు అభినందిస్తున్నారు..

## తోటపల్లి ఆరోగ్య కేంద్రంకు ఆశవర్కర్‌ను నియమించాలి

గ్రామ సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ

ఆశవర్కర్ లేకపోవడంతో వైద్య సేవలకు ఇబ్బందులు

ఆశవర్కర్‌ను నియమించాలి... సర్పంచ్ సింహాచలమ్మ డిమాండ్



**గరుగుబిల్లి,నవంబర్ 4, మేజర్ న్యూస్ :** గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి ఆశ వర్కర్ పోస్టును భర్తీ చేయకపోవడంతో వైద్య సేవల నిమిత్తం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండల పరిధి లోని తోటపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ మంగళవారం విలేకరులకు తెలిపారు.గ్రామానికి సంబంధించి వైద్య సహాయం నిమిత్తం ఆశవర్కర్ లేకపోవడంతో గర్భిణీలు, బాలిం తలు తదితరులు ఇబ్బందులకు గురవుతున్న విషయమును ఇప్పటి కే వైద్యశాఖ ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికీ చర్యలు శూన్యమని తెలిపారు. గ్రామానికి సంబంధించి ఆశ వర్కర్ లేని కార ణంగా ఆరోగ్య సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ సింహాచలమ్మ వెల్లడించారు.అదే విధంగా ఈ విషయమును ఇటీవల కృప నియోజకవర్గం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తోటపల్లి గ్రామానికి ఆశ వర్కర్ ను నియమించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ నేటి వరకు ఆశ వర్కర్‌ను నియమించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని సర్పంచ్ సింహాచలమ్మ తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధి కారులు పట్టించుకుని తోటపల్లి గ్రామానికి ఆశ వర్కర్ ను నియ మించేందుకు చర్యలు చేపట్టాలని సర్పంచ్ కోరారు.

## బందపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల

## ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సుజాత సస్పెండ్

**సీతంపేట నవంబర్ 4మేజర్ న్యూస్ :** మెలియాపుట్టి మండలం బందపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం గా పని చేస్తున్న సుజాత విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం పట్ల సస్పెండ్ చేసినట్లు సీతంపేట ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ గారు మంగళవారం ప్రకటనలో తెలిపారు. బందపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వై.సుజాతపై పలు ఆరోపణలు రావడంతో మొదటగా చార్జ్ మెమో జారీ చేశామని, అనంతరం సదరు ఉపాధ్యాయిని ఇచ్చినటువంటి వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో తదుపరి చర్యగా ఆమెను సస్పెండ్ చేసినట్లు పీఓ తెలిపారు.సదరు విషయంపై విచారణ నిమిత్తం విచారణ అధికారిగా టెక్కలి ఆర్డివో కృష్ణమూర్తిని నియమించినట్లు పీవో తెలిపారు. విచారణ అధికారి సమర్పించిన నివేదిక ఆధారంగా తదుపరి చర్య ఉంటుందని పీవో తెలిపారు.

## పర్యాటక ప్రాంతాల సందర్శనకు ఆటో, మ్యాక్సీ క్యాబ్ నిర్వాహకుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

**సీతంపేట నవంబర్ 4మేజర్ న్యూస్ :** సీతంపేట ఏజెన్సీ మన్యంలో ఉన్న పర్యాటక ప్రాంతాలను వీక్షించుటకు పర్యాటకులను తీసుకెళ్లడానికి ఆసక్తి ఉన్న ఆటో, మ్యాక్సీ క్యాబ్ నిర్వాహకుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలోని పర్యాటక ప్రాంతాలైన ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కు, మెట్టుగూడ జలపాతం, ఆడలి వ్యూ పాయింట్, టి టి డి దేవాలయం, బెనరాయి జలపాతం, దారిమల్లి జలపాతం వంటి ప్రాంతాలకు ఒక రోజంతా పర్యాటకులను ఆటో లేదా మ్యాక్సీ క్యాబ్ లో తీసుకెళ్లవలసి ఉంటుందని తెలిపారు. అందుకుగాను నిర్దేశిత రుసుమును ఐటీడీఏ నిర్ణయిస్తుందని తెలిపారు. కావున ఆసక్తి కలిగిన ఆటో మరియు క్యాబ్ నిర్వాహకులు పూర్తి వివరాల కొరకు 9493469084, 9701107785 నెంబర్లకు సంప్రదించవచ్చని పీవో తెలిపారు.

## రావుపల్లి పాఠశాల ఆవరణలో కాయగూరలు పెంపకం



**గరుగుబిల్లి, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలంలో పెంపకం చేపడుతున్న కాయగూరల పంటలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల పనితీరును పరిశీలించిన అనంతరం ఎంపీడీవో పైడితల్లి ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలంలో పెంపకం చేపడుతున్న కాయగూరల పంటలను పరిశీలించారు.ఈసంద ర్భంగా ఎంపిడిఓ పైడితల్లి మాట్లా డుతూ పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలంలో కాయగూరలతో పాటు ఆకుకూరలను పెంపకం చేపట్టాలని ఈసందర్భంగా ఉపాధ్యాయులను కోరారు.రక్తహీనత నివారణ ధ్యేయం గా పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ పరిశీలనలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), డిప్యూటీ ఎంపీడీవో ఎల్.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులపై ప్రజలకు అవగాహన

మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్

బిజెపి ఆధ్వర్యంలో గ్రామాల్లో విస్తృత ప్రచారం

గౌరునాయుడు, రాము, సత్యన్నారాయణ, నర్సింగరావు





**గరుగుబిల్లి, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** స్వదేశీ ఉత్పత్తుల వినియోగము దేశ ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని ఈ మేరకు ప్రతి భారతీయుడు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని మండల భారతీ య జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్ పిలుపునిచ్చారు.ఆత్మనిర్భర భారత్ స్వయం సమృద్ధి భారత్ ప్రతి ఇంట స్వదేశీ మన దేశంలో తయా రైన వస్తువులను ప్రోత్సహిద్దాం అనే నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు స్వదేశీ–స్వాభిమానం–స్వాలంబన అనే కార్యక్రమాన్ని మండల కేంద్రంలో మంగళవారం మండల భారతీ య జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా ముందుగా బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్వతీపురం మన్యం జిల్లా జనరల్ సెక్రటరీ గొర్లె బానోజీ రావు, జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షులు రెడ్డి సింహాచలంనాయుడు, మండల బిజెపి అధ్యక్షులు పెద్దిరెడ్డి అశోక్ తదితరుల ఆధ్వర్యంలో ఈకార్యక్ర మంను నిర్వహించారు.ఈకార్యక్ర మం యొక్క ముఖ్య ఉద్దేశం నిర్భర భారత్ ఒకటే లక్ష్యం వికసిత భారత్.స్వదేశీ అంటే అంతర్జాతీయ వాణిజ్యాన్ని పూర్తిగా నిలిపివేయడం కాదు.అంతర్జాతీయంగా పోటీ పడగలిగే విధముగా మన దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడం దీనికి అను గుణంగా భారత ప్రభు త్వం ప్రత్యామ్నాయ వ్యూహాలను అనుసరిస్తుందని బిజెపి నాయకులు పేర్కొన్నారు.ప్రభుత్వానికి మనం దరం సంపూర్ణంగా మద్దతు తెలియజేయాల్సిందిగా భానోజీరావు కోరారు.ప్రతి ఇంటికి ఈనినాదం చేరాలన్న ఉద్దేశంతో గరుగుబిల్లిలోని 235,236,237 బూతులలో ప్రతి ఇంటికి ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ అనే స్టిక్కర్ ని అతికిస్తూ ప్రచారం చేయడం జరిగిందన్నారు. అనంతరం మండల కేంద్రంలో మండల పదాధికారులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్య క్రమంలో మండల బి జె పి జనరల్ సెక్రెటరీ ఉద్దవోలు సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు పెదిరెడ్డి గౌరునాయుడు, తుమ్మగుంట శంకర్రావు,రౌతు వినోద్, కలిశెట్టి నరసిం గరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణం ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట నవంబర్ 4 మేజర్ న్యూస్ :** సీతంపేట బాలుర ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో నేడు (బుధవారం) జరగనున్న శ్రీనివాస కళ్యాణం ఏర్పాట్లును మంగళ వారం పరిశీలించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు ఏర్పాట్లు చూడాలని ఎస్ఐ అమ్మన్న రావు సూచించారు. సీతంపేటలో జరగనున్న శ్రీనివాస కళ్యాణానికి భక్తులు పాల్గొని విజయ వంతం కావాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు ఐ పవన్, ఉదయ్ కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం



**పార్వతీపురం రూరల్ నవంబర్ 4 మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల ప్రకారం, మా శక్తి టీమ్స్ నోడల్ ఆఫీసర్ అంకిత సురాన సూచనల ప్రకారం మంగళవారం పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామం జిల్లా పరిషత్ పాఠశాల, ప్రధానోపాధ్యాయులు. బి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏ ఎస్.ఐ శ్రీనివాస రావు శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు కి శక్తి యాప్ డౌన్లోడ్ అండ్ రిజిస్ట్రేషన్ మరియు శక్తి యాప్ అందులో ఉండే 11 ఫ్యూచర్స్ యూజెస్ మరియు శక్తి యాప్ టోల్ ఫ్రీ నెంబర్ 112, మహిళలు రక్షణ చట్టం, గుడ్ టచ్ బ్యాక్ టచ్,పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్ 1930, డ్రగ్స్ 1972, ఈగల్, బాల్య వివాహం 1098, ఆన్‌లైన్ మోసాలు మొదలగు జాగ్రత్తలులు గురించి ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వివరించారు అనంతరం ఏఎస్ఐ మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన మహిళల రక్షణ కోసం శక్తి యాప్ మార్చ్ 13 లాంచ్ చేయడమైనది ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంను శక్తి బృందం పార్వతీపురం బాలకృష్ణ మాస్టర్ మహిళ పి.సి నిర్మలా మహిళ పిసి పద్మ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆట పాటలు ద్వారా విద్య నేర్పాలి

**- పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి**



**గరుగుబిల్లి, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రాలకు వస్తు న్న పిల్లలకు ఆట పాటల ద్వారా విద్యను నేర్పించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లి అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అంగ న్వాడి కేంద్రంకు వస్తున్న పిల్లలకు మెనూ ప్రకారం వండే వంటలను పరిశీలించి రుచి చూశారు.అనంత రం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలకు రక్తహీనత నివారణ ధ్యేయముగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టి కాహారమును అందజేయడం జరుగుతుందన్నారు. ఈమేరకు గర్భిణీలు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందజేస్తున్న పౌష్టి కాహారమును విధిగా తీసుకోవాలని కోరారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అంద జేస్తున్న పౌష్టికాహారమును గర్భి ణీలు, బాలింతలు విధిగా తీసుకో వాలని కోరారు. ఈపరిశీలనలో డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాల రావు, అంగన్వాడి వర్కర్ చింతల అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# చినగుడబలో ఎనిమిది మద్యం బాటిల్స్ స్వాధీనం



**గరుగుబిల్లి, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చినగు డబ గ్రామంలో ఎటువంటి అనుమ తులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన ఒక వ్యక్తి నుంచి 8 మద్యం బాటిళ్లును మంగళవారం స్వాధీనం చేసుకున్నామని సీతానగరం ప్రొహి బిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి తెలిపారు. విజయనగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అజ్జాడ, మురగడాం, పెదంకలాం బురద వెంకటాపురం, పెదగుడబ, చినగుడబ గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు.

అయితే ఈదాడుల్లో చినగుడబ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఎటువంటి అను మతులు లేకుండా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి 8 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.అదే విధంగా కేసు నమోదు చేశామని సిఐ పద్మావతి పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గ్రామాల్లో అనధికార బెల్ట్ షాపులు నిర్వహణ మరియు నాటు సారా విక్రయాలపై తగు చర్యలు చేపట్టనున్నామని ఈసందర్భంగా సిఐ పద్మావతి హెచ్చరించారు. మద్యం షాపుల యజమానులు చట్టంలో గల నియమ నిబంధనలకు అనుగుణం గా మద్యం బాటిల్స్ ను విక్రయించా ల్సి ఉందని తెలిపారు.అదే విధము గా బ్రాందీ షాపుల యజమానులు మద్యమును గరిష్ట చిల్లర ధర (ఎం ఆర్ పి) ధరలకే విక్రయించాల్సి ఉంద ని తెలిపారు. ఎం ఆర్ పి ధరలకంటే అధికంగా విక్రయిస్తే తగు చర్యలు తప్పవని మద్యం షాపులు యజమా నులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేపడి తే ప్రభుత్వ నిబంధనలకు అనుగు ణంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈసందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పద్మావతి హెచ్చ రించారు.ఎమ్మార్పీ ధరల కంటే అదనంగా మద్యమున విక్రయిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు లేదా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.సమా చారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సిఐ వెల్లడించారు.

## 12న తాసిల్దార్ వారి ఆఫీస్ వద్ద జరుగు ఎండిఎం ధర్నాను జయప్రదం చేయండి



**సీతానగరం నవంబర్ 4 మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో గత 20 సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నం రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేస్తున్నదని మధ్యాహ్న భోజనం సంఘం జిల్లా కార్యదర్శి వై శాంతి కుమారి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు అన్నారు ఈ మేరకు సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన నిర్వహకులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రతి మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్లలలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వంట విధానాన్ని రద్దుచేసి మండలానికి ఒక చోట స్మార్ట్ కిచెన్ పేరుతో సామూహిక వంటశాల నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ఈ ప్రయత్నాలను సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని మండలంలోని వేలాదిమంది మంది విద్యార్థులకు ఒకే చోట వంటవండి వాహనాల ద్వారా పంపిణీ చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. దూర ప్రాంతాలకు ఈ విధానం అమలు చేస్తే పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పూర్తిగా అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు,గత 20 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన నిర్వహకులు సేవా దృక్పథంతో ఈ పథకం నిర్వహిస్తున్నారని లక్షల రూపాయలు ముందస్తు పెట్టుబడులు పెట్టి నిర్వహిస్తుంటే వారికి నష్టం చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని నిలదీశారు, వీరందరికి కనీస వేతనాలు చెల్లించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా, బకాయి జీతాలు బిల్లులు చెల్లించకుండా ఈ రకంగా ఉన్న ఉపాధిని కూడా తీసేయడం అత్యంత నీచమైన చర్యని మహిళలను ఉద్ధరిస్తామన్న రాష్ట్ర కూటమిప్రభుత్వ పెద్దలు ఇలా మహిళలకు ద్రోహం చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించి వారి వద్ద నుండి లక్షల్లో కమిషన్లు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు చేస్తున్న ప్రయత్నం ఇదని విమర్శించారు ఈ ప్రైవేటీకరణ విధానాన్ని మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం, సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని,దీనిపై జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న నిర్వాహకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. అందులో భాగంగా నవంబర్ 12వ తేదీన సీతానగరం తహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టాలని కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి అంతర్జాతీయ అవార్డులు.. పార్వతీపురంలో టిడిపి సంబరాలు..



**పార్వతీపురం, నవంబర్ 4, మేజర్ న్యూస్ :** ఒక ముఖ్యమంత్రికి కూతురు...ఒక ముఖ్య మంత్రికి భార్య...భవిష్యత్తు ముఖ్యమంత్రికి తల్లి.. మనందరి అమ్మ నారా భువనేశ్వరి ఈరోజు లండన్ వేదికగా రెండు అవార్డులు అందుకున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా గత నాలుగు దశాబ్దాలుగా ఆపన్నులకు విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను “డిస్టింగ్విష్ ఫెలోషిప్” అవార్డును, హెరిటేజ్ సంస్థను సమర్థవంతంగా నడుపుతున్నందుకు గాను ఎక్సెలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో “గోల్డెన్ పీకాక్” అవార్డును అందుకోవడం మనందరికీ గర్వకారణం.. ఈ సందర్భంగా పార్వతీపురం టిడిపి కార్యాలయంలో తెలుగు మహిళలు భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సూచనలతో పెద్ద కేకు కత్తిరించి ఒకరికి ఒకరు ఆప్యాయంగా తినిపించుకున్నారు భువనేశ్వరి జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహిళ నేతలు మాట్లాడుతూ భువనేశ్వరి గారు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు ముఖ్యంగా మహిళా సాధికారత, విద్య, వైద్యం వంటి అంశాలపై దృష్టి పెడతారు రక్తదాన శిబిరాలు నిర్వహించడం, పేద విద్యార్థులకు సహాయం చేయడం, విపత్తుల సమయంలో ఆపన్న హస్తము అందించడం వంటివి చేస్తుంటారు. హెరిటేజ్ ఫుడ్స్ ద్వారా రైతుల సాధికారతకు కూడా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, టిడిపి నాయకులు, పాల్గొన్నారు

## పీఏసీఎస్‌ల ద్వారా రూ.25 లక్షల రుణాలు : పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి



**రామభద్రపురం, నవంబరు 4 (మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతులకు అడిషనల్ ఫైనాన్స్ కింద రూ.25 లక్షల రుణాలు అందించనున్నామని బ్యాంకు చైర్పర్సన్ చొక్కాపు విజయలక్ష్మి తెలిపారు.

స్థానిక బ్యాంకు కార్యాలయంలో మంగళవారం ఆమె విలేఖర్లతో మాట్లాడారు. వన్బీ, ఆధార్ తీసుకువచ్చిన రైత ఎలకు ఎకరాకు రూ.70వేల చొప్పున ఈ రుణాలు మంజూరు చేయనున్నామని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కిమిడి నాగార్జున సహకారంతో ఈ నిధులు విడుదలయ్యాయని ఆమె తెలిపారు. అలాగే ఈ ఏడాది రూ. కోటి 9 లక్షల రుణాలను రెన్యువల్ చేశామన్నారు. సుమారు రూ.80 లక్షల డిపాజిట్లు కూడా సేకరించామన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చొక్కాపు రామారావు కూడా పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐటి మరియు హెచ్ఆర్డి మినిస్టర్ నారా లోకేష్కి వినతి పత్రం

**– నునపర్తి ఎంపీటీసీ పల్లె వెంకటేశ్వరరావు**



**అచ్చుతాపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గం నునపర్తి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ పల్లి వెంకటేశ్వరరావు వ్రాసుకున్న దరఖాస్తు విన్నపములుఅచ్యుతాపురం మండలం దోప్పర్ల గ్రామ రెవిన్యూ లో బార్క్ రోడ్డుకు సేకరించిన సర్వే నెంబర్లు సబ్ డివిజన్ గురించి అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం దోప్పర్ల గ్రామపంచాయతీ రెవెన్యూ గ్రామంలో ఏపీఐఐసీ వారు బార్క్ రోడ్డు నిమిత్తం జిరాయితీ భూములు సుమారుగా 23 ఎకరంలో భూమిని సేకరించి ఉన్నారు ఈ యొక్క సమస్య మూలంగా మా గ్రామంలో సుమారు 100 మంది రైతులు నూతన గృహము నిర్మించుకోవడానికి, కుమార్తె వివాహానికి, పిల్లలు ఉన్నత చదువుల నిమిత్తం కానీ ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే అమ్మటానికి ఇబ్బంది పడుతున్నారు ఆ యొక్క సర్వే నెంబర్లు.28,31,32,34,97,100,101, 102, 103,171 లలో మొత్తం విస్తీర్ణాన్ని గతంలో 22 ఏ లో నమోదు చేసి ఉన్నారు మన కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఆ నంబర్లను 22 ఏ నుంచి మినహాయింపు ఇవ్వడం జరిగింది కానీ 28/12, 31/12 32/13 34/1 2,97/1 2 100/15 101/12, 102/1 సి, 103/1 సి 171/1 సి గా సబ్ డివిజన్ చేసుకొని రావలసిందిగా మా గ్రామంలో ఎలమంచిలి రిజిస్టర్ రిజిస్ట్రేషన్ కి వెళ్లిన రైతులందరికీ సూచిస్తున్నారు. గతంలో అనకాపల్లి ఆర్డీవో గారికి మా యొక్క గ్రామంలో గ్రామ సభ నిర్వహించినప్పుడు మరల మా గ్రామంలో రెండు మూడుసార్లు పర్యటించినప్పుడు ఈ యొక్క సమస్యను ఆర్డీవో ఆయేషా గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆరోజు దీనిని సుమోటోగా తీసుకొని పరిష్కరించాలని అచ్యుతాపురం తాసిల్దారి వారికి ఆమె చెప్పడం జరిగింది కానీ ఇంతవరకు ఈ సమస్య పరిష్కారం కాలేదు కాబట్టి మా గ్రామ రైతులందరికీ పరిష్కారం చూపిస్తారని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచాలి

**– వస్త్ర సంచులను వినియోగించండి**

**– ఒకసారి వాడి వదిలేస్తే ప్లాస్టిక్ వద్దే వద్దు**

**– ఐ కృష్ణకుమారి, అనకాపల్లి ఫెసిలిటేటర్, యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్**




**అచ్చుతాపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచాలి అని యాక్షన్ ఎయిడ్ కర్ణాటక ప్రాజెక్ట్స్ అనకాపల్లి ఫెసిలిటేటర్ ఐ కృష్ణకుమారి కోరారు. అనకాపల్లి జిల్లా కొండకర్ల ఆవ లో వేట చేస్తున్న కొండకర్ల ఆవ, వాడ్రాపల్లి, మల్లవరం గ్రామస్థులతో మంగళవారం ఉదయం ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ వస్త్ర సంచులను వినియోగించండి, ఒక్క సారి వాడి వదిలేసే ప్లాస్టిక్ వద్దే వద్దు అని కోరారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను జయప్రదం చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణహిత జీవన విధానాన్ని అలవరచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పది మొక్కలు నాటి పెంచాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్ ల్యాండ్ ఫిషర్ మాన్ ఫోరం అధ్యక్షుడు ఎం రమణ అప్పారావు, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ముందుగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, కోరమాండల్ ఫెర్టిలైజర్స్ , గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవోల నేతృత్వంలో గుడ్డ సంచులు పంపిణీ చేయడం జరిగింది.

## ఆశ రాష్ట్ర 5వ మహాసభలు జయప్రదం చేయండి ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు



**అచ్చుతాపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మహాసభలు మొట్టమొదటిసారి అనకాపల్లిలో ఈనెల 8,9 తేదీల్లో జరిగే మహాసభల గోడ పత్రికను అచ్యుతాపురం లో ఆశ వర్కర్లు ఆవిష్కరించడం జరిగింది .ఈ సందర్భంగా అచ్యుతాపురం సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోమునాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుండి 300 మంది ఆశా కార్యకర్తలు మహాసభకు హాజరుకానున్నారు ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు దిశా నిర్దేశం చేయనున్నారు ఆశా కార్యకర్తలు ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నారని వీరికి కనీస వేతనాలు అమలు కావడం లేదు పనిభారం విప రీతంగా పెరిగిందని పెరుగుతున్న జనాభా అను గుణంగా ఆశా కార్యకర్తలను పెంచాలని రాజకీయ వేధింపులు ఆపాలని ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు ధర్మిరెడ్డి సరోజినీ ఎస్ సూర్యలక్ష్మి ఎం దేవుడమ్మ పైడమ్మ పల్లవి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి కాశీపురం విద్యార్థిని ఎంపిక



**దేవరాపల్లి, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** కాశీపురం జడ్పీ హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న సింగంపల్లి వెంకట సాయి మేఘన ఈనెల 26న అమరావతిలో జరగనున్న మాక్ అసెంబ్లీ పోటీలకు ఎంపికైంది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల, నియోజకవర్గ స్థాయిలో జరిగిన వక్తృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించింది. మేకింగ్ ఇండియా – వికసిత్ ఆంధ్రప్రదేశ్ అంశంపై ఆంగ్లంలో ప్రతిభ కనబరచిన ఆమె అమరావతిలో జరిగే మాక్ అసెంబ్లీలో పాల్గొననుంది. ఈ పోటీలలో గెలుపొందిన సింగంపల్లి వెంకట సాయి మేఘనా ను గైడ్ టీచర్ కొట్టాన రాంబాబు మాస్టార్ ని మండల విద్యాశాఖ అధికారులు ఉమా, ఉషారాణి, ఉప సర్పంచ్ ఆదిరెడ్డి సింహాచలం నాయుడు, ఎంపీటీసీ వంటాకు పైడితల్లమ్మ, పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఆదిరెడ్డి వరలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు అభినందించారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్ సంబరాలులో

**– 45 మంది విద్యార్థులు**



**అచ్చుతాపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా చెకుముకి టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పరీక్షలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్యుతాపురంలో నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాల నుంచి 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి శ్రీ భవాని విద్యా నికేతన్, కైట్స్ విద్యా విహార్ విద్యార్థులు ప్రభుత్వ స్కూల్ నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎం జె పురం, కస్తూరిబా బాలికల విద్యాలయం విద్యార్థునులు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం పద్మావతి, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు మారిశెట్టి వెంకట అప్పారావు, ఉప్పాడ రాము, బొడ్డెడ రామ్ కుమార్ ఉపాధ్యాయురాళ్లు సుధ, శశికళ, మారిశెట్టి కృష్ణకుమారి, ఆళ్ల రూప మొదలగువారు పాల్గొన్నారు.

## కొండకర్ల పంచాయతీలో పారిశుద్ధ్య పనులు లేక డ్రైనేజ్ వ్యవస్థ చెత్త రోడ్లపైనే ఉంటుంది

**– కొండకర్ల గ్రామం ప్రజలు ఆవేదన**



**అచ్చుతాపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో కొండకర్ల పంచాయతీలో ఎక్కడ చూసినా కుప్పలు కుప్పలుగా వాన కారణంగా భారీ వర్షాలు పడి పంచాయతీల్లో తీవ్రంగా చెత్త పేరుకుపోయింది ఒకవైపు నుండి ప్రభుత్వం మరోవైపు నుండి ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ పారిశుద్ధ్యర్ని శుభ్రం చేయాలని పంచాయతీ తెలియపరిచిన పట్టించుకోవడం లేదు ఒకవైపునుండి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ పట్టించుకోని కొండకర్ల పంచాయితీ కార్యదర్శి మరియు సర్పంచ్ పారిశుధ్య లోపం వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్యాలకు గురైన వాటికి బాధ్యులు పంచాయతీయే అవుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి వీధుల్లో కూరుకుపోయిన చెత్తను డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రపరిచి ప్రజల ప్రాణాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాంటేజర్ చేయించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## అత్యధిక వార్షిక విక్రయాలను చేరుకున్న స్కోడా ఆటో ఇండియా

**విశాఖపట్నం, నవంబరు 4, మేజర్‌న్యూస్:** స్కోడా ఆటో ఇండియా కి ఈ 2025వ సంవత్సరం మర్చిపోలేని ఏడాదిగా నిలుస్తోందని, దేశంలో వారి కార్యకలాపాలు ప్రారంభమై 25 సంవత్సరాలు పూర్తయిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా అన్నారు. అక్టోబర్ 2025లో దేశంలో అత్యధిక విక్రయాలతో బ్రాండ్ మరో మైలురాయిని దాటిందన్నారు. జనవరి నుండి అక్టోబర్ 2025 మధ్య స్కోడా ఆటో ఇండియా వారు 61,607 కార్లను విక్రయించామన్నారు. ఈ గొప్ప పనితీరుతో పాటు, ఉత్తమ త్రైమాసిక, అర్థ సంవత్సర విక్రయాల్లో కూడా, బ్రాండ్ రికార్డ్‌లను సాధించిందని, ఒక్క అక్టోబర్ 2025లోనే 8,252 కార్లు విక్రయించి ఉత్తమ అత్యధిక నెలవరీ విక్రయాల రికార్డ్‌ను అందుకుందన్నారు. ఈ అభివృద్ధి కారణంగా స్కోడా ఆటో ఇండియా వారి మొట్టమొదటి సబ్ 4ఎం ఎస్ యూ వీ కైలాక్ అందీనితో పాటు స్కోడా ఫ్లాగ్‌షిప్ లగ్జరీ 4 క్రాస్ 4 అయిన కొడిక్, ఇంకా కుసాక్, స్లావియా అధికవిపనితీరు చూపించే స్కోడా ఆక్టావియా ఆర్ ఎస్ మోడల్‌లు కూడా 20 నిమిషాల్లో అమ్ముడవుతున్నాయని చెప్పారు. బ్రాండ్‌ను భారతదేశ మొత్తం దృఢంగా బలపరుచుకోవాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. దేశంలో మా పురోగతితో పాటు మా ఉద్దేశంలో బలాన్ని, అంచనాలో స్పష్టతను, అమలులో స్థిరత్వాన్ని మా ఈ "అత్యధిక విక్రయాల రికార్డ్" ప్రతిబింబిస్తోందన్నారు. మా ప్రోడక్ట్ సంస్కృతికంగా చేరువవుతూ 318 కస్టమర్ టచ్‌పాయింట్‌లను స్పృశిస్తూ నెట్‌వర్క్ విస్తరణలో కీలక పాత్ర పోషించి, కొత్త భూభాగ ప్రాంతాల్లో ఉనికిని పెంచుకుంటూ, ఇంకా ఇలాంటి రికార్డ్‌లను సాధించడం మా ఈ 25వ వార్షిక సంవత్సరాన్ని భారతదేశపు బిజినెస్‌లో అతిగొప్ప ఏడాదిగా నిలుపుతోంది అని చెప్పారు.



# ‘డిజిటల్ అరెస్ట్’ మోసంపై ఎన్పీసీఐ అవగాహన కార్యక్రమాలు

**విశాఖపట్నం, నవంబరు 4, మేజర్‌న్యూస్:** డిజిటల్ అరెస్ట్ పేరుతో పెరుగుతున్న మోసాలు పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిరంతర కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ డిజిటల్ అరెస్టుపై అవగాహన పెంచి పౌరులను సాధికారంగా ఎన్పీసీఐ చేస్తోందన్నారు. “డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని, భారత్‌ను డిజిటల్-ఫస్ట్ ఆర్థిక వ్యవస్థ వైపు నడిపిస్తున్నాయి. ఇవి భద్రత మరియు సౌలభ్యాన్ని అందిస్తాయి. అయితే, డిజిటల్ చెల్లింపులను సురక్షితంగా ఉపయోగించడం, ఆన్‌లైన్ మోసాల గురించి అవగాహన కలిగి ఉండటం అత్యంత ముఖ్యం అన్నారు. భవిష్యత్తులో ఏర్పడే మోసాలను ముందే గుర్తించడం, వినియోగదారులు మరియు వారి కుటుంబాన్ని రక్షించడంలో ఎన్పీసీఐ సహాయపడుతుందని, అందరికి సురక్షితమైన, తక్కువ నగదు ఆధారిత ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది అన్నారు.” ‘డిజిటల్ అరెస్ట్’ మోసాల్లో, మోసగాళ్లు పోలీస్ అధికారులుగా తాత్కాలికంగా నటించి, బాధితులను డబ్బు పంపించడానికి లేదా వ్యక్తిగత సమాచారాన్ని ఇచ్చేలా మోసగాళ్లుగా ప్రేరేపిస్తారన్నారు. వీరు బాధితులు లేదా వారి కుటుంబ సభ్యులను చేర్చిన అబద్ధమైన చట్టపరమైన కేసులను రూపొందించి, ఫోన్ కాల్స్ ద్వారా సంప్రదించటం ప్రారంభించి, తర్వాత వీడియో కాల్స్‌కి మారుతారని, బాధితులపై ఆర్థిక మోసం లేదా ఇతర చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన ‘డిజిటల్ అరెస్ట్ వారెంట్’ అంటూ బెదిరించడం చేయడం జరుగుతుందన్నారు. భయాందోళనల వల్ల, బాధితులు మోసగాళ్ల ఆశయాలను అందిస్తారని, ఫలితంగా ఆర్థిక నష్టం మరియు గుర్తింపు దుర్వినియోగం ( యొక్క ప్రమాదం ఏర్పడుతుందన్నారు. పోలీస్, సిబిఐ, ఆదాయపు పన్ను అధికారులు, కస్టమ్స్ ఏజెంట్స్ వంటి ప్రభుత్వ సంస్థలను ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు చెప్పి సంప్రదిస్తే జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా వారు అత్యవసర చట్టపరమైన చర్యలు ప్రారంభమవుతాయని లేదా వారెంట్ ఉన్నట్టు చెప్పితే జాగ్రత్త అవసరం అన్నారు. వారు మీరు లేదా మీ కుటుంబ సభ్యులు నిధుల రద్దు, పన్ను దోపిడి, మాదకద్రవ్య సరఫరా వంటి గంభీర నేరాలలో పాల్గొన్నారని ఆరోపించవచ్చు అని చెప్పారు. మోసగాళ్లు సాధారణంగా వీడియో కాల్స్‌లో పాల్గొని, పోలీస్ యూనిఫారమ్‌లు ధరించి, ప్రభుత్వ లోగోలు ఉపయోగించి, లేదా అధికారిక శబ్దాలను సృష్టించి నిజమైనవారిలా, అధికారపూర్వకంగా మరియు భయపెట్టేలా కనిపిస్తారన్నారు. వారు అరెస్ట్ లేదా తక్షణ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరిస్తూ, వేగవంతమైన ప్రతిస్పందన కోరుతారు. కొన్ని సందర్భాల్లో, వారు పోలీస్ స్టేషన్ లాంటి వాతావరణాన్ని సృష్టించి బాధితులను విశ్వసనీయతలో నమ్మింపజేస్తారని, ఇటువంటి విషయాల్లో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని సూచించారు.

## మండల స్థాయి “చేకు ముకి ” పోటీలలో శ్రీ భవాని విద్యానికేతన్ ఘన విజయం




**అచ్చుతాపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలోని స్థానిక జడ్పీ హై స్కూల్ లో ఈ రోజు జె వి వి సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి “చిక్కిముక్కి” పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో మొత్తం 20 పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో శ్రీ భవాని విద్యానికేతన్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి, 1వ, 2వ, 3వ స్థానాలు సాధించి జిల్లా స్థాయి చిక్కిముక్కి పోటీలకు అర్హత పొందారు. మొదటి బహుమతులు (1వ స్థానం) సాధించిన విద్యార్థులు: ఎం. కుందన, కె. లోకజ్ఞ, సిహెచ్ .సహస్ర రెండవ బహుమతులు (2వ స్థానం) సాధించిన విద్యార్థులు ఎం. జయశ్రీ, ఎం. రితేష్ కుమార్, ఎన్. వైష్ణవి జిల్లా స్థాయి పోటీలు అనకాపల్లి లో జరగనున్నాయి. పాఠశాల మేనేజ్‌మెంట్ విద్యార్థులను, టీచర్లను అభినందించింది. ఈ కార్యక్రమంలో జె వివి జిల్లా కోఆర్డినేటర్ శ్రీ వెంకట అప్పారావు విజేత విద్యార్థులను, పాల్గొన్న అన్ని పాఠశాల ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ కన్వీనర్ బి ఎస్ ఆర్ కుమార్ మరియు ఇతర పాఠశాల హెడ్ మాస్టర్స్ పాల్గొన్నారు

## ఐకానిక్ పసుపు బామ్‌ను తిరిగి విడుదల చేసిన అమృతాంజన్ హెల్త్‌కేర్ ఇండియా

**విశాఖపట్నం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** అమృతాంజన్ పసుపు బామ్ (చిన్న ఉపశమనపు డబ్బా) 130 సంవత్సరాలకు పైగా భారతదేశంలోని ప్రతి ఒక్కరి దైనందిన జీవితాలలో గాఢంగా పెనవేసుకుపోయింది. ఇది పడకగదిలో ఉన్నా, ట్రావెల్ బ్యాగ్‌లో ఉన్నా, లేక తలనొప్పి లేదా ఒళ్లు నొప్పి వచ్చినప్పుడల్లా ఒక చేతి నుండి మరొక చేతికి ప్రేమగా అందించబడినా, దాని ఉపశమనం కలిగించే సువాసన, సాంత్వననిచ్చే స్పర్శతో కేవలం ఉపశమనం మాత్రమే కాక, అపురూపమైన జ్ఞాపకాలను కూడా అందిస్తుంది. చాలా మందికి, ఇది కేవలం ఒక ఉత్పత్తి కాదు. వారి కుటుంబ కథలో ఒక భాగం, ఒక శతాబ్దానికి పైగా చెక్కుచెదరని నమ్మకానికి, ధైర్యానికి ప్రతీక. ఈ ప్రయాణం అమృతాంజన్ దూరదృష్టి గల వ్యవస్థాపకులు కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు తో ప్రారంభమైంది. 1867లో ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నంలో జన్మించిన ఆయన కేవలం ఒక పారిశ్రామికవేత్త మాత్రమే కాదు, స్వాతంత్ర్య సమరయోధుడు, పాత్రికేయుడు, సంఘ సంస్కర్త కూడా. 1893లో, ఆయన అమృతాంజన్ బామ్‌ను పరిచయం చేశారు. దీనిని భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో పంపిణీ చేసి, ప్రజలకు సహజ ఉపశమనాన్ని అందించారు. తరువాత, ఆయన ‘ఆంధ్ర పత్రిక’ అనే తెలుగు వార్తాపత్రికను స్థాపించారు.

## ఉమా ధర్మ లింగేశ్వర స్వామి వారి గిరి ప్రదర్శన భక్తులు పాల్గొని విజయవంతం చేయాలి

**– ఆలయ కమిటీ సభ్యులు**

**అనకాపల్లి, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం పంచదారల ఉమా ధర్మ లింగేశ్వర స్వామి వారి గిరి ప్రదర్శన 05-11-2025 వా తేదీన దారపాలెం కొండయక్క విశిష్టత పంచదారలుగా పేరుపొంది ఐదు దారాల నుంచి నిరంతరంగా నీరు ప్రవర్తిస్తు ఉంటుంది ఆధార 14 కిలోమీటర్ల పొడవైనటువంటి ఏకరా 14 కిలోమీటర్ల పొడవైనటువంటి ఏకరాతి కొండ పంచదారల కొండ



దాని చుట్టూ సుమారు 28 కిలోమీటర్లు దూరం గిరి ప్రదర్శన చేస్తే మనుషులు అనుకున్న కోరికలన్నీ తీరి ఆరోగ్యం ఐశ్వర్యం కలుగుతుందని భక్తులకు నమ్మకం గత సంవత్సరం నిర్వహించినటువంటి గిరి ప్రదర్శన మొదటి సంవత్సరం అయినప్పటికీ భక్తులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేశారు కార్తీకమాసంలో వచ్చే సోమవారం మరియు శనివారాలు ప్రత్యేక పూజలు అభిషేకాలు స్వామి వార్లకు చేయడం జరుగుతుంది గిరి ప్రదర్శన రోజు ఆలయ కమిటీ వారు గిరి ప్రదర్శన రోజు గిరి ప్రదర్శన జరిగే దారిలో అనేక రకములుగా 5వ తేదీన జరిగే గిరి ప్రదర్శనలో గిరి ప్రదర్శనలో భక్తులందరూ వేలాదిగా భక్తిశ్రద్ధలతో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలీ కమిటీ వారు కోరుకుంటున్నారు.

## మండల కేంద్రానికి నూతన 108 వాహనం కేటాయింపు

**రావికమతం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి నూతన 108 వాహనం కేటాయించారు. ఆపద సమయం లో ఉన్నవారికి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంది. ప్రమాద సమయంలో మండలంలో సేవలు అందించేందుకు గతంలో కేటాయించిన వాహనం గత నెల 5వ తేదీన మూలకు చేరుకుంది. టైర్లు అరిగిపోయి డోర్లు ఊడిపోయి ముందుకు కదలలేని స్థితికి చేరుకోవడంతో షెడ్డు కు తరలించారు. ఆనాడు నుంచి




రోలుగుంట, మాడుగుల కేంద్రాలకు కేటాయించిన వాహనాలు రావికమతం మండలంలో అత్యవసర సేవలకు సమాచారం అందుకున్న నేపథ్యంలో ఆలస్యంగా ఇక్కడకు చేరుకుంటుంది. దీనిపై బాధిత కుటుంబ సభ్యుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. దేనికి స్పందించిన ప్రభుత్వం నూతన 108 వాహనం మండలానికి కేటాయించింది.

## నెల రోజుల వ్యవధిలో ఒకే ప్రాంతంలో 4 వ సారి కురుకుపోయిన లోడ్ లారీ

**రావికమతం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో గుడివాడ పంచాయతీ దాసరయ్యపాలెం వద్ద మంగళవారం భారీ లోడ్ లారీ ఆర్ ఇ సి రోడ్డులో కూరుకుపోయింది. ఇదే ప్రాంతంలో ఇదే భారీ లోడుతో వెళుతున్న లారీ కూరుకుపోవడం నెలరోజులు వ్యవధిలో ఇది నాలుగోసారి. అయినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు కనీసం గుంతలను పుడ్చకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి




రావికమతం నుంచి తట్టబంధ వరకు ఉన్న ఆర్ ఇ సి రోడ్డు గత 15 సంవత్సరాలుగా ఎటువంటి నిర్వహణ లేకపోవడంతో రోడ్డు పొడుగునా భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. గుడ్డిప నుంచి తట్టబంధ మధ్యలో భారీ గోతులు ఏర్పడడంతో ఆర్టీసీ యాజమాన్యం బస్సులు నడపలేమని చేతులెత్తేసారు. ఈ కారణంగా ఐదు పంచాయతీల ప్రజలు కు బస్సు సౌకర్యానికి నోచుకోలేదు. ఏళ్ళు గడుస్తున్నప్పటికీ దీనిని అభివృద్ధి చేయాలని పాలకులకు అధికారులకు పట్టలేదు. ఇకనైనా స్పందించి తాత్కాలిక మరమ్మతులు అయినా చేపట్టాలని ఎర్రవాయి ప్రాంత వాసులు కోరుతున్నారు.

## చీమలపల్లిలో ఘనంగా అంబలం పూజ

**అచ్చుతాపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో చీమల పెల్లిమండలంలో చీమలపల్లి గ్రామంలో మంగళవారం గుర్రాల రాంబాబుమంగళవారం గుర్రాల రాంబాబు 18వ పడి సందర్భంగా అయ్యప్ప స్వామిఅయ్యప్ప స్వామి అంబలం పూజఅంబలం సుమారుగా ఈ పూజా కార్యక్రమంలో 1000 మంది స్వామి లు పాల్గొన్నారు. చీమల పెల్లిలో ఒకసారి భక్తి భజన పాటలు అభివృద్ధి చీమల పెల్లిలో ఒకసారి భక్తి భజన పాటలుతో పండగ సందులు పండగ సన్నది నెలకొంది



## మరిన్ని మాంబ అమ్మవారి ఉత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



**పరవాడ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో గల వెన్నెల పాలెం గ్రామంలో ఈనెల 6 తేదీన భక్తుల పాలిట కొంగుబంగారం,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు అమ్మవారి జాతరలో నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించి ముద్రించిన గోడపత్రికను మంగళవారం స్థానిక నాయకులతో కలిసి తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి,మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెన్నెల ఏకుల అప్పారావు,వెన్నెల అప్పలనాయుడు, వెన్నెల వెంకి నాయుడు, మాజీ ఎంపీటీసీ పైల రతాల సన్యాసిరావు, ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, వెన్నెల నరసింహారావు, పైల జూనియర్ అప్పలనాయుడు, పైల ప్రసాద్, లోకిరెడ్డి అభినాయుడు, భోజంకి అప్పలనాయుడు, గొంప మారునాయుడు, వెన్నెల వెంకట గిరి, వాసిరెడ్డి ఈశ్వరరావు, బండారు వీరునాయుడు, బండారు సతీష్, పైలా శివశంకర్, వెన్నెల ప్రసాద్, పైల రమణాజీ తదితర స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో ప్రభుత్వ పాఠశాల భవనాలు

## – బిక్కు బిక్కుమంటూ చదువులు కొనసాగింపు



**డంబ్రిగుడ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాల భవనాలు శిధిలావస్థలో చేరి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్తిలో ఉండడంతో గిరి విద్యార్థులు బిక్కు బిక్కుమంటూ చదువులు కొనసాగిస్తున్నారు.మండలంలో కొర్రాయి పంచాయతీ కర్రబల్లి, అరమ పంచాయతీ తుంద్రంగూడ ప్రాథమిక పాఠశాలలు పూర్తిగా మరమ్మత్తుకు గురై ఉన్నాయి.ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఏ క్షణాన ఏంజరుగుతుందో తెలియని పరిస్థితిలో విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.తక్షణమే అధికారులు స్పందించి శిధిలావస్థలో చేరిన భవనాలను పూర్తిగా కూల్చివేసి కొత్త భవణాలను నిర్మించాలని గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి

## : డి ఐ ఓ కమల కుమారి



**అరకులోయ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** గిరిజన గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు (మెడికల్ క్యాంప్) నిర్వహించాలని వైద్యాధికారులు,వైద్య సిబ్బందిని అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి (డి ఐ ఓ)డాక్టర్ చట్టు.కమల కుమారి ఆదేశించారు. జిల్లాలోని హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పి హెచ్ సి)ను ఆమె ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. పి హెచ్ సి నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి (డి ఐ ఓ)డాక్టర్ చట్టు.కమలకుమారి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు.ఇంటింటికి వ్యాధులపై వివరించి ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.గ్రామాల్లోని గిరిజనులు వ్యాధులకు గురైనప్పుడు వెంటనే సమీప ఆసుపత్రులను ఆశ్రయించి వైద్య సేవలు పొందేటట్టు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ఈ సీజన్ లో ఆశ కార్యకర్తలను అప్రమత్తం చేయడంలో భాగంగా పలు అంశాలపై అవగాహన కల్పించినట్టు ఆమె తెలిపారు. వ్యాధుల నివారణ,గర్భిణీల సేవలు,టీకాల ప్రయోజనం, కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలపై సంపూర్ణంగా అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని బాలింతలు,గర్భిణీలకు ఆశ కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉండాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డాక్టర్ చట్టు.కమల కుమారి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువులు వైద్యాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# అరకులోయలో ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్

**అరకులోయ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** అరకులోయ అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో "ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రోగ్రాం" నిర్వహిస్తున్నట్టు విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యూనివర్స్ తెలిపారు. నియోజకవర్గ కేంద్రం అరకు లోయలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడుతూ డుంబ్రిగుడ మండలంలోని సొవ్వా గ్రామం గిరిజనులు, విశ్వం ఫౌండేషన్ సంయుక్తంగా ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నాయన్నారు.అరకులోయ వాలీబాల్ క్రీడా మైదానంలో ఈనెల 8,9వ తేదీల్లో వరుసగా రెండు రోజులపాటు ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రోగ్రాం జరుగుతాయని ఆయన తెలిపారు.ఈ మేరకు ప్రజా సైన్స్ ఎగ్జిబిషన్ ప్రోగ్రాంలో పాల్గొనడానికి ఆసక్తి కనబరిచే విద్యార్థులు క్రియేటివిటీ చార్టులతో హాజరుకావాలని ఆయన సూచించారు.మరిన్ని వివరాలు తెలుసుకోగోరేవారు ఈ ఫోను నెంబర్ 9492445259 కు సంప్రదించవచ్చని విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యూనివర్స్ తెలిపారు.

# అరకులోయలో చెకుముకి సైన్సు సంబరాలు



**అరకులోయ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలో చెకుముకి సైన్సు సంబరాలు మంగళవారం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ సహకారంతో జన విజ్ఞాన వేదిక(జెవివి)ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. చెకుముకి సైన్స్ సంబరాల్లో భాగంగా మండల స్థాయిలో విద్యార్థులకు టాలెంట్ టెస్టులు పెట్టారు.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్టులలో వివిధ పాఠశాలలకు చెందిన 36 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చెకుముకి పోటీల్లో పాల్గొని ప్రతిభను కనబరిచారు.ఈ సైన్స్ ఎగ్జామ్ లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు మండల విద్యాశాఖ నెంబర్ 2 అధికారిణి పి.భారతిరత్నం, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. మోహన్ రావు ధ్రువీకరణ పత్రాలు,బహుమతులు అందజేశారు.చెకుముకి సైన్సు సంబరాల్లో విద్యార్థినీ, విద్యార్థులు తమ శాస్త్రీయ అవగాహన,ఆవిష్కరణా ప్రతిభ,సృజనాత్మకత ఆలోచనన ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ సుబన్ బోడ్నాయక్, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు కె.బాలరాజు, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మహేష్,జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు ఎస్. నాగభూషణం,పి.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన పక్కాగా నివేదికలు రూపొందించాలి

## – పంట నష్ట వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి
## – అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
## – అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



**కోటబొమ్మాళి, నవంబరు 4, మేజర్‌న్యూస్:** జిల్లాలో మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కష్టకాలంలో ప్రభుత్వం తోడుగా నిలిచిందన్న సంతృప్తి రైతుల్లో కలిగేలా చర్యలు ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వ్యవసాయ శాఖ అధికారులను అదేశించారు.ప్రతి గ్రామానికి వెళ్లి పంట నష్ట వివరాలు సమగ్ర నమోదు చేయాలని సచించారు..నష్టపోయిన ప్రతి రైతుకూ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలి. పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలిచి పక్కాగా నివేదికలు రూపొందిం చాలి.ఆదేశించారు. పంచాయతీ శాఖ అధికారులకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిర్మాణాల్లో నాసిరకమైన పనులు జరిగితే సహించేది లేదని... అందుకు పర్యవేక్షణ అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పనులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో జరగాలని స్పష్టం చేశారు.అన్ని గ్రామాల్లో పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రధానంగా డ్రైనేజీ, సీసీ, బీటీ రహదారులు పనులు వేగవంత చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్ధేశించిన పనులకు ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులు చేయాలని సూచించారు.ప్రజలను నుంచి వినతలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతలు త్వరితగతిన పరిష్కరించాలని అధికారుకు ఆదేశించారు. నాలుగు మండలాల తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనధికార, ఆక్రమణలకు నిర్మాణాలకు అడ్డాగా... పేట!

**నరసన్నపేట, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ అక్రమ కట్టడాలకు అడ్డాగా మారింది. అధికారుల నిర్లక్ష్యం దీనికి తోడైంది.రాజకీయ నాయకుల ప్రొద్భలం అధికమయింది.రెవెన్యూ పంచాయతీ అధికారుల వత్తాసు ఎక్కువైంది. పట్టణంలో అనేక చోట్ల ఆక్రమణలు అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని నిర్మాణాలు జోరుగా ఊపందుకుంటున్నాయి. రాజుల చెరువులో ఆక్రమణలకు అంతులేకుండా పోతుంది. ఇందిరా నగర్ లో అనుమతులు లేని



అపార్ట్మెంట్ నిర్మాణం జోరుగా సాగుతుంది. హనుమాన్ నగర్లో నాలుగు అంతస్తుల డాబాలు నిర్మిస్తున్నారు.జయలక్ష్మి కాంప్లెక్స్ ఆవరణలో అనుమతులు అనుమతులు లేని ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి .కంబకాయ జంక్షన్ వద్ద అనుమతి లేని నిర్మాణము రాజకీయ అండతో కొనసాగుతుందని, మారుతీనగర్ జంక్షన్ వద్ద వంశధార కాలవ కబ్జా చేసి నిర్మాణం కొనసాగుతుంది. ప్రభుత్వ స్థలంలోని గ్రామపంచాయతీ చేతిపంపును తొలగించి హొటల్ పార్కింగ్ స్థలం గ్రామపంచాయతీ అధికారులు అప్పగించారని వార్తలు సోషల్ మీడియా వేదికగా హల్ చల్ చేస్తున్నాయి. అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలపై, ఆక్రమణలపై, అనుముతులులేని నిర్మాణాలపై నోరు మెదపడం లేదు. ప్రభుత్వ భూములను చెరువులను, ఆస్తులను, అందిన కాడికి చక్కబెడుతున్నా కనీస చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు పట్టణ ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కొత్తూరు లో బీజేపీ ఆత్మనిర్భర్ భారత్

## – మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటా స్వదేశీ ప్రతీ ఇంటా స్వేదేశీ

**కొత్తూరు, నవంబర్ 04, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలంలో బిజెపి జిల్లా కార్యదర్శి పనుకు సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు పర్యవేక్షణ లో



ఇంటింట స్వదేశీ ప్రతీ ఇంట స్వదేశీ ప్రచారం చేశారు. వ్యాపార సంస్థలు, పండ్ల దుకాణాలు,తదితర కేంద్రాల్లో స్వదేశీ వస్తువులు వినియోగించాలని ప్రచారం చేస్తూ కర పత్రాలు పంపిణీ చేశారు. స్వదేశీ వస్తువులు వినియోగ, ఆవశ్యకత మండల కేంద్రం లో ప్రజలకు వివరించారు.మన దేశం లో మనం తయారు చేసిన వస్తువులనే మాత్రం వాడుదాం అన్న నినాదం తో ప్రచార కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించారు.మండల కమిటీ, శక్తి కేంద్రాల ఇంచార్జీ లు,మరియు బూత్ కమిటీ లు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసేవారు సిద్ధంగా ఉండాలని కార్యక్రమానికివిచ్చేసిన పార్టీ ఇంచార్జి పనుకు సూర్యానారాయణ అన్నారు.పలు గ్రామాల్లో బూత్ కమిటీలను పరిశీలించారు. పార్టీ అభివృద్ధి కి అందర్నీ కలుపుకొని తీసుకొని వెళ్లాలని అన్నారు.కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి కొంచాడ ఇల్లం నాయుడు,ఆనందరావు,సత్య, జాన్ కటారీ,యండవ రవి, మండల కార్యదర్శి ప్రభావతి,జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ నరసింహ మూర్తి , పళ్ళ అప్పలరాజు ,రేగేటి భాస్కరరావు, ఆనందరావు,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏ. కొత్తపల్లి కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

**దేవరాపల్లి, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** కార్తీక శుద్ధద్వాదశి పర్వదినం సందర్భంగా ఏ. కొత్తపల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం వద్ద ఆలయ అర్చకులు ఆదిత్య శర్మ పర్యవేక్షణలో కోదండరామ మహిళా భక్తులు ఆధ్వర్యంలో లక్ష ఒత్తులు దీపాలంకరణ సేవ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా



దేవరాపల్లి మండల ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, సర్పంచ్ వెంకట రమణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చిన్నారుల వ్యాక్సిన్ పై నిర్లక్ష్యం తగదు

**– ఏ ఆశ, ఏ.ఎన్.ఎం లకు మెమోలు**

సంతబొమ్మాళి, నవంబర్ 4,మేజర్ న్యూస్: ప్రభుత్వం అందించే వ్యాక్సిన్ ను చిన్నారులకు క్రమం తప్పకుండా వేయాలని టెక్కలి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మేరీ కేథరిన్ అన్నారు. మండలం నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించి పీహెచ్సీ సిబ్బంది, ఆశా వర్కులతో సమావేశంలో ఆమె పాల్గొన్నారు. చిన్నారులకు వ్యాక్సిన్ వేయడంలో నిర్లక్ష్యం వహించిన ఆరోగ్య సిబ్బంది ,ఆశావర్కర్ పై మండిపడ్డారు. చిన్నారికి వ్యాక్సిన్ వేయలేదని తల్లిదండ్రులు చెప్పి 15 రోజులు కావస్తున్నా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, సమాధానం చెప్పవలసిన అవసరం మీకు లేదా అంటూ ప్రశ్నించారు. ఇంకోసారి ఇలా జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాక్సిన్ ఎందుకు వేయలేదని సంబంధిత ఆశ వర్కర్ నుండి లిఖితపూర్వకంగా వివరణ తీసుకున్నారు. సంబంధిత ఆశ ఏఎన్ఎం లకు వైద్యాధికారులు మెమోలు జారీ చేశారు. చిన్నారులకు వ్యాక్సినేషన్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత ఆశ



అధికార నాయకులకు సంప్రదించడంతో, ఆ అధికార పార్టీ నాయకులు వైద్యాధికారులకు ఫోన్ చేసి సంబంధిత ఆశా పై ఎటువంటి చర్యలు తీసుకోకూడదని ఒత్తిడి తేవడం కొసమెరుపు. చిన్నారులకు వ్యాక్సిన్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఆశ, వైద్య సిబ్బందిపై అధికార పార్టీ నాయకులు చర్యలు తీసుకోకుండా వారిని వెనకేసుకు రావడం విశేషం. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్ పరిమళ ఉన్నారు.

## పథకాల సాధించిన జూనియర్ కళాశాల విద్యార్థులు

**శ్రీకాకుళం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ఇటీవల గుంటూరు జిల్లా రవీంద్ర పాడు హై స్కూల్ మైదానంలో జరిగిన అండర్ 19, అండర్ 17 విభాగాల్లో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఆమదాలవలస మండలం తొగారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇరువురు



విద్యార్థులు పథకాలు సాధించారు. అండర్ 17 సంవత్సరాల విభాగంలో 69 కేటగిరీలో మాధురి మురళి స్నాచ్ అండ్ క్లీనర్ జర్క్ విభాగాల్లో 160 కేజీలు బరువును ఎత్తి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని సాధించాడు. అలాగే అండర్ 19 విభాగంలో సంపద రావు కిరణ్ స్నాచ్ అండ్ క్లీన్ అండ్ జర్క్ విభాగాల్లో 120 కేజీలు బరువు ఎత్తి ద్వితీయ స్థానంలో నిలిచి రజిత పథకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వర్మ తెలిపారు. ఈ పోటీలు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కళాశాల వద్ద మంగళవారం అభినందించా

## కేన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి 54 వేలు ఆర్థిక సహాయం

**– దాతృత్వం చాటుకున్న లఖందిడ్డి వాసులు**

**– దాతలను అభినందించిన గ్రామ పెద్దలు**

**కోటబొమ్మాళి, నవంబరు 4, మేజర్‌న్యూస్:** గత రెండేళ్లుగా బ్లడ్ కేన్సర్ తో బాధపడుతున్న ఓ చిన్నారికి హైదరాబాద్ లో నివసిస్తున్న లఖందిడ్డి గ్రామ వాసులు 54 వేలు ఆర్థిక సహాయం అందించారు. పూర్తి వివరాల్లోకి వెళితే లఖందిడ్డి గ్రామానికి చెందిన తోటాడ సోమయ్య హైదరాబాద్ లో చిన్న చిన్న పనులు చేసుకుంటూ తన కుటుంబం తో జీవించేవాడు.అయితే అతని కుమార్తె కు బ్లడ్ కేన్సర్ రావడం తో మొదట హైదరాబాద్ లో ఆసుపత్రిలో



చూపించి అక్కడ వైద్యం చేపించటానికి ఆర్థిక వనరులు లేకపోవడంతో విశాఖపట్నం తీసుకు వచ్చి గత రెండేళ్లుగా ఆ చిన్నారికి చికిత్స చేస్తున్నారు. విషయం తెలుసుకున్న హైదరాబాద్ లో జీవిస్తున్న లఖందిడ్డి వాసులు అందరూ కలసి 54 వేలు సమకూర్చి హైదరాబాద్ పోలీస్తా బాధ్యతలు నిర్వహిస్తున్న సనపల గోవిందరావుకు అందజేశారు.ఆయన విశాఖపట్నం వెళ్లి క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారి తండ్రి తోటాడ సోమయ్యను కలిసి అందజేశారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా మేమంతా ఉన్నాం అధైర్యం పడొద్దు అని భరోసా ఇచ్చారు. నా కుమార్తెకు ఆరోగ్య సమస్య ఉందని హైదరాబాద్ లో పోలీస్ వ్యవస్థలో పనిచేస్తున్న సనపల గోవింద కు తెలియజేయగానే వెంటనే స్పందించి తనతో పాటు హైదరాబాద్ లో ఉన్న లఖందిడ్డి గ్రామస్తులు మరియు గతంలో నేను పనిచేసిన పెయింటింగ్ మేస్త్రీలు అందరూ తమకు తోచిన సహాయాన్ని నాకు అందిచడం ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తోటాడ సోమయ్య తెలిపారు.

## అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఎన్టీఆర్ హాస్పిటల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. భోజనం రుచి చూసి, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు. మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలని, సమయపాలన పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు. క్యాంటీన్ పరిసరాల పరిశుభ్రత, సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కె. చక్రవర్తి, ఆర్డీవో అయేషా పాల్గొన్నారు.

## భారీ వాహనం తరలింపు తో ప్రజలు ఇక్కట్లు

**– పోలీస్ విద్యుత్ శాఖ అధికారుల పర్యవేక్షణ**

**– సుమారు పది గంటల కాలం విద్యుత్ సరఫరా నిలిపివేత**

**– కొత్తూరు నాలుగు రోడ్ల జంక్షన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు ట్రాఫిక్ పర్యవేక్షణ**

**కొత్తూరు, నవంబర్ 04, మేజర్‌న్యూస్:** ఉత్తరాది లో నిర్మిస్తున్న ఆక్సీజన్ ప్లాంట్ కు కంప్రెసర్ ఆక్సీజన్ ఎక్విప్మెంట్ తో తరలిస్తున్న అతి భారీ వాహనం వలన కొత్తూరు లో రాకపోకలకు మంగళవారం తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఈ వాహనం తరలింపులో పోలీస్, విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సుమారు 26 అడుగుల ఎత్తు గల వాహనం వెళ్లే మార్గంలో



విద్యుత్ సరఫరా ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు నిలిపివేశారు. వాహనం వెళ్లేముందు విద్యుత్ వైర్లు ముందస్తుగా తొలగించగా పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధ కరించారు. వాహనం తరలింపులో ఇటువంటి అవాంఛ నీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు.

## గీత కార్మికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**– ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం మండిపాటు**

**సంతబొమ్మాళి, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రాచీన కల్లుగీత వృత్తిని జీవనోపాధిగా చేసుకున్న గీత కార్మికులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం మండిపడింది. మంగళవారం కోదూరు సొసైటీ ఆధ్వర్యంలో పాలతలగాం గ్రామంలో ఏర్పాటు చేసిన గీత కార్మికుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొర్లె ఎర్రయ్య దుబ్బ కోటేశ్వరరావు తీవ్ర ధ్వజమెత్తారు. అధ్యక్షులు గొర్లె ఎర్రయ్య మాట్లాడుతూ గీత కార్మికుల స్థితిగతులపై ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. అందుకు సంఘంను బలోపేతం చేయడమే తక్షణ కర్తవ్యం అని అన్నారు. కార్యదర్శి దుబ్బ కోటేశ్వరరావు మాట్లాడుతూ విధానాలతో గీత కార్మికులను అణగదొక్కిందని అన్నారు. చెట్టుకు పన్ను కట్టించుకోవాల్సింది పోయి పన్ను రద్దు చేస్తూ గీత కార్మికుల సొసైటీలు దెబ్బతీయుటకు పెద్ద ఎత్తున ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు.కల్లును శీతల పానీయంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ వాటి స్థానంలో బెల్ట్ షాపులతో కల్లును అమ్మనీయకుండా ప్రభుత్వం దెబ్బతీస్తుందని ఆరోపించారు. గీత కార్మికులు ఎన్నో సమస్యలతో ఇబ్బంది పడుతున్నప్పటికీ పరిష్కరించవలసింది పోయి గీత వృత్తిపై అనుమానపు నీడలు కనిపిస్తున్నట్లు ఆవేదన చెందారు.కల్లు గీత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకునేలా కల్లు పాలసీ రూపొందించాలని డిమాండ్ చేశారు. గీత వృత్తిని ఆధునికరించి అభివృద్ధి చేయుటకు ప్రభుత్వం తక్షణ కర్తవ్యం గా భావించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొన్ని నారాయణరావు లక్ష్మణరావు శ్రీనివాస్ కృష్ణ రాజారావు ప్రసాద్ వీరస్వామి రామ్మూర్తి త్రినాధరావు రాంబాబు సతీష్ పలువురు పాల్గొన్నారు.

## ఈ "పంచాయతీకి" ఏమైంది !

**నరసన్నపేట, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ఈ పంచాయతీకి ఏమైంది? మేజర్ పంచాయతీ ప్రజల లో ఉద్భవించిన ప్రశ్న? ఒకపక్క ఆక్రమణలు, అక్రమ అనుమతి నిర్మాణాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు, మరో ప్రక్క డ్రైనేజ్ సమస్యలు, వీధులలో పారుతున్న మురుగునీరు, అందని తాగునీరు, ప్రతిరోజు ఏదో ఒక వీధిలో సమస్య, వెలగని వీధిలైట్లు, కొన్ని నెలలుగా పట్టించుకోని వైనం. అంతంత మాత్రంగా పారిశుధ్యం.. విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులు, నిరోధించలేకపోతున్న పంచాయితీ, ప్రజా ఆరోగ్యం మంచాన పడుతుంది. నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రజలు, పట్టణ ప్రజలు గత కొన్ని నెలలుగా ఈ



సమస్యలన్నీ అనుభవిస్తూ ఉన్నారు. ప్రశ్నించినా సమాధానాలు ఇచ్చేందుకు మొగ్గు చూపని యంత్రాంగం. ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన గ్రామపంచాయతీ పాలకవర్గం. సమస్యలపై కనీస స్పందన లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. అన్ని ప్రశ్నలకు ఈవో మౌనవ్రతం, సిబ్బంది సహకరించకపోవడం, అధికారుల సమన్వయ లోపం, ప్రజా ప్రతినిధుల అలసత్వంతో గ్రామపంచాయతీ పాలన గాడి తప్పిందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ పాలకవర్గం మరికొన్ని నెలలలో పదవీకాలం పూర్తి కావస్తుంది. ఈ కొద్ది నెలలైనా ప్రజలిచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, మేజర్ పంచాయతీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గణిత ప్రతిభా పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



**నరసన్నపేట, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షల్లో పోలాకి మండలం ఈదులవలస ఆదర్శ పాఠశాల 8వ తరగతి విద్యార్థులు, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకొని జిల్లా స్థాయి పరీక్షకు ఎంపికయ్యారు. విద్యార్థులను ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, గణిత ఉపాధ్యాయులు పప్పు రాజ్, బిందు మాధవి, విశాలాక్షి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

## భీమిలి నియోజకవర్గం పిఏసిఎస్ లు..
## డిసిసిబి చైర్మన్ కోన తాతారావు తో భేటీ



అనందపురం, నవంబర్ 4, మేజర్‌న్యూస్: విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ కోన తాతారావును భీమిలి నియోజకవర్గం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్ పర్సన్ లు మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సంఘ చైర్మన్లు పలు షేర్ కాపిటల్ పై ఇంట్రెస్ట్, సంఘాలకు ఇవ్వాల్సిందిగా, ఈ క్రాఫ్ట్ సర్టిఫికెట్ లేకుండా రుణాలు మంజూరు చేసినట్లయితే రైతులకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు అందులో భాగంగా వడ్డీరేట్లు తగ్గింపు, రైతుకు కావలసిన స్థూల సూక్ష్మ యంత్ర పరికరాలు, ఎస్టీ అథర్ లోన్స్, సహకార సంఘాలు భవనాలు, ప్రహరీ గోడలు వెంటనే నిర్మించాలని, అలాగే సాకార సంఘాల అభివృద్ధికి సహకరించాలని, ప్రస్తుతం వ్యవసాయం మీద ఆధారపడి జీవనోపాధిని సాగిస్తున్న రైతులకు అది తక్కువ రేట్లకే వడ్డీ రుణాలు అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం పిఏసిఎస్ చైర్మన్లు గంట్రెడ్డి సోంబాబు, రౌతు నాగరాజు, పాండ్రంకి అప్పలరాజు, పద్మనాభం చైర్మన్లు బర్నాలసత్య శ్రీనివాసరావు, అన్నమయ్య, శ్రీరాములు, గణేష్, భీమిలి మండలం చైర్మన్లు, జి .ఎల్లయ్య పాల్గొన్నారు.

### మంగళగిరి జనవాణి కార్యక్రమంలో
## విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీ



విశాఖపట్నం, నవంబర్ 4, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో మంగళవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అక్కడకు వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. అలాగే వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సత్వరం పరిష్కరించాల్సిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. అప్పటికప్పుడు పరిష్కారం కాని సమస్యలపై సంబంధిత అధికారులకు, ఆ ప్రాంత నేతలకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జనసేన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు వేణు పాల్గొన్నారు...

### శివాలయంలో శివ తత్వం పుస్తకాలు పంపిణీ



భీమునిపట్నం, నవంబర్ 4, మేజర్‌న్యూస్: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శివ జన్మ రహస్యం పుస్తకాలను ట్రస్ట్ చైర్మన్ నిర్మలా తగరపువలస కొండపేట శివాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ మంచి సుగుణాలు ఉన్నవారికే శివ అనుగ్రహం లభిస్తుందని, పూజలు తో మనిషి శివ అనుగ్రహం పొందలేరని, మంచి గుణాలతో జన్మలు తగ్గించుకుని శివ దర్శనం పొందుతామని ఆమె వివరించారు. శివ తత్వం మనిషి జన్మ రహస్యం పుస్తకాలు తెలుగు ఇంగ్లీష్, హిందీ లలో ముద్రించి దేశంలో ఇతరదేశాలలో పంపిణీ చేస్తున్నామని చెప్పారు. తగరపువలస హోసిని లే అవుట్ లో కార్యాలయం ప్రారంభించి. దేవాలయాలు లో పుస్తకాలు పంపిణీ జరుగుతోందని చెప్పారు. శివ పిలుపుతో ఈ కార్యక్రమము చేపడుతున్నామని ఆమె చెప్పారు.

# ఐ ఒ టీ భద్రత పై శిక్షణ




విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 4, మేజర్‌న్యూస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆటాన మస్ లోని కంప్యూటర్ సైన్స్, సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం 2025 నవంబర్ 4 నుండి 8 వరకు ఐ ఒ టీ భద్రత" పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఆఫ్ డి పి ను నేడు ప్రారంభించారు. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఏం ఈ ఐ టీ వై స్పాన్సర్ చేసిన ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఐ ఎస్ సి ఏ ప్రాజెక్ట్ ఫేజ్ త్రీ కింద ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమానికి విశాఖపట్నంలోని సాంఖ్య టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు,సి ఈ ఒ గోపీ కుమార్ బులుసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపీ కుమార్ బులుసు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల సాంకేతిక నైపుణ్యం మరియు భాషా వారసత్వాన్ని గురించి వివరించారు భాష యొక్క ప్రాముఖ్యతను భద్రతతో అనుసంధానించే విధానాన్ని వివరించారు. భాష మరియు సంస్కృతి భద్రతా రూపాలు. మన మాతృభాషలో సాంకేతికతను అభివృద్ధి చేయడం ద్వారా, ఆవిష్కరణకు శక్తినివ్వడమే కాకుండా మన సాంస్కృతిక గుర్తింపును కూడా కాపాడుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఐఓటీ భద్రతా సవాళ్లు, డేటా ఎన్ క్రిప్షన్ యొక్క ప్రాముఖ్యత, సురక్షిత కమ్యూనికేషన్ మరియు స్థానిక భాష ఆధారిత భద్రతా చట్రాలను సమగ్రపరచడం వల్ల సైబర్ భద్రతను మరింత సమగ్రంగా మరియు బలంగా ఎలా చేయగలమో ఆయన వివరించారు. భారతదేశానికి సురక్షితమైన డిజిటల్ భవిష్యత్తును నిర్మించడంలో స్వదేశీ జ్ఞానం మరియు ప్రాంతీయ బలాన్ని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఐ ఒ టీ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించారు. పరస్పరం అనుసంధానించబడిన పరికరాలు విస్తరిస్తున్నందున. డేటా గోప్యత, నైతిక రూపకల్పన మరియు సైబర్ భద్రతను నిర్ధారించడం ప్రపంచ అవసరంగా మారిందని ఆయన అన్నారు. సురక్షితమైన మరియు స్థిరమైన ఐ ఒ టీ పర్యావరణ వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన పరిశోధకులు మరియు అధ్యాపక సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ యూ సి ఈ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శశి భూషణరావు మరియు విభాగం అధిపతి ప్రొఫెసర్ కె. వెంకటరావు, ప్రొఫెసర్ వి. వల్లి కుమారి మరియు ప్రొఫెసర్ ఎం. శశి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీల సిఫార్సు లకు పెద్దపీట
### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అధ్యక్షతన
### వాల్తేర్ డివిజనల్ ఎంపీల సమావేశం




విశాఖపట్నం, నవంబర్ 4, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలో వాల్టెయిర్ రైల్వే డివిజన్ ఎంపీల డివిజనల్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర పౌర విమానయాన మంత్రి కె. రామమోహన్ నాయుడు అధ్యక్షత వహించగా, తూర్పు కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న పది మంది ప్రముఖ పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు. అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీ ఎం రమేష్, రాజ్య సభ సభ్యులు గొల్ల బాబూరావు, అరకు ఎంపీ డా. జి. తనూజా రాణి, విజయనగరం ఎంపీ కె. అప్పల నాయుడు, కోరాపుట్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలక, బస్తర్ ఎంపీ, మహేష్ కశ్యప్, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ చర్చల సందర్భంగా డివిజన్ అంతటా రైల్వే మౌలిక సదుపాయాలు మరియు ప్రయాణీకుల సౌకర్యాలను పెంపొందించే లక్ష్యంతో నిర్మాణాత్మక సిఫార్సులను చర్చించారు. వాల్టెయిర్ డివిజన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీలు ప్రశంసించారు. రైలు సేవలు, స్టాప్‌లు మరియు ఆన్‌బోర్డ్ సౌకర్యాలకు సంబంధించిన వివిధ ఆందోళనలను కూడా ఎత్తిచూపారు. అమృత్ భారత్ స్టేషన్ల నిర్మాణం, అరకు, కోరాపుట్, జగదల్‌పూర్, రాయగడ మరియు శ్రీకాకుళం నుండి వివిధ గమ్యస్థానాలకు కొత్త రైలు సేవలను ప్రవేశపెట్టడం, చెన్నై, బెంగళూరు, తిరుపతి వంటి రద్దీగా ఉండే గమ్యస్థానాలకు రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచడం, ఉన్న సేవల విస్తరణ, కొత్త లైన్‌లతో సహా సామర్థ్యం పెంపుదల ప్రాజెక్టులు, డబ్లింగ్, ట్రిప్లింగ్ మరియు నాల్గవ లైన్ నిర్మాణం, కొత్త రోడ్ అండర్ బ్రిడ్జిలు మరియు రోడ్ ఓవర్ బ్రిడ్జిలు వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రాయగడ డివిజన్ ప్రారంభం, సౌత్ కోస్ట్ రైల్వే మొదలైన మౌలిక సదుపాయాలు. రైల్వేల నిరంతర పురోగతి మరియు సజావుగా పనిచేయడానికి ఎంపీలు తమ పూర్తి మద్దతును తెలిపారు. ప్రయాణీకుల సేవలు, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో సంస్థ యొక్క నిబద్ధతను ప్రశంసించారు. దీనికి ముందుగా తూర్పు కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ ఎంపీలను స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ జోన్ యొక్క కార్యాచరణ పనితీరు, ప్రధాన మౌలిక సదుపాయాల చొరవలు, ప్రయాణీకుల సేవలలో కొనసాగుతున్న మెరుగుదలలపై నవీకరణలను పంచుకున్నారు.వాల్టెయిర్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా, డివిజన్ అభివృద్ధి కార్యకలాపాలు, ఆర్థిక సంవత్సరం పనితీరు, అమృత్ భారత్ స్టేషన్ ప్రాజెక్టుల పురోగతి మరియు మౌలిక సదుపాయాల మెరుగుదల చర్యలపై వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎంపీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలకు కూడా ఆయన సమాధానమిచ్చారు. ఎంపీల సిఫార్సులకు అగ్ర ప్రాధాన్యత ఇస్తామని, వాటిని సముచితంగా పరిశీలిస్తామని జనరల్ మేనేజర్, డివిజనల్ రైల్వే మేనేజర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏ డీ ఆర్ ఎం(మౌలిక సదుపాయాలు) ఈరంకి సీతారాం, బ్రాంచ్ అధికారులు మరియు తూర్పు కోస్ట్ రైల్వేలోని వివిధ విభాగాల ప్రధాన అధిపతులు కూడా పాల్గొన్నారు.

## సెంట్రల్ జైలు లో తాత్కాలిక పనులకు ఇంటర్వ్యూలు



ఆరిలోవ, నవంబర్ 4, మేజర్‌న్యూస్: విశాఖ సెంట్రల్ జైల్లో ప్రారంభించిన డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ లో తాత్కాలిక ప్రాతిపదికన పని చేయుటకు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, అకౌంటెంట్-కమ్-క్లర్క్, మనస్తత్వవేత్త, కౌన్సిలర్, సామాజిక కార్యకర్త, నర్సు (పురుష), వార్డ్ బాయ్, పీర్ ఎడ్యుకేటర్ పోస్ట్ లకు ఈనెల 3, 4 తేదీలలో సెంటర్ జైల్లో నందు ఇంటర్వ్యూలు నిర్వహించారు. యం. ఆర్. రవి కిరణ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, కోస్తాంధ్ర రేంజ్, రాజమహేంద్రవరం వారు రిక్రూట్ మెంట్ చైర్మన్ గా ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలో అన్ని పోస్ట్ లకు సుమారు 93 మంది దరఖాస్తుదారులు పాల్గొన్నారు. ఈ నియామకాల్లో రిక్రూట్ మెంట్ బోర్డ్ సభ్యులుగా ఎస్. రాహుల్, పర్యవేక్షణాధికారి, కేంద్రకారాగారం, రాజమహేంద్రవరం, యం. మహేష్ బాబు, పర్యవేక్షణాధికారి, డాక్టర్ కె.వి. రామిరెడ్డి, పర్యవేక్షణాధికారి, ప్రభుత్వ మానసిక వైద్యశాల, విశాఖపట్నం , డాక్టర్ జి. వాసవి లత, ప్రొఫెసర్, కింగ్ జార్జ్ హాస్పిటల్, జి. వెంకట రమణ, విశాఖ జిల్లా సబ్ జైల్స్ అధికారులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 2 వార్డ్ ప్రెసిడెంట్ గా చిల్ల భాస్కరరెడ్డి...



భీమునిపట్నం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్: భీమిలి నియోజకవర్గం కన్వీనర్ మజ్జి శ్రీనివాసరావు( చిన్న శ్రీను) జీవీఎంసీ 2వ వార్డు అధ్యక్షుడుగా చిల్లా భాస్కర్ రెడ్డిని నియమించి 2వ వార్డు పూర్తి బాధ్యతలు ఆయనకు అప్పుచెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2వ వార్డు నాయకులు,కార్యకర్తలు,ఏ సమస్యకైనా, పార్టీకార్యక్రమాలు అయినా భాస్కర రెడ్డి నుండి ఫోన్ వస్తుందని,ఇక్కడ ఇంచార్జీ ఉందరని,అంతా అధ్యక్షుడు చిల్ల భాస్కర్ రెడ్డిఅయి పార్టీ విషయాలు చూసుకుంటారని,అలాగే రెండు రోజుల్లో వార్డు కమిటీలు కూడా వేస్తారని, ఈ విషయం రెండవ వార్డు నాయకులు కార్యకర్తలు గమనించ గలరనీ, ఈ సమావేశంలో అక్కరమాని మంగరాజు, జీరు. వెంకటరెడ్డి, బింగి.హరి కిరణ్ రెడ్డి, డబ్బీరు.ప్రశాంతి,చిప్పాడ.వెంకటేష్,గుండసి. మధు నాయుడు, తేడ్డపు.అప్పలరాజు,చిల్ల.సురినరసయ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ సిమ్ కార్డుల తో సైబర్ మోసగాళ్ల మాయ..!

- కస్టమర్ లకు తెలియకుండా వారి పేరుని సిమ్ లను ఆక్టివేట్ చేస్తున్న ముఠా
- సైబర్ సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన ముఠా
- ముఠా సహాయకుడిని అరెస్టు చేసిన పోలీసులు
- ఇలాంటి వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టాం

- నగర పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి




(విశాఖ క్రైం, మేజర్ న్యూస్)

కస్టమర్ల ఐడీలతో కస్టమర్లకి తెలియకుండా నకిలీ సిమ్ కార్డులు యాక్టివేట్ చేసి, ఒక సిమ్ కార్డ్ తో సుమారు 5 నుంచి 6 జి-మెయిల్ అక్కౌంట్స్, సుమారు 20 వరకు సోషల్ మీడియా అక్కౌంట్స్ ఓపెన్ చేసి వాటి తో ఇల్లీగల్ బెట్టింగ్, బ్రాండ్స్ ప్రమోషన్స్ తో యూట్యూబ్ వ్యూస్ పెంచటం, కంబోడియా, థాయిలాండ్ దేశాలలో ఉన్న సైబర్ క్రైమ్ ముఠా ల కి సోషల్ మీడియా అక్కౌంట్స్ అందిస్తున్న వొడాఫోన్ సిమ్ డిస్ట్రిబ్యూటర్, సహాయకుడుని విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి తెలిపారు. సైబర్ క్రైమ్ నియంత్రణ చర్యలో భాగంగా, నిడదవోలులో వోడాఫోన్ మొబైల్ సిమ్ల డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం పేరుతో కస్టమర్ల ఐడీలను వాడి కస్టమర్ లకి తెలియకుండా వందలాది నకిలీ సిమ్ కార్డులను అక్రమంగా యాక్టివేట్ చేస్తునారనే పక్క సమాచారం మేరకు నిడదవోలు, తాడేపల్లిగూడెం కి చెందిన ఇద్దరు వ్యక్తుల కదలికలపై పత్యేకమైన నిఘా పెట్టి, సాంకేతిక పరిజ్ఞానంతో అదుపులోకి తీసుకొని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం కి చెందిన గంట రామకృష్ణ నిడదవోలులో వోడాఫోన్ డిస్ట్రిబ్యూటర్ తీసుకొని సిమ్లను ఆక్టివేట్ చేసేవాడని, ఈ క్రమంలో సదరు గంట రామకృష్ణ అతని సహాయకుడు వెస్ట్ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కి చెందిన అడపా కొండబాబు(37) తో కలిసి అధిక సంపాదన పై దురుద్దేశం కలగడం చేత, పాయింట్ ఆఫ్ సేల్ వద్ద కి వచ్చిన కస్టమర్లు దగ్గర ఐరిస్ తంభ (వేలిముద్ర) సరిగా పడలేదని చెప్పి రెండోసారి వాళ్ల దగ్గర నుంచి ఐరిస్, వేలిముద్ర లు తీసుకొని కస్టమర్ పేరు మీద ఇంకో నెంబర్ ని యాక్టివేట్ చేసేవాడని, ఇలా అతను సుమారుగా 500 నుండి 600 సిమ్ లు వరకు యాక్టివేట్ చేసి ఈ సిమ్ లను సైబర్ నేరాలకి పాల్పడే వారికి అందించే వారని పేర్కొన్నారు. అందులో మరి కొన్ని కొండబాబు, శరత్ , వెంకటేశ్ అనే వ్యక్తిలకి అందించేవాడని అన్నారు. సదరు కొండబాబు, శరత్ , వెంకటేశ్ ఆ సిమ్ లు ద్వారా యూట్యూబ్, ఫేస్బుల్, జి-మెయిల్, ఇన్స్టాగ్రామ్,ఆర్కుట్ కి యూజర్ ఐడి క్రియేట్ చేసి ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్స్ చేయటం , యూట్యూబ్ లో ఉన్న వీడియోస్ కి పేడ్ బేస్డ్ వ్యూ పెంచటం, నకిలీ సోషల్ మీడియా అక్కౌంట్స్ ఓపెన్ చేయటం వంటి అసాంఘిక కార్యకలాపాలు చేసేవారిని చెప్పారు. ఈ విధంగా క్రియేట్ చేసిన నకిలీ సోషల్ మీడియా అకౌంట్ వెరిఫికేషన్ కి ఓటిపి సదరు జిమెయిల్ కి రావడం జరిగేది అందుకుగాను అధిక సంఖ్యలో జిమెయిల్ అకౌంట్ అవసరం ఉన్నందున నకిలీ ద్వారా వేల సంఖ్యలో ఫేక్ జీమెయిల్ అకౌంట్ ను క్రియేట్ చేసి తద్వారా వేల సంఖ్యలో నకిలీ సోషల్ మీడియా అకౌంట్లు ఓపెన్ చేసేవారని వెల్లడించారు. ఇలా ఓపెన్ చేసిన కొన్ని సోషల్ మీడియా అకౌంట్లో థాయిలాండ్ కాంబోడియన్ దేశాల్లో ఉన్న సైబర్ నేరస్థులకు అందజేసి వారికి సాయం చేసేవారన్నారు. ఈ విధంగా కస్టమర్ తెలియకుండా వేరొక సిమ్ ను యాక్టివేట్ చేసి దానిని సబ్ ఏజెంట్ అయిన వెంకటేష్ ద్వారా యాక్టివేట్ అయిన సిమ్ లును కొండబాబు , శరత్ లు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మెట్రో గేట్ పై కి ఎక్కి విద్యార్థి హల్చల్..!

- పీఎంపాలెం పోలీసుల రంగ ప్రవేశం తో సద్దుమణిగిన పరిస్థితి

**మధురవాడ, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మారికవలస శ్రీ చైతన్య కళాశాల భగీరధ క్యాంపస్ నుండి విద్యార్థి అదృశ్యం అయ్యిన ఘటన చోటు చేసుకుంది. పోతిన సుమంత్ (17) ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అదృష్యమయ్యాడు. విజయనగరం జిల్లా, భోగాపురం మండలం నందిగ్రామం కి చెందిన విద్యార్థిగా గుర్తించారు. పీఎంపాలెం పోలీసులు కళాశాలకు వచ్చి విచారణ చేస్తుండగా మెట్రో మార్ట్ స్టోర్ ఆవరణలో ఉన్న సమాచారం తెలుసుకుని మెట్రో మార్ట్ స్టోర్ వద్దకు వెళ్లారు. మెట్రో గేట్ పై కి ఎక్కి సుమంత్ కళాశాల హాస్టల్ కి వెళ్ళను బలవంతం చేస్తే గేట్ పై నుంచి దిగను అని గట్టిగా వారించాడు. పీఎంపాలెం పోలీసులు, విద్యార్థి కుటుంభ సభ్యులు విద్యార్థికి నచ్చ చెప్పి కిందికి దించారు. అనంతరం కుటుంభ సభ్యులు విద్యార్థిని కళాశాల యాజమాన్యం కు, పోలీసులకు తెలిపి విజయనగరం జిల్లా నందిగ్రామం వారి నివాసానికి తరలించారు. కాగా ఈ ఘటన పై కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే విద్యార్థి కళాశాల నుండి బయటకు వెళ్లాడని విద్యార్థి కుటుంభ సభ్యులు ఆరోపించారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా విద్యార్థి దొరికాడని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. కళాశాల యాజమాన్యం మా సిబ్బంది నిర్లక్ష్యం, పొరపాటు ఉందని మరోసారి పొరపాటు జరగదని తెలిపారు.



# ఆమె నేత్రాలు సజీవం

- నేత్రదానం.. మహాదానం ..

- రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు



**శ్రీకాకుళం, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** నేత్రదానం.. మహాదానమని, శ్రీకాకుళం రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు అన్నారు. స్థానిక అరసవల్లికి చెందిన మాడుగుల. ఇందిరా 36సంవత్సరాలు మృతి చెందగా, వారి నేత్రాలను దానం చేయాలని భర్త మాడుగుల.సత్యనారాయణ, కుటుంబ సభ్యులు యమ్. వి. ఎల్. కాంతం, దివ్య నిర్ణయించుకున్నారు. నేత్రదానం విధిని రెడ్ క్రాస్ మేనేజర్ సతీష్, రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావుకి తెలియజేయాగా, మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత, చిన్ని కృష్ణల ద్వారా ఆమె కార్నియాలు సేకరించి, విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మృతికి సంతాపం తెలియజేస్తూ, దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, సెక్రటరీ బి.మల్లేశ్వరరావు, ట్రెజరర్ కే.దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన, చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత, ప్రజలు కృషి చేయాలని అన్నారు. నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 చరవాణి ద్వారా సంప్రదించాలన్నారు.

# చెకుముకి మండల స్థాయి విజేతల వీరే...

**నరసన్నపేట, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి చెకుముకి ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షల్లో నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 8 9 10 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విభాగంలో కంబకాయ జడ్.పి.హెచ్.ఎస్, మడపాం జడ్.పి.హెచ్.ఎస్, మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల నరసన్నపేట, ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీ జ్ఞాన జ్యోతి, విజ్ఞాన్ విద్యానికేతన్, సైన్స్ క్లారెట్ పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు నిర్వాహకులు ప్రకటించారు . వీరిని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, చెకుముకి రాష్ట్ర కమిటీ సాయి శ్రీనివాస్ శర్మ అభినందించారు. ఈ పరీక్షలో మొత్తం 24 పాఠశాలలు పాల్గొన్నాయి. 14 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రైవేట్ పాఠశాలలు నుండి మొత్తం 42 జట్లు, 126 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షల పర్యవేక్షణను ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి వెంకట్రావు, చెకుముకి రాష్ట్ర కమిటీ సభ్యులు సాయి శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు దంత లక్ష్మణ్, బోర రాజేంద్ర నాయుడు మండలం లో వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నిర్వహించారు. పలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ నెల 23 న ఆదివారం శ్రీకాకుళం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో ఉదయం 9 గం కు హాజరు కావాలి అని చెకుముకి రాష్ట్ర కమిటీ సభ్యులు సాయి శ్రీనివాస్ శర్మ తెలియజేశారు

